
నెపోలియన్
రూ॥ 180/-
పేజీలు: 190



ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


సంపుటి 08, సంచిక: 169 | సోమవారం | 19-05-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




05

## ముగింపు తేదీ లేదు

- కాల్పుల విరమణ అవగాహనకు గడువుపై రక్షణశాఖ స్పష్టీకరణ




05

తరతరాలు గుర్తించుకునేలా

## పాక్‌కు గుణపాఠం నేర్పాలని ఉంది

- 'ఆపరేషన్ సిందూర్' వీడియోను షేర్ చేసిన భారత సైన్యం



03

హైదరాబాద్‌లో

## ఉగ్రకుట్ర భగ్నం

- ఇద్దరి అరెస్ట్

03

నిజాం కాలం నాటి

## నక్షాలకు మోక్షం

- ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలలో రీ సర్వే : మంత్రి పొంగులేటి

# మహా విషాదం

### పాతబస్తీ గుల్జార్ హౌస్ సమీప భవనంలో భారీ అగ్ని ప్రమాదం



## 17 మంది మృత్యువాత

### మృతుల్లో 8 మంది చిన్నారులు, ముగ్గురు పురుషులు, ఆరుగురు మహిళలు

- బాధితులంతా నగల వ్యాపారి కుటుంబీకులే
- షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణం?
- ఘటనా స్థలంలో 11 ఫైర్ ఇంజన్లు
- ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దిగ్భ్రాంతి
- మృతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- మరో రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్న కేంద్రం
- విచారణకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

### మృతులు వీరే..

ప్రహ్లాద్ (70), మున్నీ బాయి భర్త పేరు ప్రసాద్ (72), రాజేందర్ కుమార్ మోదీ తండ్రిపేరు పోరంచస్ మోదీ (67), సుమిత్ర భర్త పేరు రాజేందర్ కుమార్ మోదీ (65), హర్షాలి గుప్తా తండ్రిపేరు రాజేష్ కుమార్ గుప్తా ( 7), అభిషేక్ మోదీ తండ్రి పేరుబర్కత్ లాల్ (30), శీతల్ జైన్ భర్తపేరు రాజేష్ జైన్ (37), ప్రియాంషి అగర్వాల్ తండ్రిపేరు రోహిత్ అగర్వాల్ (6), ఇరాజ్ మోదీ తండ్రిపేరు పంకజ్ మోదీ (2), ఆరుషి జైన్ తండ్రిపేరు రాజేష్ జైన్ (17), రిషబ్ ( 4), ప్రథమ్ అగర్వాల్ తండ్రిపేరు రోహిత్ అగర్వాల్ (14), అనుయాన్ మోదీ (12), వర్షా మోదీ (36), పంకజ్ మోదీ (45), రజిత అగర్వాల్ (36), ఇందు మోదీ (4)

ప్రజాపక్షం/హైదరాబాద్


హైదరాబాద్ పాతబస్తీ గుల్జార్‌హౌస్ సమీప భవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఓ భవనంలోని మొదటి అంతస్తులో చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మరో నలుగురు చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన భవనం గ్రౌండ్ ఫ్లోర్ బాధితులకు నగల షాప్ ఉంది. వారి నివాసం మొదటి అంతస్తులో ఉంటుంది. కింద షాప్ వద్ద ఉన్న ఏసీ కంప్రెసర్ షార్ట్ సర్క్యూట్ వల్ల పేలడంతో విష వాయువులతో పాటు దట్టమైన పొగ, మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో మంటల్లో చిక్కుకున్న వారంతా అస్వస్థతకు గురయ్యారు. ముఖ్యంగా ముగ్గురు ఊపిరాడకపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మంటల కారణంగా ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లినవారిని హుటాహుటిన హిమాయత్‌నగర్ అపోలో, మలక్‌పేట యశోద, ఉస్మానియా, డిఆర్‌డిఒ, కేర్ ఆసుపత్రులకు తరలించగా.. చికిత్స పొందుతూ 14 మంది మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుల్లో 8 మంది చిన్నారులతో పాటు మహిళలు, పురుషులు ఉన్నారు. మరో నలుగురు ఆయా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద తరువాయి 2లో






గుల్జార్ హౌస్ వద్ద బిల్డింగ్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో పలువురు మృతిచెందడం కలచివేసింది. మృతులకు సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా.

– ప్రధాని నరేంద్ర మోదీ



ఘటన చాలా విచారకరం. బాధాకరం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించా.

– సిఎం రేవంత్‌రెడ్డి



ఈ విషాదకరమైన అగ్నిప్రమాదంలో కోల్పోయిన విలువైన ప్రాణాల గురించి తెలుసుకోవడం హృదయ విదారకంగా ఉంది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నా.

– గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



ఘటన దురదృష్టకరం. 8 మంది చిన్నారులు ఉండడం తీవ్రంగా కలిచివేసింది. ప్రమాదం జరగడానికి గల కారణాలపై విచారణ జరిపించాలి.

– కూనంనేని సాంబశివరావు



## పిఎస్ఎల్‌విలో సాంకేతిక లోపం

- మధ్యలోనే ఆగిపోయిన సి–61 ఉపగ్రహ ప్రయోగం
- సర్వత్రా దిగ్భ్రాంతి

శ్రీహరికోట (ఆంధ్రప్రదేశ్): ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ)కు ఎంతో విశ్వసనీయమైన నాలుగు దశల వాహకనౌక పిఎస్ఎల్‌వి (పోలార్ ఉపగ్రహ ప్రయోగ వాహనం)లో సాంకేతిక సమస్య రావడంతో భారత 101వ ఉపగ్రహ ప్రయోగంలో అపశృతి ఎదురైంది. సి–61 భూ పరిశోధనా ఉపగ్రహాన్ని తీసుకుని అంతరిక్షంలోకి దూసుకుపోయిన పిఎస్ఎల్‌వి రెండుదశల ప్రయాణం సజావుగా సాగింది. మూడోదశలో కూడా ఇంజను విజయవంతంగా రగులుకుని పనిచేయడం ప్రారంభించినప్పటికీ క్రమంగా దాని వేగం తగ్గిపోయింది. దీంతో సాంకేతిక సమస్య తరువాయి 12లో



## నేడు ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రారంభం

### రూ. 12,600 కోట్ల పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాలో సోమవారం ప్రారంభించనున్నారు.రూ. 12,600 కోట్ల బడ్జెట్‌తో అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకాన్ని ప్రారంభించిన తర్వాత లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్లను సిఎం పంపిణీ చేస్తారు. ఒక్కో యూనిట్‌కు రూ. 6 లక్షల చొప్పున వంద శాతం సబ్సిడీతో సోలార్‌పంపు సెట్లను లబ్ధిదారులకు ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమం అనంతరం సిఎం రేవంత్ రెడ్డి సీతా రామాంజనేయ ఆలయాన్ని దర్శించుకుని, అక్కడే జరిగే బహిరంగ సభకు హాజరు కానున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ తర్వాత స్వగ్రామం కొండారెడ్డిపల్లెకు చేరుకుని, కొండారెడ్డిపల్లెలో ఆంజనేయ స్వామి ఆలయంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం కొండారెడ్డిపల్లె నుంచి తిరిగి తరువాయి 2లో


TELANGANA RISING

మన గిరిజనుల జీవితాల్లో.. సువర్ణాధ్యాయం...







ఇందిర సౌర గిరి జల వికాసం



19 మే 2025, ఉ. 11:00 గంటలకు
వేదిక : మాచారం, మం. అమ్రాబాద్, నాగర్ కర్నూల్ జిల్లా.


- 2,30,735 మంది గిరిజన రైతులకు 6.69 లక్షల ఎకరాలకు భూ యాజమాన్యపు హక్కులను కల్పించడం జరిగినది
- ఈ భూములకు ప్రజా ప్రభుత్వం రూ. 12,600 కోట్లతో రాబోవు 5 సంవత్సరాలలో సౌర విద్యుత్‌తో సాగునీటి సౌకర్యం కల్పిస్తుంది
- 100% సబ్సిడీతో ఈ భూములను సాగుకు యోగ్యంగా మార్చడమే లక్ష్యం
- బిందు సేద్యానికి (డ్రిప్ ఇరిగేషన్) మరియు ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం

గిరిజన సంక్షేమ శాఖ

ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద చేపట్టే పనులు




ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం...



# ప్రపంచం
WORLD NEWS

## కాలిఫోర్నియాలో పేలుడు:ఉగ్రవాది మృతి

**కాలిఫోర్నియా :** కాలిఫోర్నియాలో ఒక సంతానసాఫల్య ఆసుపత్రి వెలుపల ఉగ్రవాదులు బాంబుపేలుడుకు పాల్పడ్డారు. ఐతే ఈ ఘటనలో సదరు బాంబు ఏర్పాటు చేసేందుకు యత్నించిన వ్యక్తే మరణించాడని పోలీసులు భావిస్తున్నారు. శనివారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తును ఎఫ్‌బిఐ చేపట్టింది. దీనిని అంతర్జాతీయ ఉగ్రవాదుల చర్యగా ఎఫ్‌బిఐ పరిగణిస్తున్నది. బాంబు పెట్టేందుకు వచ్చిన వ్యక్తే ఈ పేలుడులో మరణించాడని ఎఫ్‌బిఐ అంచనావేస్తున్నది. ఈ పేలుడు శబ్దంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. చుట్టుపక్కలభవనాలు కూడా పేలుడు ధాటికి దెబ్బతిన్నాయి. క్లినిక్ ధ్వంసమైందనిపామ్‌హిల్స్ పోలీసు ఉన్నతాధికారిఆండీమిల్స్ చెప్పారు. ఈ పేలుడులో ఆసుపత్రి సిబ్బంది ఎవరూ గాయపడలేదు. మరణించి వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకుదర్యాప్తుముమ్మరం చేశారు.



# ఉక్రేన్‌పై రష్యా భారీ దాడి : డ్రోన్ల ప్రవాహం

**కీవ్:** ఉక్రేన్‌పై రష్యా మరోసారి తీవ్ర దాడి చేసింది. ఇస్తాంబుల్‌లో ఈనెల 16వ తేదీన ఈ రెండు దేశాలమధ్యామొదటిసారి జరిగిన ముఖాముఖీ చర్చలు విఫలమైన తర్వాత వరుసగా రెండో రోజు ఆదివారంనాడు ఉక్రేన్‌పై రష్యాదాడి చేసింది. యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకూ ఎన్నడూ లేనంత ఉద్ధృతస్థాయిలో ఈ దాడి జరిగిందని ఉక్రేన్ సైనికవర్గాలు తెలిపాయి. రష్యా తమపై 273 డ్రోన్లను ప్రయోగించిందనీ, వీటిల్లో 88 డ్రోన్లను పనిచేయకుండా చేశామనీ, మరో 128 డ్రోన్లు తదుపరి కూల్చివేశామనీ ఉక్రేన్ ప్రకటించిది.రాజధాని కీవ్, డ్నిప్రోపెట్రోవ్క్స్, డోనెట్క్స్ ప్రాంతాలే లక్ష్యంగా ఈ డ్రోన్లను ప్రయోగించినట్లు ఉక్రేన్ తెలిపింది. ఐతే ఈ దాడుల్లో ఒకరు మినహా పెద్దగా ప్రాణ నష్టం జరగలేదు. కీవ్ ప్రాంతంలో 28 ఏళ్ళ ఒక



మహిళ మరణించినట్లు కీవ్ ప్రాంత గవర్నర్ మైకోలా కలెష్నిక్ చెప్పారు. మరో ముగ్గురు పిల్లలు గాయపడ్డారు. ఆదివారం ఉదయం ఈ దాడులు జరిగాయి.

### రష్యన్‌భాష మాట్లాడే ప్రజల హక్కులకోసమే...

ఉక్రేన్‌లో రష్యన్‌భాష మాట్లాడే ప్రజల హక్కులు, దీర్ఘకాలిక శాం తి సాధనకోసమే రష్యా సైన్యం ప్రత్యేక సైనిక చర్యలు చేపడుతోందని అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ శనివారం తాజా ఇంటర్వ్యూలో చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలు పూర్తిచేయడం కోసం తమ దేశం దాడులు చేస్తుందన్నారు. ఈ సంక్షోభానికి మూలకారణాలను నిర్మూలించడంకోసమే దాడులు చేస్తున్నామని ఇంటర్వ్యూలో పుతిన్ చెప్పినట్లు టాస్ వార్తా సంస్థ పేర్కొంది. రష్యా తమ మాతృభూమి అనీ, రష్యన్ భాష తమ మాతృభాష అనీ ఉక్రేన్‌లోని ఈ ప్రాంత ప్రజలు మనసావాచా కర్మణా విశ్వసిస్తున్నారని చెప్పారు. వారి హక్కులను, వాంఛలను కాపాడతామని, అదీకాకుండా రష్యా భద్రతకోసం కూడా దాడులు చేస్తున్నట్లు చెప్పారు. రష్యా ప్రజల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని, సమస్య మూల కారణాలు పరిష్కరించడంకోసమే యుద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇదొక్కటే దీర్ఘకాలిక శాంతికి పరిష్కారమార్గమని రష్యా భావిస్తోందన్నారు. కాగా రష్యా,అమెరికా విదేశాంగమంత్రుల మధ్య ఈనెల 17న ఫోన్ సంభాషణ జరిగింది. అమెరికా చొరవతో ఈ సంభాషణ జరిగిందని క్రెమ్లిన్ వర్గాలు తెలిపాయి. పుతిన్‌ను వీలైనంత త్వరగా తాను కలిసి మాట్లాడతానని, సమస్య పరిష్కరిస్తానని ట్రంప్ ఇటీవలి ఇంటర్వ్యూలలో చెప్పిన నేపథ్యంలో ఈ టెలిఫోన్ సంభాషణ జరిగింది.

## ఆగని ఇజ్రాయెల్ బాంబు దాడులు
# మరో 132 మంది మృతి



**డైర్ అల్ బలాహ్ :** ఇజ్రాయెల్ తన హింసాత్మక వైఖరిని విడనాడటంలేదు. ఆదివారంనాడు గాజాలో చేసిన బాంబు దాడుల్లో మరో 132 మంది పాలస్తీనా ప్రజలు మరణించారు. ఖాన్ యూనిస్‌లో 48 మంది మరణించారు. మృతుల్లో 18 మంది మహిళలు, 13మంది పిల్లలు ఉన్నారు. జబాలియా శరణార్థశిబిరంపైదాడుల్లో 10 మంది మరణించారు. వీరిలో ఏడుగురు పిల్లలు, ఒక మహిళ కూడా ఉన్నారు.ఉత్తరగాజాలో 43 మంది మరణించారు. ప్రపంచదేశాలు ఎంతగా నచ్చజెప్పినాగానీ మాట వినని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతన్యాహూ ఈ వారారంభం నుండి దాడులను మరింత ఉద్ధృతం చేయడంతో మృతులసంఖ్య రోజు రోజుకూ గతంకంటే భారీగా పెరుగుతున్నది. అమాయకులైన శరణార్థుల తాత్కాలిక శిబిరాలపైకూడాదాడులు కొనసాగుతున్నాయి. ఇళ్ళు ఖాళీచేసి వెళ్ళిపోవాలని నివాసితులకు సైన్యం ఎప్పటకప్పుడు అల్టిమేటమ్ జారీ చేస్తూ తగిన గడువు ఇవ్వకుండానే దాడులకు దిగడంతో ప్రజలు మరణిస్తున్నారు. వారం రోజులుగా 465 మందిపైగా ప్రజలు గాజా ప్రాంతంలో మరణించారు. మరోవైపు హమాస్ ఒక ప్రకటన చేస్తూ ఎలాంటి షరతులూ లేకుండా దోహాలో ఇజ్రాయెల్‌తో చర్చలు జరుగుతున్నాయని పేర్కొంది. గాజా నుండి పూర్తిగా సైన్యాన్ని ఉపసంహరించి కొత్తగా కాల్పుల విరమణకు మార్గం ఏర్పాటు చేయాలని హమాస్ కోరుతున్నది. 2023 అక్టోబరు ఏడో తేదీనగాజాలో యుద్ధం మొదలైనప్పటినుండీ ఇప్పటివరకూ 53,440 మంది మరణించగా, మరో 1.21 లక్షలమంది గాయపడ్డారు. వేలాదిమంది శిథిలాల్లోకూరుకుపోయిమరణించారు. మొత్తంగా మృతులసంఖ్య 61,700పైగా ఉంటుందని మీడియా పేర్కొంది. 200 మందికిపైగా జర్నలిస్టులు కూడా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు.

# చంద్రుడిపై చైనా—రష్యా అణువిద్యుత్ కేంద్రం



**బీజింగ్ :** చైనా—రష్యా దేశాలు ఉమ్మడిగా చంద్రుడిపై ఒక అణువిద్యుత్ కేంద్రాన్ని నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయి. 2035 నాటికి నిర్ణీత ప్రకారం ఈ అణు విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని పూర్తిచేయాలని నిర్ణయించాయి.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఒక సహకార అవగాహనా ఒప్పందంపై చైనా జాతీయ అంతరిక్ష పాలనావిభాగయంత్రాంగం, రష్యా రాస్‌కాస్మోస్ అంతరిక్ష సంస్థలకు చెందిన అధికారులు ఈ వారంలో సంతకాలు చేశారు. రాబోయే కాలంలో చంద్రుడిని కేంద్రంగా చేసుకుని విశ్వాంతరాళ శోధన చేయడానికి, అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ఈ అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని రెండు దేశాలు నిర్ణయించాయి. చంద్రుడు కేంద్రంగా ఇతర గ్రహాలపైకి ప్రయోగాలు చేసేందుకు అక్కడి నుండే తదుపరి పరిశోధనలు కొనసాగించడానికీ ఈ అణువిద్యుత్ కేంద్రం దోహదపడుతుందని వారు చెప్పారు. ఇంటర్నేషనల్ లూనార్ రీసెర్చ్ స్టేషన్ (ఐఎల్‌ఆర్‌ఎస్) కార్యకలాపాల నిమిత్తం ఒకసారి ఈ అణువిద్యుత్ కేంద్రం నిర్మిస్తే ఒక ఢోకా లేకుండా కావాల్సినంత ఇంధన అవసరాలు తీరిపోతాయని ఐఎల్‌ఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. 2027 నుండీ ఈ ఐఎల్‌ఆర్‌ఎస్‌ను ''గేట్‌వే''గా పిలుస్తారు. భవిష్యత్ పరిశోధనలు ఉద్ధృతం చేయడానికి ఇది ఎంతో ప్రయోజనకరం. అమెరికా చేపట్టిన ''ఆర్టెమిస్'' కార్యక్రమానికి ప్రతిగా ఈ ఐఎల్‌ఆర్‌ఎస్ ప్రాజెక్టును చైనా—రష్యాలు ప్రారంభించాయి. అమెరికా చేపట్టిన ఆర్టెమిస్ ప్రాజెక్టులో భారత దేశం కూడా భాగస్వామిగా ఉంది. చంద్రుడిపై మానవ సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఈ ఆర్టెమిస్ కార్యక్రమానికి అమెరికా శ్రీకారం చుట్టింది. చంద్రుణ్ణి కేంద్రంగా చేసుకుని విశ్వాంతరాళ శోధన మరింత సులభం అవుతుందని అటు అమెరికా, ఇటు చైనా కూడా భావిస్తూ పోటాపోటీగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. కాగా ఐఎల్‌ఆర్‌ఎస్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాల్సిందిగా 50 దేశాలను చైనా దేశం ఆహ్వానించింది. 500 అంతర్జాతీయ సైంటిఫిక్ రీసెర్చ్ ఆర్గనైజేషన్లను కూడా ఐఎల్‌ఆర్‌ఎస్‌లో భాగం కావాలని పిలిచింది. 555 పరిశోధనా ప్రాజెక్టులు చేపట్టేందుకుగాను 5000 మంది విదేశీ పరిశోధకులు కూడా ఈ ఐఎల్‌ఆర్‌ఎస్‌లో భాగం కానున్నారు. 2028 నాటికి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మొట్టమొదటి సరుకు రవాణా కార్యక్రమం చైనా చేపడుతుంది. తద్వారా చంద్రుడు—భూమి మధ్య వ్యోమగాములు సులభంగా రాకపోకలు సాగించడానికి చైనా యత్నాలు రెట్టింపు అవుతాయి. చంద్రుడిపైన మానవ రహిత రోవర్లను దింపడం 2013 నుండే చైనా ప్రారంభించింది. గత ఏడాది జూన్‌లో మొదటిసారి చైనా చంద్రుడి నుండి రాళ్ళను సేకరించి భూమ్మీదకు తీసుకువచ్చింది. ఇది మానవ చరిత్రలో ఒక అపూర్వఘట్టం.

## బ్రూక్లిన్ బ్రిడ్జిని ఢీకొన్న నేవీ షిప్
### ఇద్దరు మృతి : 19 మందికి గాయాలు



**న్యూయార్క్ :** మెక్సికో నౌకాదళానికి చెందిన శిక్షణా నౌక ఆదివారంనాడు న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ బ్రిడ్జ్‌ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా మరో 19 మంది గాయపడ్డారు. గాయపడినవారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. టూరిజం ప్రమోషనల్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నౌక అక్కడకు వచ్చింది. న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఆదివారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన సమయంలో నౌకలో 277 మంది ఉన్నారని చెప్పారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు.నౌక తెరచాప స్తంభం వంతెనను ఢీకున్నది. 142 సంవత్సరాలక్రితంనాటి ఈ బ్రిడ్జీకి దీనివల్ల పెద్దగా నష్టం జరగలేదని ప్రాథమికంగా నిర్ధాశరించినట్లు మేయర్ చెప్పారు. వాస్తవానికి దీనిని ఈస్ట్ రివర్ అని పిలుస్తారు. 1883 మే 24న ఈ వంతెనను ప్రారంభించారు. దాదాపు అదే తేదీ మరో వారం రోజుల్లో దగ్గరపడుతున్న దశలో ఈ ప్రమాదం జరిగింది. మన్‌హట్టన్, బ్రూక్లిన్ మధ్య ఈ వంతెన నిర్మించారు. ప్రతి రోజూ ఈ వంతెనపై నుండి 1,00,000 వాహనాలు, 32,000 మంది పాదచారులూ రాకపోకలు సాగిస్తూ ఉంటారు.

# అమెరికాలో టోర్నడో : 27 మంది మృతి



**ఫ్రాంక్‌ఫర్ట్ :** అమెరికా కెంటుకీ, మిస్సోరీ రాష్ట్రాలలో టోర్నడోలు విజృంభించడంతో భారీ నష్టం వాటిల్లింది. పిడుగుల వర్షాలతో సుమారు 27 మంది మరణించారు. ఈ మృతులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇళ్ళు ధ్వంసమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కెంటుకీ, మిస్సోరీ, విర్జీనియాలలో ఈ టోర్నడోలు బీభత్సం సృష్టించడంతో అనేకమంది ఇళ్ళుకోల్పోయారు. కెంటుకీ రాష్ట్రంలోనే అతిభారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. మొత్తం 18 మంది కెంటుకీలో మరణించారు. అనేకమంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చేరారు. కెంటుకీ గవర్నర్ ఆండీ బెషియర్ రాష్ట్రంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. లారెల్ కౌంటీలో 17 మంది మరణించారు.



# మహా విషాదం

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో భవనంలో నాలుగు కుటుంబాలు ఉండగా 16 మందిని అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూచేసి రక్షించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన ప్రహ్లాద్, మున్నిభాయ్,రాజేందర్‌కుమార్ మోదీ, సుమిత్ర లు దశాబ్దాల క్రితమే బతుకుతెరువు నిమిత్తం చార్మినార్‌లోని గుల్జార్‌హౌస్‌కు వచ్చి స్థిరపడ్డారు. జిప్లస్2 భవనంలో వీరుంటున్నారు. కింది అంతస్తులో వీరి పిల్లలు కృష్ణా పెరల్స్, మోదీ పెరల్స్ పేరుతో రెండు నగల దుకాణాలను నడుపుతున్నారు. ముత్యాల గొలుసులు, వన్‌గ్రామ్ గోల్డ్ నగలతో పాటు గోల్డ్ నగలను తయారు చేయించడం, విక్రయం చేస్తుంటారు. పై అంతస్తులో వీరి తల్లిదండ్రులు, పిల్లలు నివాసముంటున్నారు. వీరంతా బయటికి రావాలంటే రోడ్డు వైపు ఉన్న ఒకే ఒక్క చిన్న ద్వారం ద్వారా రావాల్సి ఉంటుంది. వేసవి సెలవులు ఉండడంతో ఉప్పరపల్లి గౌతంనగర్‌లో నివాసముంటున్న మున్నిభాయ్ కూతుర్లు, అల్లుడ్లు,మనవలు, మనవరాలు గుల్జార్‌హౌస్‌కు ఇటీవలే వచ్చారు. శనివారం రాత్రి వీరందరు భోజనం ముగించుకున్న తరువాత నిద్రపోయారు. ఉదయం 6.15 గంటల ప్రాతంలో కింది అంతస్తులో ఉన్న ఎసి కంప్రెషన్ వద్ద షార్ట్‌సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. క్షణాల్లో ఈ మంటలు పైఅంతస్తులోకి పాకింది. ప్రమాదాన్ని పసిగట్టిన మున్నిభాయ్ కుటుంబ సభ్యులందరు నిద్రలోంచి లేచి ఎక్కడికి పారిపోవాలో తెలియక రక్షించండి అంటూ అర్తనాధాలు చేశారు. కొంత మంది మూడో అంతస్తులోకి వెళ్లి పోయారు. ఇద్దరు ఎలాగో అలా తప్పించుకుని బయట రోడ్డుపైకి వచ్చి స్థానికులకు విషయం తెలిపారు. స్థానికులు హుటాహుటీనా తలుపులను, గోడలను గడ్డపారతో పగులగొడుతున్న సమయంలోనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని రెండో అంతస్తులో ఉన్న 16 మందిని స్థానికుల సహాయంతో సురక్షితంగా రక్షించారు. మొదటి అంతస్థులో ఉన్న వారంతా మంటలు, దట్టమైన పొగలో చిక్కుకున్నారు. ఇక్కడ ఉన్న 17 మంది కుటుంబ సభ్యులో ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందగా అపస్మారక స్థితిలో ఉన్న 14 మందిని వివిధ ఆసుపత్రులకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 11 ఫైర్ ఇంజన్లు రెండు గంటల పాటు శ్రమించి మంటలు పక్క భవనాలకు చుట్టకుండా అరికట్టారు. 17 మంది మృతుల్లో 8 మంది పిల్లలు ఉండగా ముగ్గురు పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు.

**మృతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం మధ్యాహ్నం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నట్లు తెలిపారు. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని అన్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని.. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని అన్నారు.

**ప్రమాదాలు చెప్పిరావు.. రాజకీయం చేయొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్**

ఘటనా స్థలంలో మీడియాతో మాట్లాడుతూ..ప్రమాదాలు చెప్పి రావని, తాము సకాలంలోనే స్పందించామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇది చాలా సున్నితమైన విషయమని, అగ్నిప్రమాదంపై రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



**అగ్నిప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి**

హైదరాబాద్ చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలని కెసిఆర్ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ అగ్నిప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ అగ్నిప్రమాదంపై మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**షార్ట్‌సర్క్యూట్ వల్లనే ప్రమాదం: డిజిపి జితేందర్**

ఘటనా స్థలానికి హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్‌తో పాటు డిజిపి డాక్టర్ జితేందర్ చేరుకుని పరిశీలించారు. ప్రమాదం సంభవించిన తీరుపై ఆరా తీశారు. షాట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించాయని ప్రాథమిక విచారణలో తేలిందని డిజిపి జితేందర్ స్పష్టం చేశారు.

**అత్యాధునిక పరికరాలు లేవనడం సరికాదు: ఫైర్ డిజి నాగిరెడ్డి**

చార్మినార్ అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరగడానికి కారణం.. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించకపోవడం, వారి వద్ద అత్యాధునిక పరికరాలు లేకపోవడం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రతిపక్షాల నేతలు చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ స్పందించింది. ఉదయం 6.16 గంటలకు అగ్నిప్రమాదం జరగ్గా.. మొగల్‌పురా ఫైర్ సిబ్బంది 10 నిమిషాల్లో ప్రమాద స్థలానికి చేరుకున్నారని తెలిపింది. జీ ప్లస్ 2 భవనంలో మంటలు చెలరేగాయని పేర్కొంది. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పైఅంతస్తులకు మంటలు వ్యాప్తి చెందాయని, వాటిని ఆర్పేందుకు 2 గంటల సమయం పట్టిందని వెల్లడించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఫైర్ డిజి నాగిరెడ్డి స్పందించారు. నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, తమ వద్ద అత్యాధునిక పరికరాలు లేవనడం సరికాదన్నారు. 11 ఫైరింజన్లతో మంటల్ని అదుపు చేశామని, రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి కొందరిని కాపాడామన్నారు.

**సకాలంలో స్పందించలేదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

సమాచారం అందుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. భారీ అగ్నిప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఫైర్ సిబ్బంది వద్ద ఆక్సిజన్ సిలిండర్లు లేకపోవడంతో మృతుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రమాదం తర్వాత రెస్క్యూలో ఆలస్యం జరిగిందని, వెంటనే స్పందించి ఉంటే తీవ్రత తగ్గేదని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి**

ఈ విషాదకర ఘటన పై ఏపీ మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని చార్మినార్ సమీపంలో గుల్జార్ భవన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఇటువంటి దుర్ఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

**మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో పోస్టుమార్టం..**

ఉస్మానియా హాస్పిటల్ మార్చురీలో ఉన్న అగ్ని ప్రమాద మృత దేహాలను మంత్రి దామోదర రాజనర్సింహ పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బాధిత కుటుంబాలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

**అగ్నిప్రమాదంపై విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

గుల్జార్‌హౌజ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి తెలిపారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్ బృందాలు తమ శక్తియుక్తులు ప్రదర్శించిందని అభినందించారు.

**మృతుల్లో పిల్లలు, మహిళలు ఉండడం బాధాకరం: స్పీకర్ గడ్డం ప్రసాద్**

హైదరాబాద్ పాత బస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులలో చిన్న పిల్లలు, మహిళలు ఉండటం బాధాకరం అని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి..**

అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు . మృతుల కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆయన ప్రార్థించారు.

**బాధితులకు ఆదుకుంటాం: టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్**

అగ్నిప్రమాద ఘటనపై టిపిసిసి చీఫ్, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. ప్రమాద స్థలంలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

**అధికారుల నిర్లక్ష్యంతోనే దుర్ఘటన : సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

ప్రభు త్వ వ్యవస్థల నిర్లక్ష్యం కారణంగానే గుల్జార్ హౌస్ సమీపంలో ఎసి షార్ట్ సర్క్యూట్ కారణంగా 17 మంది చనిపోవడం ఆందోళన కలిగిస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని ఆదివారం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మ, హైదరాబాద్ సౌత్ జిల్లా ప్రతినిధి బృందంతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఘటన జరిగిన వెంటనే అత్యాధునిక ఎమర్జెన్సీ సౌకర్యాలు కలిగిన సామాగ్రితో సిబ్బంది సకాలంలో వచ్చి ఉంటే ఈ ఘటనలో ఇన్ని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండకపోవునని ఆయన చెప్పారు. బాధిత కుటుంబాలను అన్నివిధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

**తక్షణమే స్పందించాం :మేయర్ గద్వాల విజయలక్ష్మి**

అగ్నిప్రమాదం సమాచారం అందిన క్షణాల్లోనే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించామని జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. ఘటనా స్థలంలో విజయలక్ష్మి సహాయక చర్యల్లో అధికారులకు పలు సూచనలు చేశారు.

# సౌర గిరి జల వికాసం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ చేరుకోనున్నారు.

**'ఇందిర సౌర గిరిజల వికాసం' ద్వారా గిరిజన కుటుంబాలకు జీవనోపాధి**

తెలంగాణ ప్రభుత్వం ఆర్‌ఒఎఫ్‌ఆర్ చట్టం 2006 ప్రకారం, 2,30,735 గిరిజనులకు అటవీ భూములపై హక్కులను గుర్తించి, 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ భూమిపై యాజమాన్యపు హక్కులను కల్పిస్తూ ఆర్‌ఒఎఫ్‌ఆర్ హక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేసింది. అయితే ఆర్‌ఒఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం, భూ ఉత్పాదకత, ఆర్థిక, జీవనోపాధి పెంపుదల ద్వారా ఆర్‌ఒఎఫ్‌ఆర్ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం చర్యలను చేపట్టాలి. కానీ ఇప్పటి వరకు గతంలో ఏ ప్రభుత్వం కూడా బిందు సేద్యం, ఉద్యానవన పంటలతో నీటిపారుదల సౌకర్యాన్ని అందించలేదు. తద్వారా ఆర్‌ఒఎఫ్‌ఆర్ భూముల సమగ్ర భూ అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్‌ఒఎఫ్‌ఆర్ రైతులు తమ భూములకు నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీంతో గిరిజన రైతులకు వంద శాతం గ్రాంట్‌తో సోలార్ పంపు సెట్ల ఆధారిత నీటిపారుదల ప్రత్యేక పథకం కింద బిందు సేద్యం, ఉద్యానవన తోటలను ప్రోత్సహించనున్నారు. బిందు సేద్యం, ఉద్యానవన పంటల ద్వారా గిరిజన కుటుంబాలకు జీవనోపాది కల్పించి, వారి ఆదాయాన్ని పెంచేందుకు 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని రూపొందించింది.

**49 ఎకరాల్లో 27 మంది రైతులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఒఎఫ్‌ఆర్ భూముల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా 'ఇందిర సౌర గిరి జల వికాసం' అనే మార్గదర్శక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్‌ఒఎఫ్‌ఆర్ చట్టం2006 కింద జారీ చేసిన ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాలు ఉన్న సుమారు 2,10,000 మంది షెడ్యూల్ తెగలకు (ఎస్‌టి) చెందిన రైతులను, అలాగే, ఆర్‌ఒఎఫ్‌ఆర్ క్లెయిమ్‌లతో సంబంధం లేకుండా అటవీ ప్రాంతాలలో భూమి ఉన్న ఇతర ఎస్‌టి రైతులను ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఎస్‌టిలకు చెందిన 27 మంది ఆర్‌ఒఎఫ్‌ఆర్ రైతులకు సంబంధించి 49 ఎకరాల విస్తీర్ణంలో నాగర్ కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామం వద్ద ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకాన్ని ఆటవీ , ఇంధన, ప్రజారోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్, భూగర్భ జల శాఖ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా ఇతర లైన్ విభాగాలతో కలిపి అమలు చేయనున్నాయి.

**లబ్ధిదారుని ఎంపిక అర్హత ప్రమాణాలు ఇవే ...**

అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం జారీ చేసి ఆర్‌ఒఎఫ్‌ఆర్ భూమి యాజమాన్యపు హక్కు ఉన్న గిరిజన రైతులు అర్హులు.ఒక గిరిజన రైతుకు రెండున్నర ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ ఆర్‌ఒఎఫ్‌ఆర్ భూమి యాజమాన్యం హక్కు ఉన్న వారికి ఒకే యూనిట్‌ను మంజూరు చేస్తారు. గిరిజన రైతుకు రెండున్నర ఎకరాలు లేదా హెక్టారు కంటే తక్కువ ఆర్‌ఒఎఫ్‌ఆర్ యాజమాన్యం హక్కు కలిగిన భూమి ఉంటే, యూనిట్ మంజూరు కోసం 2—5 మంది పక్కనే ఉన్న గిరిజన రైతులతో ఒక బోర్‌వెల్ యూజర్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తారు. ఒక వేళ గిరిజన రైతుకు రెండున్నర ఎకరాలు లేదా ఒక హెక్టారు కంటే తక్కువ ఆర్‌ఒఎఫ్‌ఆర్ యాజమాన్యపు హక్కు కలిగిన భూమి ఉండి, ప్రక్కనే ఆర్ ఒ ఎఫ్‌ఆర్ యాజమాన్యం హక్కు కలిగిన, గిరిజన రైతులు లేనట్లయితే ఒక యూనిట్ మంజురు చేస్తారు. బోర్‌వెల్ సాధ్యం కాని ప్రాంతాలలో, ఓపెన్ వెల్ యూజర్ గ్రూప్ ద్వారా ఓపెన్ బావులను చేపట్టవచ్చు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిని సంప్రదించి జిల్లా కలెక్టర్ ఈ పథకానికి అనుమతులను ఖరారు చేయనున్నారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు జిల్లాల్లో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లను (పిఎంయు) ఏర్పాటు చేస్తారు. ఐటిడిఎ యేతర జిల్లాలకు, సంబంధితి జిల్లా కలెక్టర్ నిర్ణయించిన విధంగా జిల్లా అధికారి,లేదా డిటిడిఒను ఇన్‌చార్జ్‌గా పెట్టనున్నారు.

**ఐదేళ్ల కాలంలో రూ. 12,600 కోట్ల బడ్జెట్**

రూ.12,600 కోట్ల మొత్తం బడ్జెట్ వ్యయంతో పథకాన్ని ఎస్‌టిఎస్‌డిఎఫ్ ద్వారా ప్రతి లబ్ధిదారులకు రూ 26 లక్షల యూనిట్ ఖర్చు చొప్పున వంద శాతం సబ్సిడీతో అమలు చేయనున్నారు. 2025—26 సంవత్సరం నుంచి 2029—30 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్ల కాలం ప్రాతిపదికన అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్‌ఒఎఫ్‌ఆర్ 2006 చట్టానికి అనుగుణంగా రూపొందించిన ఈ పథకం వల్ల గిరిజన వర్గాల జీవితాల్లో సానుకూల మార్పును వస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం అమలు కోసం ప్రస్తుత 2025—26 ఆర్థిక సంవత్సరానికి గిరిజన సంక్షేమ శాఖ ఎస్‌టిఎస్‌డిఎఫ్ కింద రూ.600 కోట్ల నిధులను కేటాయించింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## రాగల ఆరు రోజులు రాష్ట్రంలో వర్షాలు

మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు తగ్గనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రాగల ఆరురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. రాబోయే మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు.
ఆదివారం నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు.

# త్రివేణి సంగమ తీరాన పుష్కర శోభ

4వ రోజూ కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కరాలు

సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

పుష్కరాల వీక్షణకు హెలికాప్టర్ ఏర్పాటు

దారులన్నీ కాళేశ్వరం వైపే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రముఖ కాళేశ్వర పుణ్యక్షేత్రమైన త్రివేణి త్రిలింగ క్షేత్రం, త్రివేణి సంగమ తీరానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి పుష్కరాల్లో 4వ రోజు ఆదివారం ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్త జనం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల భక్తులు రావడంతో పోటెత్తారు. శనివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైన ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాల రాకపోకలు సాగాయి.

**సైకత లింగాలు :** సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకొని భక్తులు త్రివేణి సంగమ తీరాన పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తున్నారు. సైకత లింగాలను తయారుచేసుకున్న భక్తులు శివ నామస్మరణ చేస్తూ భక్తిని చాటుకుంటున్నారు. నదీ తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించినతరువాత నదీతీరంలోనే సైకతలింగాలను తయారు చేసి, శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటిస్తారు. త్రివేణి సంగమాన్ని పూజించి, దీపారాధన చేసి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు.
ఆ తరువాత సరస్వతీ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకుంటున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న త్రివేణి సంగమ తీరం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది.

**మొంటెల వాయినం :**
పుష్కరుడు సంచరించే వేళ ముత్తయిదవులు మొంటెల వాయినం మొక్కులు తీర్చుకుంటున్నారు. సుభాషిణీలకు సాంప్రదాయబద్ధమైన ఆచారంలో భాగంగా మొంటెల వాయినాలు ఇస్తూ దీర్ఘ సుమంగళిగా ఉండేలా దీవెనలు అందుకుంటున్నారు.

**ఏరియల్ సర్వే :**
త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో భక్తులరద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. గగనంలో సంచరిస్తూ నదీ తీరం, వాహనాలు రాకపోకలతో పాటు ఏర్పాట్లు తదితర సేవలను పర్యవేక్షించారు. ఇదిలా ఉంటే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు త్రివేణి సంగమ తీరాన అటవీ అందాలను వీక్షించడానికి 4500తో జాయ్ రైడ్ హెలికాప్టర్ ఏర్పాటు చేశారు.

# నిజాం కాలంనాటి నక్షాలకు మోక్షం

ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలలో రీ సర్వే

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో భూములకు సంబంధించి నిజాం కాలం నుంచి ఉన్న నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని, వచ్చే వారం నుండి ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలలో రీ సర్వే చేపట్టనున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని సలార్‌నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలంలోని కొమ్మనాపల్లి (కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలంలోని షాహిద్ నగర్ గ్రామాలను రీ సర్వేకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఆయా గ్రామాలలో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ రెండు పద్ధతులలో విస్తృత సర్వే జరుగుతుందని, ఏరియల్/ డ్రోన్ సర్వే పద్ధతి, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ పద్ధతులలో సర్వే చేసి జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాపులు, హక్కుల నమోదు పత్రాలను తయారు చేస్తారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ నూతన విధానాలతో భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని, ఫలితంగారైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో తరతరాలుగా నిజాం కాలం నుండి సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని గత పది సంవత్సరాలలో ఈ సమస్యకు ఆనాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలని నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 413 గ్రామాల్లోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించి, ఇందులో వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా మిగిలిన గ్రామాల్లో కూడా రీ సర్వే చేపడుతామని మంత్రి వెల్లడించారు. ఈ రీ సర్వే కోసం వివిధ రాష్ట్రాలలో రీ సర్వేలో అనుభవం కలిగిన ఆర్‌వి అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసి టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామాల్లో ఈ సంస్థలు రీ సర్వే చేస్తాయని, సర్వే ఫలితాల ఆధారంగా మిగిలిన గ్రామాలకు విస్తరిస్తామన్నారు. ఆధునిక యంత్రాలు, టెక్నాలజీని ఉపయోగించుకుని శాశ్వతంగా భూ సమస్యలను పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య గొంతుకను నొక్కుతున్న కేంద్రం



బహుళ జాతి కంపెనీలకు కేంద్రం వత్తాసు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి


**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన సిపిఐ ఎల్కతుర్తి మండల పదవ మహాసభకు కామర వెంకటరమణ, మర్రి శ్రీనివాస్, మరిపెల్లి తిరుమల అధ్యక్షతవహించగా, చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఐ జెండాను తండ మొండయ్య ఆవిష్కరించగా, ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్‌ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమం మరిచి ప్రజాస్వామ్య గొంతును, ప్రజల గొంతుకను అణిచివేస్తూ కేంద్రం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతున్నదన్నారు. రచయితలను, కవులను, కళాకారులను, విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని, కేంద్రంలో జాతీయవాదం పేరుతో హిందుత్వ ఎజెండాతో ముస్లిం, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులపై విషం కక్కుతూ ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్నారని అన్నారు.
నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య, వైద్యం అందక ప్రజలు ఆందోళనకు గురవుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ, కొట్టెపాక రవి, మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజకుమార్, నిమ్మల మనోహర్, ఆరెపల్లి చంద్రమౌళి, గడ్డం రాజనర్సు, వేముల కుమారస్వామి, పెన్‌రెడ్డి మోహన్‌రెడ్డి, మర్రి విజయ్, మరి పెల్లి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో భారీ అగ్నిప్రమాదం

ముప్పుతిప్పలు పెట్టిన మూడు అగ్ని ప్రమాదాలు

ప్రాణాలకు తెగించి 25 మందిని రక్షించిన ఫైర్ సిబ్బంది





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో మూడంతస్థుల భవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి రంగంలోకి దిగి 22 మంది ప్రాణాలను కాపాడారు. గుల్జార్ హౌస్‌లో ఆదివారం ఉదయం 6.15 గంటలకు రెండంతస్థుల భవనంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది పూర్తిగా నిమగ్నమై సహాయక చర్యలు చేపడుతున్న తరుణంలోనే 10 కిలో మీటర్ల దూరంలో ఉదయం 7.18 గంటలకు మైలార్‌దేవుప్‌పల్లిలో మూడంతస్థుల భవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒకపక్క అగ్నిమాపక శాఖ డిజి స్థాయి నుంచి కానిస్టేబుల్ స్థాయి వరకు గుల్జార్‌హౌస్ ఘటనలో మునిగిపోతున్న సమయంలో మైలార్‌దేవ్‌పల్లిలో ఘటన చోటుచేసుకోవడంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా మంటలను ఆర్పి భవనంలో మంటల్లో, దట్టమైన పొగలో చిక్కుకున్న వారిని ప్రాణాలకు తెగించి కాపాడారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. భవనం మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఈ భవనంలోకి రావాలన్నా పోవాలన్నా ఒకే గేటు. ఈ గేటులోంచి చీమ కూడా దూరే వీలు లేదు. అలాంటి సమయంలో అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా ప్రదర్శించడంతో పాటు ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణాలకు తెగించి లోనికి వెళ్లారు. గంటపాటు శ్రమించి ఒకవైపు మంటలను అదుపులోకి తేగా, మరో వైపు ప్రాణ నష్టం జరగకుండా మంటల్లో చిక్కుకున్న చిన్న పిల్లలు, మహిళలు, యువకులు మొత్తం 22 మందిని భుజాలపై మోసుకుని బయటికి తీసుకువచ్చారు. అగ్నిమాపక సిబ్బంది ధైర్య సాహసాలను చూసిన స్థానికులు వారికి మంగళహారతులు పట్టి మెచ్చుకున్నారు. శభాష్ ఫైర్ సిబ్బంది అని కొనియాడారు.

**ప్రాణాలతో బయటపడిన వారి పేర్లు ఇలా ఉన్నాయి**
మొయిజ్ (15 నెలలు), రఫి(2), సైమా కాతున్ (4), ఎండి బిలాల్ (11), రెహానుమా ఖాతున్ (8), ఎండి సామా(8), మోరిన్ ఫాతిమా (10), సఫియా (2), మహాజబిన్ ఖాతున్ (5), స్నేహ (7), శివ (4), మహ్మద్ అహ్మద్ (12), నూరీన్ (14), అబ్దుల్ భారీ (25), అబ్దుల్ బాసి(24), ఆఫియా (20), ముదసిర్ (27), ఫైసా (20),మిస్బా (24), ముస్కాన్ (23), ఎండి సలామ్ (34), రజియా ఖాతున్ (22)

**ఐఒసి వద్ద పెట్రోల్ ట్యాంకర్లు దగ్ధం**
ఆదివారం సాయంత్రం చర్లపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దగ్గర పెట్రోల్ ట్యాంకర్‌లో అనుకోకుండా మంటలు చెలరేగాయి. పక్కకు నిలిపేందుకు డ్రైవర్ ప్రయత్నిస్తుండగా.. ఫుల్ ట్యాంక్ పెట్రోల్ ట్యాంకర్‌తోపాటు మరో గ్యాస్ ట్యాంకర్లకు మంటలు వ్యాపించాయి.
అప్రమత్తమైన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో మంటలను అదుపులోకి వచ్చాయి. ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

# హైదరాబాద్‌లో 'ఉగ్ర' దాడి కుట్ర భగ్నం : ఇద్దరి అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఉగ్రవాదులు పేలుళ్లను పన్నిన కుట్రను తెలంగాణ పోలీసులు భగ్నం చేశారు. దుబాయ్ నుంచి ఇటీవలే భారత్‌కు వచ్చిన 'ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా' (ఐఎస్ఐఎస్) ఉగ్రవాద సంస్థకు చెందిన ఇద్దరిని అరెస్టు చేయడంతో ఈ ఉదంతం వెలుగు చూడడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్‌తో పాటు హైదరాబాద్‌లోని బోయిగూడలో నివాసముంటున్న సయ్యద్ సమీర్‌ను ఆదివారం పిటి వారెంట్‌పై అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో ఆరు ప్రాంతాల్లో విధ్వంసాలకు కుట్ర చేసిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ (29), సయ్యద్ సమీర్ (28)లు అరెస్ట్ కావడంతో వారి నుంచి మరిన్ని వివరాలను రాబట్టే పనిలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రంగంలోకి దిగింది. అరెస్టు అయిన వారిద్దరి నుంచి పేలుడు పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు దుండగులను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ''పేలుళ్లకు ఎవరు ప్లాన్ చేశారు. ఎందుకు చేస్తున్నారు. ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రధారి ఎవరు?. అసలు కారణాల ఏంటి, ఉగ్రవాదులతో సంబంధాలున్నాయా..?'' అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. సిరాజ్ ఉర్ రెహ్మాన్ ఇచ్చిన సమాచారంతో ఒక ఇంటిలో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద పేలుళ్లకు వినియోగించే అమ్మోనియా, సల్ఫర్, అల్యూమినియం పౌడర్ లభించింది. విచారణలో రెహ్మాన్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి సయ్యద్ సమీర్ (28సం.లు) కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరువురిని కోర్టులో హాజరుపర్చనున్నట్లుగా తెలిపారు. కాగా పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన పరిణామాలతో ఉగ్రవాదుల పేర్లు వింటేనే జనం హడలిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ ఉగ్రమూలాలు ఉన్నాయని ఇప్పటికే తేలింది. గతంలోనూ హైదరాబాద్‌లో ఉగ్రవాదులు పేలుళ్లు జరిపి విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. దీంతో తాజాగా హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేస్తున్నారని తెలియడంతో నగరవాసుల్లో ఆందోళన మొదలైంది. ఈ ఇద్దరేనా.. ఇంకెవరైనా ఉన్నారా అనే ఆందోళన కొనసాగుతోంది. ఉగ్రమూకలను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం చాలా పటిష్టంగా, అలెర్ట్‌గా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దుండగుల విచారణ తర్వాత పూర్తి వివరాలు వివరిస్తామని పోలీసు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో జరిగే ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని, ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.



# 'భూపతిచంద్ర' స్మారక పురస్కారాల ప్రదానం అభినందనీయం

సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** 'భూపతి చంద్ర' కుమారులు వారి పేరిట స్మారక అవార్డులు అందజేయడం అభినందనీయమని సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి అన్నారు. భూపతిచంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎంఎల్.కాంతారావు అధ్యక్షతన ఆదివారం నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తులో 'భూపతి చంద్ర' స్మారక కథానికల ప్రదానోత్సవ సభ 2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'భూపతి చంద్ర' చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రామచంద్రమూర్తి మాట్లాడుతూ తాను హెచ్‌ఎంటివిలో ఉన్నపుడు అనేక కథలు సేకరించి 'వందేళ్ళ కథలకు వందనం' అనే పుస్తకం తీసుకువచ్చానన్నారు. ఎంఎల్.కాంతారావు, నర్సింగ్ రావు, విజయకుమార్, వేదకుమార్, అశోక్ కుమార్‌లు వారి తల్లిదండ్రులైన 'భూపతి చంద్ర' పేరిట ట్రస్ట్ ఏర్పాటుచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతి ఏటా అనంతరం చాగంటి ప్రసాద్ (హైదరాబాద్) 'తీరని రుణం' ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ బహుమతి, 'అనుకోని అతిథి'( ఉప్పులూరి మధుపత్ర శైలజ), తృతీయ బహుమతి 'కర్రెకోడి'(కొండ మల్లారెడ్డి, సిద్దిపేట)లకు భూపతిచంద్ర స్మారక అవార్డులు అందజేశారు. ప్రతి ఏటా అవార్డుల కార్యక్రమం ఉంటుందని కాంతారావు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మన్నవ సత్యనారాయణ, ఆత్మీయ అతిథిగా సినీ దర్శకులు బి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం చేస్తున్న నకిలీ విత్తనాలు

ప్రతి ఏటా రైతుకు తప్పని నకిలీ బెడద

కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లు ఏర్పాటు

గత ఏడాది జిల్లాలో ఐదు కేసుల నమోదు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** వ్యవసాయ సీజన్ వచ్చిందంటే చాలు రైతులకు నకిలీల బెడద తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే తీరా చేతికొస్తుందనుకున్న దశలో పంట రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మొదట్లోనే నకిలీ విత్తనాల ఆటకట్టిస్తే పంట చేతికొచ్చి, నష్టాల్లేకుండా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. వానాకాలం సీజన్ కంటే ముందే నకిలీ విత్తన ముఠా చేయని ప్రయత్నమంటూ ఉండదు. లూజ్ విత్తనాలను ఆకర్షణీయమైన కవర్లలో ప్యాకింగ్ చేసి రైతులకు తక్కువ ధరలకే అంటగడుతూ నిలువునా మోసం చేయడం దళారులకు అలవాటుగా మారింది. అధికార యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఏదో ఒక చోట నకిలీ విత్తనాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ప్రతీ వానాకాలం సీజన్‌లో నాసిరకం విత్తనాల బెడద రైతాంగానికి పెను సవాల్ గా మారింది. విత్తనాలలో అసలు ఏదో.. నకిలీది ఏదో.. గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కెట్లో ఉంటుండటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. ప్రధానంగా వరి, మిర్చి, పత్తి విత్తనాలు నాసిరకం కావడంతో రైతులకు నష్టాలు తప్పడంలేదు. తీరా పత్తి పంటలో దిగుబడి రాక రైతులు ఆర్థికంగా దెబ్బతింటుండగా వరిలో సైతం తెగుళ్లు, తాలు, మిర్చిలో కాత, పూత, నాణ్యత లేకపోవడంతో రైతులు పంట చేతికొచ్చే సమయంలో లబోదిబోమంటున్నారు. వరి, మిర్చి, పత్తి విత్తనాల విషయంలో దళారులదే పెత్తనమైంది. గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మచ్చిక చేసుకుని తక్కువ ధర, అధిక దిగుబడులు, తక్కువ సమయంలో పంట చేతికి వస్తుందని నమ్మించి నాసిరకం విత్తనాలు అంటకడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నా దళారుల దందాను నిలువరించలేక పోతున్నారు. గత ఏడాది మే రెండోవారంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి, వరంగల్, తదితర మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో పలుచోట్ల ఐదు కేసులను కూడా నమోదు చేసిన సందర్భాలున్నాయి. ఒకానొక దశలో పీడి యాక్టును కూడా అమలు చేశారు. అయినప్పటికీ విత్తనాల నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతూ వస్తున్నాయి. పెట్టుబడులు చేతిలో లేని రైతులు తక్కువ ధరకు వచ్చే విత్తనాలను తీసుకుని వేసిన సందర్భాలూ ఉన్నాయి. దీంతోనే రైతులు నష్టపోతున్నారు. తాజాగా జిల్లా ఉన్నతాధికారులు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. వ్యవసాయ శాఖతోపాటు టాస్క్‌పోర్స్ శాఖ, రెవెన్యూశాఖ సమన్వయంతో కమిటీ ఏర్పడి తనిఖీలు విస్తృతంగా చేయాలని నిర్ణయించాయి.
అయితే ప్రతీ సంవత్సరం ఈవిధంగా తనిఖీలు చేస్తున్నా, ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల బెడద తప్పడం లేదు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే గతంలో లూజు పత్తి విత్తనాలు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

**ఉమ్మడి జిల్లాలో 21.50లక్షల ఎకరాల్లో పంటల సాగు**
ఈనెల నాలుగో వారం నుంచి వ్యవసాయ సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆకాల వర్షాలకు దుక్కులను దున్నకుని సిద్ధం చేసుకున్నారు. ఈ నెలాఖరులోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతోపాటు తెలంగాణలో సైతం ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో వర్షాలు కురిస్తే ముందుగానే విత్తనాలు వేస్తారు. ఈనెల చివర్లో రోహిణి కార్తె ప్రారంభంకానుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరితో పాటు పత్తి అంతా కలిపి 21.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయి. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 5.40లక్షల ఎకరాల్లో పత్తి సాగు కానుండగా ఇందుకు సంబంధించి 13.60లక్షల విత్తన ప్యాకెట్లు అవసరం ఉంటాయి.

**కొందరు ఆడిందే ఆట.. పాడిందే పాట!**
గ్రేటర్ వరంగల్ నగరంలో కొందరు డీలర్లది ఆడిందే ఆటగా మారింది. అనేక ఏళ్ల తరబడి పాతుకుపోయిన విత్తన డీలర్లదే ఇష్టారాజ్యంగా మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. వరంగల్ స్టేషన్ రోడ్‌తో పాటు హనుమకొండ, పరకాలలో కొందరు డీలర్లు తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని, రాజకీయ పార్టీలతో సంబంధాలున్నాయని బాహాటంగా పేర్కొంటూ దందాలకు పాల్పడుతున్నట్లు రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. సీజన్లో తమ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేయకుండా ఉండేలా తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్‌లోని పోలీస్, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు ఉన్నారు. ప్రతీ సీజన్‌కు ముందు టాస్క్‌ఫోర్స్ అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా పత్తి విత్తనాలు విక్రయించే రంగంలో ముదిరిపోయిన కొందరు డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. తనిసారైనా టాస్క్‌ఫోర్స్ అధికారులు మిర్చి, పత్తి విత్తనాలు విక్రయించే డీలర్లపై నిఘా పెట్టి తనిఖీలు చేయాలని రైతులు కోరుతున్నారు.

దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ టి.జి. లిమిటెడ్ ఆపరేషన్ : వికారాబాద్ సర్కిల్
నోటిఫికేషన్ నెం. 03/25-26
అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుంచి బిడ్స్ ఆహ్వానించడమైనది : E/S మర్పల్లి మండలం షాపూర్ తండా (విలేజ్) వద్ద 9 గృహాల యొక్క విద్యుదీకరణ. (2) E/S దోమ లోని బ్రాహ్మణపల్లి (గ్రామం)లో ముఖ్యంగా ST హ్యాబిటేషన్ వద్ద 38 విద్యుదీకరించబడని గృహాల యొక్క విద్యుదీకరణ. (3) E/S దోమలో బుద్లాపూర్ (గ్రామం) రాములు నాయక్ తండా వద్ద మరియు ముఖ్యంగా చంద్రియా నాయక్ తండా ఎస్‌టి హ్యాబిటేషన్‌లో 15 విద్యుదీకరించబడని గృహాల విద్యుదీకరణ కోసం. (4) E/S చౌకిపల్లిలోని వివిధ నివాసాల వద్ద 20 విద్యుదీకరించబడని గిరిజన గృహాలకు విద్యుదీకరణ కోసం. (5) E/S [illegible] తండా (గ్రామం) వద్ద 14 విద్యుదీకరించబడని గిరిజన గృహాల విద్యుదీకరణ కోసం. (6) E/S ధరూర్‌లోని రాంపూర్ తండా (గ్రామం) వద్ద విద్యుదీకరించబడని గిరిజన గృహాల యొక్క విద్యుదీకరణ. (7) E/S ధరూర్‌లోని మైలారం ST హ్యాబిటేషన్ వద్ద 87 విద్యుదీకరించబడని గిరిజన గృహాల విద్యుదీకరణ కోసం. (8) E/S ధరూర్‌లోని గురుదొట్ల ST నివాసం వద్ద 26 విద్యుదీకరించబడని గిరిజన గృహాల విద్యుదీకరణ కోసం. (9) E/S మోమిన్‌పేట్ మండలం [illegible] తండాలు (గ్రామం) వద్ద విద్యుదీకరించబడని గిరిజన గృహాల విద్యుదీకరణ కోసం. (10) E/S మోమిన్‌పేట్‌లోని [illegible] వద్ద విద్యుదీకరించబడని గిరిజన గృహాలకు 1 ఫేజ్ సప్లై ఏర్పాటు కోసం (11) E/S ధరూర్ మండలంలో తరిగొప్పుల (గ్రామం) వద్ద రోడ్ పక్కన గ్రామం మధ్యనుంచి 2 DTRs నిర్మాణాల (1x100kva, 3x25kva) యొక్క రిలొకేషన్ కోసం. WWW.tgsouthernpower.com ఫోన్ నెం. 8331019368 లేదా 7901093660 Emaildetcvkb@gmail.com.
DIPR R.O.No:1973-PP/CL/ADVT/1/2025-26 Date:16-05-2025 Sd/- సూపరింటెండింగ్ ఇంజనీర్, Operation, TGSPDCL, వికారాబాద్ సర్కిల్

# సాహితీ విహారి

# స్త్రీవాదానికి అక్షర నీరాజనం.. చలం సాహిత్యం

## నేడు చలం జయంతి

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్యమైన రచయితల్లో చలం ఒకడు. చలంగానే ప్రసిద్ధుడైన గుడిపాటి వెంకట చలం మహిళల పక్షపాతి. ఆయన రచనలు చాలా వరకు స్త్రీల జీవితాలే ప్రధాన ఇతివృత్తాలు. సమాజంలో మహిళలకు ఎదురయ్యే శారీరక, మానసిక హింసలు, వాటిని వారు ఎదుర్కొనే విధానాలను చలం ధైర్యంగా చర్చించాడు. 1894 మే 19న జన్మించిన చలం తన 84వ ఏట, 1979 మే 4న తుదిశ్వాస విడిచాడు. భౌతికంగా దూరమైనప్పటికీ, రచనల ద్వారా సాహిత్య అభిమానులను ఇప్పటికే పలకరిస్తునే ఉంటాడు చలం. ఆయన తల్లి వేంకటసుబ్బమ్మ, తండ్రి కొమ్మూరి సాంబశివరావు. అయితే తన తాతగారు గుడిపాటి వేంకటరామయ్య దత్తత తీసుకోవడంతో, ఇంటి పేరు గుడిపాటిగా మారింది. తన తండ్రి, తల్లిని వేధించే తీరు ఆ చిన్నవాని హృదయంపై బలమైన ముద్ర వేసింది. తన చెల్లెలు అమ్మణ్ణి పెళ్ళి ఆగిపోవడం కూడా స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలపైకి అతని దృష్టిని గాఢంగా మళ్ళించింది. అందుకే ఆయన రచనలు మహిళల జీవన పరిస్థితులు, వారి మనోభావాలు, ఆశలు, ఆశయాల చుట్టూ తిరుగుతుంటాయి. దీనిని సహించలేని ఛాందసవాదులు చాలా మంది ఆయనను 'బూతు రచయిత' ముద్రవేశారు. చలం తన కథలు, నవలల్లో వ్రాసిన విషయాలకు అప్పటి సమాజం తట్టుకోలేకపోయింది. అందుకే ఆయనపై కక్ష కట్టింది. కానీ, పాఠకులు మాత్రం ఆయనకు బ్రహ్మరథం పట్టారు. 'మహాకవి' శ్రీశ్రీ తన కవితా సంపుటి మహాప్రస్థానానికి ముందు మాట చలంతో రాయించుకున్నాడు. మహాప్రస్థానం ఎంతగా ప్రసిద్ధి చెందిందో, చలం ఇచ్చిన 'యోగ్యతాపత్రం' కూడా అందే ప్రధాన్యతను సంతరించుకుంది. చలంపై పశ్చిమ తత్త్వవేత్తలైన నీట్షే, టాల్‌స్టాయ్ (Tolstoy)తోపాటు రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి రచయితల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. చలం వ్యక్తిగత జీవితం కూడా అతని రచనల మాదిరిగానే విప్లవాత్మకంగా సాగింది. చిన్నతనంలోనే వివాహం కావడంతో, గృహజీవితం, భార్యతో ఉన్న సంబంధం అతనికి ఆత్మవేదనగా మారింది. ఈ విషయాలను ఆయన తాను స్వయంగా స్వీకరించి రచనలలో ప్రస్తావించడం ద్వారా, వ్యక్తిగత జీవితాన్ని కూడా సాహిత్యంగా మలిచాడు.ఆయన నాస్తికత్వం, దేవత్వాలపై తిరస్కార దృష్టి, సమాజపు కట్టుబాట్లపై వ్యతిరేకత, అతని జీవితానుభవాల నుంచే పుట్టాయి. చలం జీవితాన్ని ఒక విప్లవాత్మక యాత్రగా చూడవచ్చు. ఇది వ్యక్తిగత భావోద్వేగాల నుంచి సమాజ సంస్కరణల వరకు విస్తరించింది. చలం రచనా ధోరణి తెలుగు సాహిత్యంలో సాంప్రదాయంగా ఉన్న భాషా, భావనల ఫార్మాట్‌ను విరాట్టి వేసింది. అతని రచనలు అలంకారికమైనవి కావు, భాష శైలీ అధికంగా కట్టుకట్టినదికాదు. కానీ, అది చదివేవాడి హృదయంలో నేరుగా తాకేలా ఉంటుంది. చలం వాక్యాలు చిన్నవైనా, సాధారణమైనవైనా, ఆలోచనల పరంగా అది ఘనంగా ఉంటాయి. చలం తన రచనల ద్వారా తాను నమ్మిన సత్యాన్ని చెప్పేందుకు వెనుకాడలేదు. 'నిజం చేదుగా ఉన్నా చెబుతాను. ఎందుకంటే అది నిజం' అంటాడు చలం. అతని రచనలలో బలమైన అంతర్గత నైతికత కనిపిస్తుంది. తెలుగు సాహిత్యంలో ప్రేమను శృంగారిక కోణంలో చూపించడం సర్వసాధారణం. కానీ చలం ప్రేమను ఒక దైవిక సంబంధంగా కాక, ఒక మానవీయ అవసరంగా, అంతర్గత అనుబంధంగా చూపించాడు. ఇది కేవలం శారీరక సంబంధం కాదని, అది ఒక మానసిక సౌందర్యం అని చెప్పాడు. ఇది నాటి సమాజంలో విప్లవాత్మకమైన దృక్పథం. నారీ మనోభావాలపై చింతనచలం రచనలలో మహిళ పాత్ర ఎంతో ముఖ్యమైనది. సాధారణంగా, మహిళను తలవంపు చేసే పాత్రగా చిత్రించే పాఠ్యసాహిత్యం మధ్యలో, చలం ఆమె స్వేచ్ఛను, భావోద్వేగాలను, సంకల్పాన్ని స్వీకరించి, పోషించి చూపించాడు. 'అమ్మాయిలు', 'మైదానం' వంటి రచనలు నారీ చైతన్యానికి మౌలిక గ్రంథాలుగా మారాయి. భాషలో తేలిక, లోతు కలయికచలం భాష చాలా సహజమైనది, సాధారణమైనది. అతను ఆంగ్ల పదాలను కూడా కొన్ని చోట్ల చేర్చాడు. కానీ ఈ తేలికదనం పాఠకుడిని ఏ విధంగా అయినా ప్రభావితం చేస్తుంది. లోతైన భావనలను కూడా తేలికగా చదవగలిగేలా రాయడమే అతని శైలికి ప్రత్యేకత. చలం రచనలు ప్రేమ, స్వేచ్ఛ మరియు నారీమాన్యం వంటి విశేష భావాలను పూర్తిగా కొత్త దృష్టి కోణంలో పరిశీలించాయి. సమాజం సృష్టించిన బంధనాలకు అతని అక్షరాలు కట్టుబడవు. ఆశలకు లొంగవు. బెదిరింపులకు భయపడవు. మానవుల ఆలోచనలను, సంకల్పాలను ఎటువంటి ముళ్ళు లేకుండా శోధించేందుకు వీలుకల్పించే స్వేచ్ఛ, చలం సాహిత్యంలో ప్రధానమైన అంశంగా ఉంది. అది అర్థం చేసుకోలేని సంస్కృతికి గోడలను దాటి, పాఠకుడి హృదయాన్ని పలికించేలా మారుతుంది. చలం సాహిత్యం శృంగారానికి పరిమితమవలేదు. ఆయన మానవ సంబంధాల్లో ప్రేమను ఒక ప్రధాన అంశంగా పరిశీలించాడు.. కానీ అది శారీరక లేదా కేవలం శృంగారిక భావనలకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రేమకు కేవలం అనుబంధం, సంకల్పం, మర్యాదగా గమనించే కోణం ఇచ్చాడు. ప్రేమ అంటే శరీరంతో కూడిన అనుభవం కాకుండా, ఒక వ్యక్తి ఆత్మతో సాగిన నిమగ్నగా పేర్కొన్నాడు. 'మైదానం'లో, ప్రేమ అనేది రక్తపు వాసన, చింతల బాధ కాదు, అది విప్లవాత్మక అనుభూతి, వ్యక్తిత్వ నిర్మాణం. మహిళకు స్వతంత్రత, భావోద్వేగాలకు విలువచలం తన రచనల్లో తిరుగులేని ప్రాధాన్యతనిచ్చాడు. మహిళ కేవలం భర్తకు సహచరురాలే కాకుండా, ఒక వ్యక్తిగా, ఆమె ఆశయాలమీద, ఆమె భావనలమీద సురక్షితమైన నిర్ణయాలను తీసుకునే స్థాయిలో అతను చిత్రించాడు. 'అమ్మాయిలు'వంటి కథలలో సమాజంలో మహిళకు అవసరమైన స్వేచ్ఛ, సానుకూల వాతావరణం, మనోబలాన్ని చలం వివరిస్తాడు. అతనికి మహిళల స్వాతంత్ర్యం అవసరం. చలం రచనలలో మహిళల మానవీయ సంబంధాలు బలమైన సమాజ నిర్మాణంలో కృషి చేస్తున్నాయి. మమకారం, ప్రేమ, భయాలు, సంకల్పం.. ఇవన్నీ వ్యక్తిగత పరిణామాలను అనుసరించి, సమాజంలో మహిళలకు ఉన్న పాత్రపై అతను ఆసక్తిగా దృష్టి పెట్టాడు. వీటిలోని భావాలు సమాజం కొత్త మౌలికతతో అనుసంధానిస్తాయి. అందుకే చలం రచనలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. అతని రచనలలో ప్రతీది ఒక స్వతంత్ర ఆలోచన, అంతరంగాన్ని విశ్లేషించే గొప్ప ప్రయత్నంగా కనిపిస్తుంది. ఆయన రచనల్లోని ప్రతి పాత్ర తన జీవిత దిశలో మనస్ఫూర్తిగా ప్రయాణిస్తూ, అనుమానాలు, సంకోచాలు, అవగాహన లేకుండా రకరకాల అనుభవాలను ఎదుర్కొంటుంది. ఇది చలం సాహిత్యంలో అంతర్గత పోరాటాల్ని, శక్తి ప్రతిరూపాలను చూపించే ఒక మంచి ఉదాహరణ. చలం రచనలను చదివేటప్పుడు, వాటి శైలీ అనేది పాఠకుని హృదయాన్ని, మనసును, ఆత్మను సూటిగా తాకుతుంది. అతని శైలీ అలంకారంతో కూడినది కాదు. చలం రచనలలో భావోద్వేగాలు కేవలం పాఠకుడిని ప్రభావితం చేయడం మాత్రమే కాదు, వారి హృదయాలలో కదలికలను సృష్టించడం కూడా. అతని రచనలలో అనేక సందర్భాల్లో బాధ, విషాదం, ప్రేమ, నిస్సహాయత వంటి భావోద్వేగాలు ప్రబలంగా ఉన్నా, అవి సున్నితంగా, తటస్థంగా ఉంటాయి. చలం మాటలు ఖచ్చితంగా కోపం లేదా ఆవేశం చూపించవు, కానీ అది బలమైన ఆత్మీయతను వ్యక్తం చేస్తాయి. మరో కోణంలో చూస్తే, చలం సాహిత్యం అత్యంత తాత్వికమైనది. అతని రచనలలో భావజాలం, వ్యక్తిగత నిర్దిష్టతలు, విశ్వాసాలు, నైతికతలు.. ఈ అన్ని అంశాలు తనదైన వాస్తవికతలో, దార్శనిక దృష్టికోణంలో ఉంటాయి. చలం సాహిత్యాన్ని చదివేటప్పుడు, అనేక తరంగాలుగా, మనసును హత్తుకునే విధంగా ఉన్న ఆలోచనల చలనాన్ని చూశాక, పాఠకుడి ఆలోచనా ధోరణి కూడా అనుభవాన్ని ఆధారంగా మలచుకోవాలి. చలం ఈ తాత్వికతతో, సమాజంలో ప్రతి ఒకరికీ తమ తాత్విక ప్రయాణం ఉండాలని విశ్వసించాడు. ఆయన రచనల శిల్పం చాలా సూటిగా ఉంటుంది. ఆయన వాక్యాలు చిన్నవి, సంక్షిప్తమైనవి కానీ వాటి లోతు గొప్పది. అతని శిల్పం అనేది సొబగుగా ఉండకపోయినా, అది చాలా శక్తివంతమైనది. ఈ శక్తి దాని లోపల ఇమిడి ఉంటుంది, దాన్ని చదివే సమయంలో ఏ చిన్న కోణం కూడా తప్పక కనబడుతుంది.

అతని రచనలు ఒక నిక్షిప్తమైన గాథను చెప్పడం కాకుండా, ఒక మౌనాన్ని గమనించి, అవి మన హృదయాలలో ఏదో జరగడం అనుభవం. చలం తన రచనల్లో ఎప్పుడూ స్వేచ్ఛ కోసం పోరాడాడు. అతని శైలిలో ఆ స్వేచ్ఛను సాధించే దారులను, కొన్ని చల్లని, మౌనమైన రీతిలో వ్యక్తం చేసేవాడు. ఆయన రచనలలో, ఒక అశ్రుదారమైన స్వేచ్ఛను, చలనాలను పరిగణలోకి తీసుకుంటాడు. ఈ కారణంగానే చలం సాహిత్యం సమాజంపై ఒక గొప్ప ప్రభావాన్ని చూపింది. అతని రచనలలోని ధృక్పథాలు, తాత్వికతలు, సామాజిక విమర్శలు, ప్రత్యేకంగా నారీ సాధికారికత, ప్రేమ, స్వేచ్ఛ , వ్యక్తిగత స్వతంత్రత వంటి అంశాలు పాఠకుల మనస్సులను ప్రభావితం చేశాయి. చలం సాహిత్యం సమాజంలో ఉన్న కొన్ని అన్యాయాలపై నిశ్చయంగా విమర్శించడమే కాక, చైతన్యాన్ని నింపడా




నికి పాఠకులలో మార్పు తీసుకురావడానికీ వంతు వేసింది. ఆయన సాహిత్యం, సమాజంలోని వివిధ వ్యవస్థలను, విశ్వాసాలను, సంప్రదాయాలను తిరగరాయడంలో మొదటి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన రచనలు వ్యక్తి తన ఆత్మని, అనుభూతులను స్వేచ్ఛగా అన్వేషించే విధానాన్ని పాఠకుల ముందు ఉంచాయి. 'ప్రేమ', 'స్వేచ్ఛ' వంటి ముఖ్యమైన భావనలను నిరంతరం తన రచనల్లో ప్రతిపాదించాడు. ఈ మార్పు సమాజంలో ఒక కొత్త దిశలో ఆలోచించడానికి, వివాదాలపై ఒక విశ్లేషణ చేయడానికి, వ్యక్తిగత స్వేచ్ఛను అంగీకరించడానికి మార్గం చూపింది. మహిళా సాధికారికతపై ప్రభావంచలం తన రచనల ద్వారా సమాజంలో మహిళా ప్రతిష్టకు పెద్ద గమనాన్ని ఇచ్చాడు. ఆయన రచనలు సాధారణంగా మహిళల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, సంకల్పం, వ్యక్తిగత హక్కుల చుట్టూ తిరుగుతాయి. అందుకే, ఆయన రచనలు మహిళలకు ప్రేరణనిచ్చాయి. వారి స్వతంత్రత, భావోద్వేగాల్ని సమాజానికి చాటిచెప్పాయి. చలం సాహిత్యానికి ఒక ముఖ్యమైన అంశం సామాజిక విమర్శ. అతను తన రచనల ద్వారా సమాజంలోని అన్యాయాలను, అసమానతలను, స్వేచ్ఛా హక్కులను ప్రశ్నించాడు. 'బ్రహ్మ' వంటి రచనలో, సాంప్రదాయాలను, మత ధోరణులను, శ్రద్ధలను సమర్థవంతంగా విమర్శిస్తూ, వాటిని కొత్త దృష్టితో చూస్తాడు. అతని రచనలు ఆవేదనలను, సమాజంలోని దుస్థితులను ప్రతిబింబించి, వాటి అశ్రద్ధలను ప్రశ్నిస్తాయి. చలం రచనలు తెలుగు సాహిత్యంలో ఉన్న దృక్పథాలను తిరగరాయడంలో ప్రధాన పాత్ర పోషించింది. అతని రచనలు సంప్రదాయికతను నిరసించి, కొత్త దిశలో ఆలోచన చేసేలా ప్రేరేపించాయి. ఆ కాలంలో నాస్తికత, సమాజ సంస్కరణలపై చింతన చేయడం కొత్తగా ఉన్నప్పటికీ, చలం ఈ విషయాలపై స్పష్టమైన ఆలోచనలతో రచనలు చేశారు. దీనివల్ల సమాజంలో భవిష్యత్తు జ్ఞానపరమైన మార్పులు వచ్చాయి. చలం, మానవ సంబంధాలను ఎంతో గౌరవంగా, ప్రేమతో చూస్తాడు. అతని రచనల్లో ప్రేమ, స్వాతంత్ర్యం, స్వీయగౌరవం వంటి అంశాలను కొత్త దృక్పథంలో చూపించాడు. ఈ దృష్టి పాఠకులలో తమ స్వతంత్రతను అంగీకరించడానికి, దుష్పరిణామా




లను పరిష్కరించడానికి గైడ్‌గా పనిచేసింది. ఈ విధంగా చలం సమాజం నడిపించే మార్పు దిశను వేయడానికి ముఖ్యమైన పాత్ర పోషించాడు. చలం సాహిత్యం తెలుగులో ఒక విప్లవాత్మక దిశలో మార్పులను తీసుకువచ్చింది. ఆయన రచనలు తెలుగు సాహిత్యానికి ఒక కొత్త మేటి, కొత్త తరం భావనలను పరిచయం చేయడంలో పాత్ర పోషించాయి. చలం, ఒక రచయితగా మాత్రమే కాదు, సమాజానికి దార్శనిక మార్గదర్శకుడిగా కూడా ప్రసిద్ధి చెందాడు. అతని రచనలలో వ్యక్తిత్వానికి ఉన్న విలువలు, సమాజం మార్పు, స్వేచ్ఛ, ప్రేమ వంటి భావాలు ఇతర రచయితలకు మార్గదర్శకంగా నిలిచాయి. మౌలిక సాహిత్య ధోరణిచలం సాహిత్యం ఒక మౌలిక ధోరణి నడిపింది. చలం సాహిత్యంలోని ప్రముఖ పాత్రలు, ముఖ్యంగా మహిళల పాత్రలు, సమాజంలోని సంస్కృతికి, భావోద్వేగాలపై ఎదురుదాడి చేశాయి. ఆయన కొత్తగా ప్రవేశపెట్టిన స్వతంత్ర భావాలు, స్వీయ పరిమితి, మానవీయ హక్కులు వంటి భావాలు సాహిత్యలోని అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. సాహిత్య ప్రపంచంలో చలం ఇచ్చిన ప్రేరణ అక్షయమైనది. అతని రచనల్లోని మానవతావాదం, సంకల్పం, మనోభావాలు, వ్యక్తిగత భావజాలం, ఆత్మాన్వేషణ వంటి అంశాలు రచనా ప్రక్రియలుగా మారాయి. చలనాత్మక, ప్రభావశీలమైన సాహిత్య రూపాలను ప్రేరేపించాయి. చలం సాహిత్యం సమాజంలోని ప్రతి కోణాన్ని పరిశీలిస్తూ, ప్రతి సంబంధాన్ని, ప్రతి భావనను పరీక్షించేలా చేసింది. కొత్త చైతన్యంతో ముందుకు కదిలేలా స్ఫూర్తిని నింపింది. ఆయన సాహిత్యం సమాజానికి కేవలం గతాన్నే కాకుండా రేపటికి కూడా మార్గదర్శకమైంది. చలం సాహిత్యంలోని ఈ పారదర్శకత సమాజంలోని వివిధ అంశాలను ప్రతిబింబిస్తుంది. అతని రచనలలో ఉన్న సృజనాత్మకత, ఆలోచనల మార్పు, సమాజంలోని అన్యాయాలపై బలమైన విమర్శ పాఠకులపై బలమైన ముద్ర వేస్తాయి. సమాజంలో జీవించడానికి, అంతర్యాత్మాలను, సంస్కృతులను, వ్యక్తిత్వాలను లోతుగా అవగాహన చేసేందుకు సహాయపడతాయి. చలం రచనలు మానవీయ విలువల ప్రాముఖ్యతను సాంప్రదాయిక, సామాజిక, దైవిక ఆలోచనలతో మిళితం చేసి చూపాయి. చలం తన రచనలలో మానవత్వం గురించి గొప్పగా రాశాడు. మానవుడు తన జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, తన స్వతంత్రత, ప్రేమ, హక్కుల కోసం పోరాటం చేస్తున్నట్టు చలం చూపించాడు. అతని రచనల్లో సంబంధాలు అనేవి అర్థవంతమైనవి. అప్రతిహతమైనవి. వాటి పరిణామాలు వాస్తవిక జీవనంతో అనుసంధానంగా ఉంటాయి. ఇన్ని ప్రత్యేకతలను సంతరించుకుంది కాబట్టే చలం సాహిత్యం నేటికీ సమాజాన్ని ప్రభావితం చేస్తునే ఉంది. ఆయన మొదలు పెట్టిన స్త్రీవాద సాహిత్య విలువలు నేటి తరానికి మార్గదర్శకం చేస్తున్నాయి.

**– సత్య శ్రీ**

## చదవాల్సిన పుస్తకం > మైదానం




చలం సాహిత్యం మానవ స్వేచ్ఛకు ప్రతీక. తెలుగు సాహిత్యంలో 20వ శతాబ్దం ఒక బలమైన చలనాన్ని తెచ్చింది. అది కేవలం కవిత్వానికే పరిమితం కాలేదు. కథ, నవలల రూపంలో సమాజాన్ని ప్రశ్నించే శక్తిగా మారింది. ఆ తరానికి ఒక ముందంజ వేయడంలో చలం పాత్ర అత్యంత కీలకం. ఆయన రచనలు సామాజిక విలువల పునర్నిర్మాణానికి మార్గం చూపినవే కాక, వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రతిపాదించిన వేదికలు. మైదానం నవల ఈ సందర్భంలో చలం రచనల్లో అత్యంత ప్రసిద్ధమైనదిగా, సమకాలీన విమర్శకులూ, పాఠకులూ విస్తృతంగా చర్చించినదిగా నిలుస్తుంది. ఇది ఒక మహిళ వ్యక్తిత్వం, స్వేచ్ఛ, ప్రేమ, పరిపక్వత మీద విచిత్రమైన విప్లవాత్మకమైన దృష్టిని అందిస్తుంది. మైదానం కథ హేమలత పాత్ర చుట్టూ అల్లుకొని ఉంటుంది. ఆమె ఒక సంప్రదాయ హిందూ కుటుంబంలో పెరిగి పెద్దవుతుంది. కానీ జీవితం మీద ఆమెకు ఉన్న దృష్టి మాత్రం సాంప్రదాయాలకు విరుద్ధం. వివాహం, మానవ సంబంధాలు, నైతికత, శీలము వంటి విషయాలపై ఆమె అభిప్రాయాలు ఆధునికతతో కూడుకున్నవి. ఆమె జీవితంలో వచ్చే పురుషులు, ప్రేమలు, విరహాలు, తాను ఎంచుకునే మార్గం... ఇవన్నీ ఆమెను 'స్వతంత్ర మహిళ'గా పాఠకుడికి పరిచయం చేస్తాయి. చలం ఈ నవల ద్వారా 'పురుషాధిక్యత', 'సాంప్రదాయ నైతికత' మీద తీవ్రమైన విమర్శ చేస్తాడు. నవలలో హేమలత తన ఆత్మను అన్వేషిస్తూ, తన శరీరం తనది మాత్రమేనని స్పష్టం చేస్తూ, సాంఘిక నిర్బంధాలను తిరస్కరిస్తూ ముందుకెళ్తుంది. ఇది తన అంతర్గత భావాలకి నిష్కర్షను వెతుక్కుంటూ సాగిన ఒక మానసిక యాత్ర. స్వేచ్ఛ కోసం పయనించే హేమలత, చలం సాహిత్యంలో అత్యంత సంక్లిష్టమైన, విప్లవాత్మకంగా చిత్రితమైన పాత్ర. ఆమె వ్యక్తిత్వం సంప్రదాయ తెలంగాణాలో ఒక అంగీకార శబ్దంగా మారుతుంది. అదే ఆమె తిరుగుబాటు. పురుషాధీన వ్యవస్థలో గౌరవనీయంగా ఉండాలన్న భరించలేని నిబంధనలతో ఆమె పోరాడుతుంది. అవమానానికి గురికాకుండానే 'స్వేచ్ఛ' సాధించాలన్న ఆమె పోరాటం, స్త్రీల కోసం ఒక కొత్త ఆలోచనా మార్గాన్ని తెరుస్తుంది. వివాహ సంబంధాలను తులనాత్మకంగా చూడటం, సంసార బంధాన్ని అనుభవాత్మకంగా విశ్లేషించడం వంటి అంశాలు ఆమెను ఒక విప్లవ చిహ్నంగా నిలుపుతాయి. హేమలత ప్రేమను భవోద్వేగంగా కాకుండా, అభివృద్ధి చెందిన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఒక ప్రక్రియగా చూస్తుంది. ఆమెకు శారీరక బంధం తప్పనిసరి కాదు... కానీ దానిని ఒక హక్కుగా చూస్తుంది. ఇది చలం కాలానికి ఎంత భిన్నమైన దృక్కోణమో, అంతే ప్రగతిశీలమైనదీ కూడా. అదే విధంగా శరత్ పాత్ర ద్వారా చలం పురుష మనోభావాలపై కూడా విమర్శను చేస్తాడు. శరత్ ఒక ఉదారవాది. హేమకు తన భావజాలం వల్ల దగ్గరవుతాడు. కానీ చివరికి అతను కూడా హేమను సంపూర్ణంగా అర్థం చేసుకోలేకపోతాడు. ఆమె స్వేచ్ఛకు పునర్నిర్వచన అవసరం అనిపించినప్పటికీ, ఆమె జీవితంలో శరత్ ఒక మానసిక పునరుజ్జీవనానికి ప్రేరణగా మారతాడు. ఇక్కడ చలం చూపించదలచుకున్న విషయం. సంస్కారవంతుడిగా కనిపించే పురుషుడు కూడా, స్త్రీ స్వేచ్ఛను పూర్తిగా అంగీకరించలేని స్థితిలో ఉంటాడన్న నగ్నసత్యాన్ని శరత్ పాత్రలో చూపిస్తాడు చలం. హేమకు కుటుంబ సభ్యులు, మిత్రులు, మతపరమైన ప్రతినిధులు తన వ్యక్తిత్వానికి ఎదురుగా ఉన్న గోడ ల్లా కనిపిస్తారు. వారు సంప్రదాయాల రక్షణ కోసం మాత్రమే పని చేస్తారు. ఈ పాత్రలు చలం వినియోగించిన సామాజిక రుగ్మతల ప్రతీకలుగా ఉండి, హేమ పరితపనలో అడ్డుపడే శక్తుల్లా పనిచేస్తాయి. ఈ నవలలో చలం తత్వశాస్త్రవేత్తలా, మానసిక శాస్త్రవేత్తలా, ఒక మానవతావాది భాషలో తన దృక్కోణాన్ని రుచిపరిచాడు. స్త్రీ స్వేచ్ఛ – శరీరపు మాదిరి కాదు, ఆత్మకు ఆధారంచలానికి స్త్రీ స్వేచ్ఛ అనేది కేవలం బయటకు వెళ్ళే హక్కు కాదు.. అది ఒక అంతర్గత మానసిక స్వేచ్ఛ అని ప్రవచిస్తాడు. ఈ స్వేచ్ఛ కోసమే హేమ తన కుటుంబాన్ని, భర్తను, సంప్రదాయాల్ని కూడా త్యాగం చేస్తుంది. వివాహ వ్యవస్థపై విమర్శచలం ఎంతో ధైర్యంగా... అప్పటివరకు ఎవ్వరూ మాట్లాడని విధంగా.. విమర్శించాడు. వివాహాన్ని ఒక బంధనంగా చిత్రించాడు. మైదానంలో హేమ తన భర్తతో బతకలేకపోవడం వల్ల తప్పు అనిపించదు. బదులుగా, బంధానికి అర్హత లేని సంబంధాన్ని కొనసాగించడమే పాపం అని చెబుతుంది. 'పవిత్రత'కు చలం ఇచ్చిన నిర్వచనం ఇది. మైదానంలో హేమ చేసిన ఎన్నో నిర్ణయాలు సంప్రదాయ నైతికతను విస్మరించినవైనా, చలానికి అవే నిజమైన మానవతా విలువల ఆవిష్కరణలు. సూక్ష్మంగా చూస్తే చలం రచనలపై సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఫ్రాయిడ్ చెప్పిన 'అచేతన వాంఛలు', 'లైబిడో', 'ఇడ్పస్ కాంప్లెక్స్' వంటి భావనల వలన వ్యక్తిత్వ నిర్మాణం ఎలా జరుగుతుందో మైదానంలో కనిపిస్తాయి. హేమలో ఎదురయ్యే అంతర్గత సంఘర్షణలు, ఆమె భయాలు, ఆమె తల్లిదండ్రుల నుంచి వచ్చిన వాస్తవాలు.. ఇవన్నీ ఒక ఫ్రాయిడియన్ మనోబోధనకు దగ్గరగా ఉం టాయి. మైదానం 1920–30ల మధ్యకాలంలో వెలువడినప్పటికీ, అందులో ప్రతిపాదించబడిన భావాలు నేటికీ అత్యంత ప్రాసంగికంగా ఉన్నాయి. అప్పటి భారతీయ సమాజం వివాహ సంబంధాల విషయంలో సంప్రదాయ నైతికతను గట్టిగా పాటించేది. చలం ఆ విలువల్ని ప్రశ్నించడమే కాక, స్త్రీ స్వాతంత్ర్యాన్ని సమర్థిస్తూ నవల రూపంలో ఒక ఉద్యమం చేశాడు . ఈ నవల చదివిన చాలామంది మధ్యతరగతి యువతులు తమ జీవితాలపై విమర్శాత్మక దృష్టి పడేలా ప్రేరణ పొందారు. మైదానం ఒక్క నవల కాదు.. ఒక మార్గదర్శక గ్రంథం. కుటుంబ వ్యవస్థ, శీలతత్వం, బంధాలకు కొత్త అర్థాలు సూచించింది. ఈ నవలపై విమర్శలు, ప్రశంసలు రెండూ ఒకే తీరు గా వచ్చాయి. హేమ శారీరక స్వేచ్ఛ గురించి మాట్లాడటం, వివాహేతర ప్రేమలపై స్పందనలు చలాన్ని 'అశ్లీల రచయిత'గా ముద్ర వేయించాయి. కానీ ఈ విమర్శలు రచనల అంతర్లీన తాత్వికతను గుర్తించకపోవటమే. కొం తమంది విమర్శకులు చలాన్ని నైతిక సంస్కర్తగా, సాహిత్య సామాజికవేత్తగా పొగిడారు. వారి దృష్టిలో మైదానం ఒక చైతన్యాన్ని కలిగించే గ్రంథంగా నిలిచింది. తప్పక చదవాల్సిన పుస్తకాల జాబితాలో ముందువరుసలో నిలుస్తుంది.

**పుస్తకం పేరు: మైదానం**

రచన: చలం

ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్
12-1-493/VA, గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
జిఎస్ఐ పోస్ట్, హైదరాబాద్: 040–29884453/ 54.

# విప్లవ గొంతుక నజ్రుల్ ఇస్లాం




బంగ్లాదేశ్ జాతీయ కవి ఖాజీ నజ్రుల్ ఇస్లాంను 'విప్లవ కవి'గా అభిమానులు పేర్కొంటే, 'విరోధి కవి' అంటూ నాటి బ్రిటిష్ ప్రభుత్వం విమర్శించింది. సాధారణ జీవితాన్ని ప్రారంభించి, బహుముఖ ప్రజ్ఞ కనబరచిన నజ్రుల్ బెంగాలీ విప్లవ రచయితలో అగ్రగణ్యుడు. 1899, మే 25న జన్మించిన నజ్రుల్ కవిత్వం భారతస్వాతంత్ర్య సంగ్రామ కాలంలో ప్రకంపనలు సృష్టించింది. కవిత్వం, సంగీతం, రాజకీయం తదితర రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నజ్రుల్ నిరుపేద ముస్లిం కుటుంబంలో జన్మించాడు. మతపరమైన విద్యను అభ్యసించాడు. స్థానిక మసీదులో మౌజన్‌గా పనిచేశాడు. నాటకం, సాహిత్యం, థియేటర్ కళలు నేర్చుకున్నాడు. కవిత్వం అతనికి సహజంగా అబ్బింది. బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో కొనసాగిన అతను ఆ తర్వాత కలకత్తాలో జర్నలిస్టుగా పనిచేశాడు. బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా తన గళాన్ని విప్పాడు. వలస పాలనకు వ్యతిరేకంగా కలాన్ని ఝుళిపించాడు. తన 'భంగార్ గాన్' (ప్రళయ గానం)తో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వాన్ని గడగడలాడించాడు. తన ప్రచురణ 'ధూమకేతు' ద్వారా స్వదేశీ సంగ్రామాన్ని ఉత్తేజపరచాడు. అనారోగ్యం, మతిమరుపుతో బాధ పడుతూ బంగ్లాదేశ్లో 1976 ఆగస్టు 29లో కన్నుమూశాడు. నజ్రుల్ తన 21వ సంవత్సరం నిండకుండానే 'బంధన్ హారా' అనే నవలను ప్రచురించి, వంగదేశంలో పేరు ప్రతిష్ఠలు ఆర్జించారు. ఆ తరువాత పుంఖాను పుంఖాలుగా వ్యాసాలు, గేయాలు రాశాడు. దేశభక్తి కవిగా కూడా కీర్తిప్రతిష్ఠలు ఆర్జించాడు. నజ్రుల్ దేశభక్తి గేయాలే కాక, గజల్ అనువాదాలు, బిరహ బిదుర, మర్మి మొదలైన ప్రశస్తమైన రచనలు చేసినప్పటికీ 'అగ్నివీణ' కవితా సంకలనం చెప్పుకోదగ్గది. ఇందులో బిద్రోహి, షాత్ ఇల్ అరాబ్, ప్రళయోల్లాస్, మొదలగు గేయాలు ప్రాముఖ్యమైనవి. ఇందులోని బిద్రోహి భారతదేశంలోని యువకవుల్నందర్నీ ఆకర్షించి ఉగ్రూత ఊగించింది. ఈ భావ విప్లవ శంఖారావం మొదట వంగదేశంలోనే మారుమోగిన అచిరకాలంలోనే ఇంగ్లీషులోనికి అనువదించటం వలన భారత సాహితీవేత్తలలో సంచలనాన్ని కలిగించింది. అభ్యుదయ కవితా సిద్ధాంతానికి పట్టుకొమ్మవంటి ప్రజా కవిత్వం, ప్రగతిశీలక కవిత్వం, విప్లవకవిత్వం నజ్రుల్ కలం నుంచి జాలువారాయి. తన భావాలను ప్రచారంచేయడానికి నజ్రుల్ 1922లో ధూమకేతు అనే పత్రిను ఈమహాకవి స్వయంగా స్థాపించాడు. ఈ పత్రిక ద్వారా నజ్రుల్ హృదయం చైతన్యవంతమైన అక్షరరూపం ధరించి, దిగంతాలలో నవ్యశంఖారావాన్ని వినిపించింది. అయితే కవిగా జీవితాన్నారంభించిన నజ్రుల్‌పై రాజకీయపార్టీ ముద్ర పడటం వలన పరిస్థితులలో మార్పు వచ్చింది. 1925 డిసెంబరు 25న కమ్యూనిష్టు భావాలు కలిగిన రాజకీయ నాయకులు లేబర్ స్వరాజ్ పార్టీని స్థాపించి తమ భావాలను ప్రచారం చేయటానికి లాంగల్ అనే పత్రికను స్థాపించి నజ్రుల్‌ని సంపాదకునిగా నియమించారు. ఈ పత్రిక ద్వారా సామాన్య ప్రజల సమస్యలను వస్తువుగా స్వీకరించి అనేక గేయాలను ప్రకటించాడు. ప్రజాహితాన్ని కోరి, ప్రజాకవిగా వెలిగిన నజ్రుల్ రచనల ప్రభావం బెంగాలీ సాహిత్యంలో ఇప్పటికీ కనిపిస్తునే ఉంది.

## జలం



సకల జీవులకు ప్రాణం
మానవాళికి వరం
అదే..'జలం'
ప్రతి నీటి చుక్క ఒక అమృత
బిందువు
చరా చర సృష్టికి జీవన హేతువు
జలం అంతమవుతాయి జనమే
కాదు
పుడమే ఎడారవుతుంది
విశాల విశ్వంలో నిర్జీవ గ్రహంలా
ధరణి మిగిలిపోతుంది
బోరు బావులతో
పాతాళ గంగను తోడేస్తున్నాం
కాలుష్యంతో జీవనదుల్ని
కాలకూట విషంగా మలుస్తున్నాం
ఓ మానవా...!?
ఇకనైనా గ్రహిద్దాం
జలాన్ని కాపాడుకుందాం
భావితరాల్ని బతికించుకుందాం

**శ్రీనివాస్ కాలె**
**9059450418**
srvskl007@gmail.com

## ఈ వారం కవితలు

## అక్షర నివాళి



కన్నుల నిండా రౌద్రం
దేహం నిండా రుధిరం
అపర వీరాభిమన్యుడా!
అగ్ని వీరుడా! మురళి నాయకా!
నీవో సమరం నీవో అమరం

ఎర్రని పువ్వు పూచి
అమ్మ పాదాలనంటి
పరిమళిస్తున్న నీకీర్తికి
జాతిగర్విస్తూ నివాళినిస్తోంది..
బిడ్డా నీవెక్కడ కనిపిస్తావని
నీ కుటుంబం బోరున
విలపిస్తుంది..

కాలవాహినిలో కలిసిన
నీ త్యాగం వృధా పోదు
జనవాహినిలో పల్లవించే
దేశభక్తి ఇంధనం

యుగాలుగా యుద్ధాలు
తీరని శోకాలు
చంపడం చావడం

ఎవరివో ఈపాపాలు..!!
ఇవేమీ పట్టని నీవు
పేగుబంధం జాతిరుణం
తీర్చుకున్నానని,
పావులా జీవితానికే
జాతి జెండా కప్పుకొని
విశ్రాంతిగా...

ఉదయించే కిరణమా!
నిస్వార్థపు చిరునామా!
నీ చరితం చరితార్థం
నీ త్యాగం స్మరణీయం

**గడ్డం సులోచన**
**7702891559**

## మాతృత్వ యాచన

నాలుగు ఇండ్లలో యాచించి తెచ్చాను నేను,
నా మనసు చిన్నబోని భావన ఇది.
నలుగురు చిన్నారుల ఆకలి తీర్చే తృప్తి,
నా కన్నుల్లో సరికొత్త వెలుగులు పూసెను.

చిన్న చిరునవ్వులే నా సంపదగా,
ఆకలి కన్నీళ్లను తుడిచే బలమై.
నా గుండెలో దాచిన మాతృత్వ బంధం,
జీవన యాత్రకు నిత్యం తోడై.

పసిగుండెల ఆనందం నా జీవన గీతం,
పంచుకునే ప్రేమలో నిండిన హృదయం.



చిన్ని కలల సౌరభం నా ఊపిరిగా,
నా యాచన జీవన ధర్మమై నిలిచెను.

**రాము కోలా**
**దెందుకూరు, ఖమ్మం**
**9849001201**

## నీడ మరో వెలుగుకై. !

కాలం కాలమంటారు
కాలమునే కలగంటారు
కాలమన్నది నీడ లాంటిది
కాలు కదపకున్నా కదిలిపోతది!

నీడలో నీడ గూడు కట్టి
నిత్యమూ మురిసి పోతుంది
నీడలో నీడ మునిగిపోతే
నీడ పైనే నింద పడుతుంది!

నింద లేక బొంద తెగదని
నీడే నింద మోస్తది
నీటిలో పడిన నీడ
నిజముగా ఒక పట్టాన తేలునా!

కాలకొమ్మకు ఊయలూగి
కాయ పండై రాలిపోతే
కాలమే కనికరంలేక రాల్చేసిందని
కాయ పిందెలు ఊగిపోతవి !



నీడను వెలుగే పొదిగిందని
వెలుగుంటేనే నీడుంటుందని
వెలుగు జాడ వెతుక్కుంటూ
నీడ సాగుతుంది మరో వెలుగుకై!

**పట్లొళ్ళ బక్కారెడ్డి**
**9705315250**



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఉత్తరప్రదేశ్‌లో ఆవుల స్మగ్లర్ల ఎన్‌కౌంటర్
### ఒకరు మృతి, ఇద్దరు అరెస్టు



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఆవుల స్మగ్లర్ మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారని అధికారులు ఆదివారం తెలిపారు. శని, ఆదివారం మధ్య రాత్రి ఖుజ్జీ మలుపు వద్ద తనిఖీలు చేస్తుండగా ముగ్గురు ఆవుల స్మగ్లర్లు, వారి సహచరులు ఒక పోలీసు హెడ్ కానిస్టేబుల్‌ను తమ పికప్ వ్యాన్‌తో ఢీకొట్టి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. హెడ్ కానిస్టేబుల్ గాయాలతో మరణించాడు. మే 14–మే 15 తేదీల మధ్య రాత్రి, ఆవుల స్మగ్లర్లు జౌన్‌పూర్ జిల్లాలోని జలాల్‌పూర్ స్టేషన్ పరిధిలోని పరౌగంజ్ పోలీస్ అవుట్ పోస్ట్ ఇన్‌ఛార్జ్ ప్రతిమ సింగ్, ఇతర పోలీసు సిబ్బందిని చంపాలనే ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వకంగా వారి వాహనంతో ఢీకొట్టారు. ప్రతిమ సింగ్ తీవ్రంగా గాయపడి వారణాసిలోని ట్రామా సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడని ఉత్తరప్రదేశ్ డిజిపి ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మూడు యూరప్ దేశాలలో ఎన్నికలు
### రుమేనియా,పోలెండ్,పోర్చుగల్‌లో పోలింగ్ పూర్తి



**బుఖారెస్ట్ :** రుమేనియా, పోలెండ్, పోర్చుగల్...మూడు యూరప్ దేశాలలో ఆదివారంనాడు పోలింగ్ ప్రక్రియ జరిగింది. రుమేనియా, పోలెండ్‌లలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. పోర్చుగల్‌లో అత్యున్నత చట్టసభకు ఎన్నికలు జరిగాయి. రుమేనియాలో అధ్యక్షుణ్ణి ఎన్నుకునేందుకు రెండో విడత పోలింగ్ ఆదివారం పూర్తయింది. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకూ పోలింగ్ బూత్‌లను రుమేనియాలో తెరిచే ఉంచారు. దేశం వెలుపల నివస్తున్న దాదాపు 7.50 లక్షలమంది రుమేనియా ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు తెరిచారు. శుక్రవారం నుండి ఈ పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతున్నది.

యూనియన్ ఫర్ రుమేనియా కూటమి (ఎయుఆర్) వ్యవస్థాపక అధ్యక్షుడు, పచ్చిమితవాద నాయకుడు జార్జ్ సిమియన్, యూరప్ అనుకూల నాయకుడు, మధ్యేవాద రాజకీయ నాయకుడు, బుఖారెస్ట్ మేయర్ నిక్యుసర్ డాన్ మధ్య ప్రధానంగా పోటీ నెలకుంది. ఈ రన్నాఫ్ ఎన్నికల్లో విజేత ఎవరో తేలిపోతుంది. ప్రస్తుతం అందరికంటే ముందంజలో ఉన్న, మొదటి విడత ఎన్నికల్లో గెలిచిన జార్జి సిమియన్ పొరుగున ఉన్న ఉక్రేన్ దేశానికి యుద్ధసహాయం పంపకూడదని గట్టిగా వాదిస్తూ ఉండటం యూరప్ దేశాలకు నచ్చడంలేదు. ఉక్రేన్,హంగరీ, సెర్బియా, బల్గేరియా, మోల్డోవా దేశాలన్నీ రుమేనియాకు సరిహద్దు దేశాలుగా ఉన్నాయి. జార్జి సిమియన్ ఉక్రేన్‌కు ఆయుధ సహాయం అందకూడదని రష్యాకు అనుకూలంగా వాదిస్తుండగా, ఆయన ప్రత్యర్థి నిక్యుసర్ మాత్రం నాటో,యూరప్ దేశాలకు మద్దతు ఇస్తున్నారు. దేశంలో అవినీతిని అంతం చేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

గత ఏడాది నవంబరులో రుమేనియా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి, రష్యా అనుకూల, నాటో వ్యతిరేక అభ్యర్థి జార్జెస్క్యూ ఆశ్చర్యకరంగా మొదటి రౌండులో 23 శాతం ఓట్లు సంపాదించుకుని విజేతగా నిలవడంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రుమేనియా ఉన్నతన్యాయస్థానం ఈ ఎన్నిక ఫలితాన్ని రద్దుచేసి, ఆయన తదుపరి ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మొదటి విడత తర్వాత రన్నాఫ్ ఎన్నికలు జరుగుతున్నాయి. దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు, జీవన వ్యయాలు కూడా పెరిగి, ఆదాయాలు క్షీణించడం ప్రజల ప్రధాన సమస్యగా ఉంది.

సెంట్రల్ యూరప్ దేశం పోలెండ్‌లో అధ్యక్ష ఎన్నికలకు మొదటి రౌండ్ పోలింగ్ జరిగింది. ఏడేళ్ళుగా వార్సా నగర మేయర్‌గా పనిచేస్తున్న రాఫెల్ ట్రజస్కోవ్‌స్కీ అధికార సివిక్ ఫ్లాట్‌ఫామ్ తరపున అధ్యక్ష ఎన్నికలకు పోటీ చేశారు. ప్రధానమంత్రి డోనాల్డ్‌టస్క్ ప్రభుత్వం సంస్కరణలను అమలు చేసేందుకు ఎంతో ఆత్రంగా ఉంది. ఆయన పార్టీ అభ్యర్థి ట్రజస్కోవ్‌స్కీ గెలుస్తారా? లేదా? అని ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ ఉత్కంఠతో ఉన్నారు. ప్రజలముందు నిలబడి ఫలితాలకోసం ఎదురుచూస్తున్నారు. 2023 డిసెంబరులో టస్క్ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. చరిత్రకారుడు, యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడుగా పనిచేసిన టస్క్ ఇంతకుముందు 2007 నుండి 2014 వరకూ ఆయన ప్రధానమంత్రిగా పనిచేశారు.

ఇక స్పెయిన్ సరిహద్దుల్లో ఉన్న యూరప్ దేశం పోర్చుగల్‌లో శనివారంనాడు అత్యున్నత చట్టసభకు 230 మంది సభ్యులను ఎన్నుకునేందుకు పోలింగ్ జరిగింది. సోషల్ డెమొక్రటిక్‌పార్టీకి చెందిన కూటమి నాయకుడు, ప్రస్తుత ప్రధానమంత్రి లూయిస్ మోంటెనెగ్రో కుటుంబం ఆరోపణలు ఎదుర్కోవడంతో దేశంలో మెరుపు ఎన్నికలు జరుగుతున్నాయి. దేశంలో అస్థిరత్వం తాండవిస్తున్నది. గడచిన మూడు సంవత్సరాలలో ఇప్పటికే రెండుసార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. పోలెండ్‌లో తీవ్రమైన ధరల పెరుగుదల, ఇళ్ళ సమస్య, అక్రమ వలస ప్రజల సమస్యలు స్థానికులను పట్టిపీడిస్తున్నాయి. అస్థిర రాజకీయాలవల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదు. ఈసారి కూడా దేశంలో మైనారిటీ ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి కూడా కూటమి ప్రభుత్వమే ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ ఏడాది మార్చినెలలో పార్లమెంటులో మోంటెనెగ్రో కూటమి ప్రభుత్వం మెజారిటీ కోల్పోయింది.

## ప్రతినిధుల బృందాలు
# ఏం ప్రచారం చేస్తాయ్
### ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం వహిస్తే ఎలా? : సిపిఐ



**తిరువనంతపురం :** ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేసేందుకు విదేశాలకు ప్రతినిధుల బృందాలను పంపడం స్వాగతించదగిన చర్య అని సిపిఐ కేరళ కార్యదర్శి బినోయ్ విశ్వం అన్నారు. భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగా ఉన్నారని, మరి ఈ సమయంలో ప్రతినిధుల బృందాలు విదేశాలకు వెళ్లి ఏం ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. కాల్పుల విరమణలో అమెరికా పాత్ర, ట్రంప్ పదే పదే చేస్తున్న వ్యాఖ్యలను ప్రధాని మోదీ ఖండిస్తున్న ఇప్పటి వరకు వార్తలే రాలేదన్నారు. ఈ మేరకు బినోయ విశ్వం ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ అంశంపై మోడీ నిరంతర మౌనం 'మన దౌత్యం బలాన్ని బలహీనపరుస్తుంది' అని ఆయన అన్నారు. ఈ వారం ప్రారంభంలో ఇటీవలి భారత్–పాకిస్థాన్ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సరైనవేనా అని కేంద్ర ప్రభుత్వం ఇంకా స్పష్టం చేయలేదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ చెప్పినప్పుడు ఇదే విధమైన వైఖరిని తీసుకున్నారు. ఈ విషయంలో మూడవ పక్ష జోక్యం భారత్ తన సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరిస్తుందనే దీర్ఘకాలిక వైఖరికి విరుద్ధంగా ఉంటుందని గోవిందన్ అన్నారు.

**శశిథరూర్‌పై విమర్శలు**

ఆపరేషన్ సిందూర్ తర్వాత బహుళ పార్టీల ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించడానికి కేంద్రం శశి థరూర్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సూచించన వారిని కాకుండా థరూర్‌ను ఎంపిక చేయడంపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, సిపిఐ కేరళ యూనిట్ ఆదివారం కాంగ్రెస్ ఎంపిపై విమర్శలు గుప్పించింది. ఆయన కాంగ్రెస్‌లో 'స్లీపింగ్ సెల్స్'లో భాగం కావాలని చూస్తున్నారని ఆరోపించింది. కాంగ్రెస్‌లో బిజెపి స్లీపింగ్ సెల్స్ గురించి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన అంత చిన్న విషయం కాదని, ఎందుకంటే థరూర్ స్లీపింగ్ సెల్స్‌లో స్థానం కోసం చూస్తున్నారన్నారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని పార్టీ లాభాల కోసం ఉపయోగించుకుంటున్నారని బిజెపినిపై మండిపడ్డారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ వైఖరిని వివరించడానికి విదేశాలలో బహుళ పార్టీల ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించాలని కేంద్రం చేసిన ఆహ్వానాన్ని థరూర్ అంగీకరించిన నేపథ్యంలో బినోయ్ విశ్వం ఈ వ్యాఖ్యలు చేశారు.

## తరతరాలు గుర్తించుకునేలా పాక్‌కు
# గుణపాఠం నేర్పాలని ఉంది
### 'ఆపరేషన్ సిందూర్' వీడియోను షేర్ చేసిన భారత సైన్యం



**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులు చేసిన విష యం తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే ప లు వీడియోలు షేర్ చేసిన భారత సైన్యం.. తా జాగా మరో వీడియోను సోషల్ మీడియాలో పం చుకుంది. వీడియోలో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేయడానికి భారత సై న్యం ఎలా ప్రణాళికలు రచించింది, సైనికులకు ఏ విధంగా శిక్షణనిచ్చి.. దాడులను అమలు చేసిందనే విషయాన్ని ప్లాన్డ్.. ట్రెయిన్డ్.. ఎగ్జిక్యూటెడ్ కోట్‌తో ఆర్మీ వెస్ట్రన్ కమాండ్ అధికారులు పంచుకున్నారు. పహల్గామ్ ఉగ్ర దాడితో దేశ ప్రజలలో ఆక్రోశం లావాలా పొంగింది. 'ఈసారి పాక్‌కు తరతరాలు గుర్తించుకునేలా గుణపాఠం నేర్పాలనే ఒకేఒక ఆలోచన సైనికుల మనసులో ఉంది. ఇది ప్రతీకార చర్య కాదు. బాధిత కుటుంబాలకు సైన్యం చేసిన న్యాయం. ఉగ్రవాదులను పోషిస్తున్న పాక్‌కు తగిన గుణపాఠం' అని వీడియోలో సైనికులు పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై మే 7న దాడులు చేసింది. ఆ తర్వాత మే 9 అర్ధరాత్రి, 10వ తేదీన పాకిస్థాన్‌లోని కీలక వాయుసేన స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశామని భారత్ ప్రకటించింది. పూర్తి స్వదేశీ ఆయుధాలతో దాడి చేసి 11 వాయుసేన స్థావరాలను దెబ్బతీసినట్లు తెలిపింది.

# ముగింపు తేదీ లేదు
### కాల్పుల విరమణ అవగాహనకు గడువుపై సైన్యం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ :** భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల అనంతరం కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుదేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. ఆదివారంతో భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ ముగుస్తున్నట్లు వస్తున్న వార్తలను రక్షణ శాఖ వర్గాలు ఖండించాయి. కాల్పుల విరమణ అవగాహనకు ముగింపు తేదీ లేదని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ నెల 10న ప్రకటించిన కాల్పుల విరమణ అవగాహనే కొనసాగుతోందని స్పష్టం చేశాయి. ఆరోజు జరిగిన డిజిఎంఒ చర్చల్లో నిర్ణయాలే కొనసాగుతాయని పేర్కొన్నాయి. 10వ తేదీ డిజిఎంఒ చర్చల్లో నిర్ణయానికి కాలపరిమితి లేదని వివరించాయి. ఆదివారం ఎలాంటి డిజిఎంఒ స్థాయి చర్చలు లేవని తెలిపాయి. పహ ల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరయ్యింది. ఎదురు దాడులు చేసేందుకు దాయాది దేశం యత్నించినప్పటికీ.. భారత బలగాల దెబ్బకు తోకముడిచింది. చివరకు ఉద్రిక్తతలు తగ్గించాలని పాక్ కోరడంతో అందుకు భారత్ అంగీకరించగా.. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. వీటికి సంబంధించి మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒ) స్థాయిలో చేసుకున్న తాత్కాలిక కాల్పుల విరమణ అవగాహనను కొనసాగించేందుకు మొగ్గు చూపినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# సరిహద్దు ప్రాంతాల్లో సైన్యం స్పెషల్ ఆపరేషన్
### పేలని బాంబులు, ఆర్టిలరీ నిర్వీర్యం

**శ్రీనగర్ :** పాకిస్థాన్‌తో సైనిక ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో సైన్యం సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోంది. స్థానికుల భద్రతకు ప్రమాదకరంగా మారిన పేలని బాంబులు, ఆర్టిలరీ షెల్స్‌ను, గ్రెనేడ్లను నిర్వీర్యం చేస్తోంది. పహల్గామ్‌లో 26మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈనెల 7న సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపింది. ఆ తర్వాత పాక్ రేంజర్లు నియంత్రణ రేఖతోపాటు, అంతర్జాతీయ సరిహద్దు వెంట పెద్దఎత్తున షెల్లింగ్‌కు పాల్పడ్డారు. జనావాసాలపై పెద్దఎత్తున దాడులకు పాల్పడ్డారు. వాటిని సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. అయితే పాకిస్థాన్ రేంజర్లు జరిపిన దాడుల్లో కొన్ని ఆర్టిలరీ షెల్స్, గ్రెనేడ్లు, బాంబులు పేలలేదు. వాటిలో కొన్ని పంట పొలాల్లో పడ్డాయి. అవి స్థానికుల భద్రతకు ప్రమాదకరం గా మారాయి. దీంతో అంతర్జాతీ య సరిహద్దు వెంట ఉన్న అఖ్నూర్ సెక్టార్‌లో సైన్యం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. పేలని బాంబులు, ఆర్టిలరీ షెల్స్, గ్రెనేడ్లను నిర్వీర్యం చేస్తోంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మొత్తం 16 షెల్స్‌ను సైన్యం నిర్వీర్యం చేసింది. 'అఖ్నూర్‌లో పెద్దఎత్తున బాంబు దాడులు జరిగాయి. షెల్స్ ఇళ్ల ముందూ, వెనుకా పడ్డాయి. కొన్ని పొలాల్లో పడ్డాయి. పేలనివి అలాగే ఉండిపోయాయి. వాటిని నిర్వీర్యం చేసేందుకు జ మ్మూ నుంచి సైన్యం వచ్చింది. అఖ్నూర్‌కు ఓ బృందం వచ్చింది. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు పొలాలకు వెళ్లిన సైన్యం వాటిని నిర్వీ ర్యం చేస్తోంది' అని జమ్ము స్థానికుడు అఖ్నూర్ చెప్పారు. 'పాకిస్థాన్ వైపు నుంచి పెద్దఎత్తున కా ల్పులు జరిగాయి. పెద్దపెద్ద షెల్స్ ప డ్డాయి. వా టిలో కొ న్ని పేలలేదు. జమ్ము నుంచి సైనిక బృందం వచ్చింది. పేలని బాంబులను ని ర్వీ ర్యం చేస్తున్నా రు. ఇప్పటి వరకు పది బాంబుల ను నిర్వీర్యం చేశారు' అని అన్నారు. తమ భ ద్రతకు ప్రమాదకరంగా మారిన షెల్స్‌ను నిర్వీ ర్యం చేసిన సైన్యానికి అఖ్నూర్ ప్రజలు కృతజ్ఞత లు తెలిపారు. ఇప్పుడు తాము నిశ్చింతగా ఉం డొచ్చ ని సంతోషం వ్యక్తం చేశారు. లేకుంటే ఎక్కడ, ఎ ప్పుడు ఏ బాంబు పేలుతుందో అనే భ యంతో రోజులు గడపాల్సి వచ్చేదని స్థానికులు తెలిపారు.

# రాష్ట్రపతి సూచనను వ్యతిరేకించాలి:స్టాలిన్



**చెన్నై:** బిల్లులకు సంబంధించి రాష్ట్రపతి, గవర్నర్ గడువులపై సుప్రీం కోర్టుకు రాష్ట్రపతి సూచించడాన్ని వ్యతిరేకించాలని పశ్చిమ బెంగాల్ సహా 8 రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కోరారు. సమన్వయంతో కూడిన చట్టపరమైన వ్యూహం కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఒక అంశంలోని ప్రశ్న ఇప్పటికే కోర్టు అధికారిక ప్రకటన ద్వారా నిర్ణయించబడినప్పుడు సుప్రీంకోర్టు సలహా అధికార పరిధిని ఉపయోగించలేమని అందరికీ తెలిసిందేనన్నారు. అయినప్పటికీ బిజెపి ప్రభుత్వం సూచన కోరుతూ ముందుకు వెళ్తుందని, ఇది వారి దుష్ట ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేస్తుందని ఆరోపించారు. సుప్రీంకోర్టును రాష్ట్రపతి కోరిన ఈ సూచనను వ్యతిరేకించాలని బిజెపియేతర పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను స్టాలన్ అభ్యర్థించారు. ఈ మేరకు ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు. 'మనం కోర్టు ముందు సమన్వయంతో కూడిన చట్టపరమైన వ్యూహాన్ని రూపొందించాలి. రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించడానికి, రక్షించడానికి ఐక్య ఫ్రంట్‌ను ప్రదర్శించాలి. ఈ కీలకమైన అంశంలో మీ తక్షణ, వ్యక్తిగత జోక్యం కోసం ఎదురు చూస్తున్నాను' అని స్టాలిన్ లేఖలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కేరళ, జార్ఖండ్, పంజాబ్, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రులకు స్టాలిన్ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు ఈనెల మే 13న రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము14 ప్రశ్నలు సంధించారని తమిళనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సూచన ఏ రాష్ట్రాన్ని లేదా తీర్పును ప్రత్యేకంగా ప్రస్తావించనప్పటికీ, తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చట్టం, రాజ్యాంగ వివరణపై కనుగొన్న విషయాలను ప్రశ్నించడమే దీని ఉద్దేశ్యం. ఈ చారిత్రాత్మక తీర్పు తమిళనాడుకు మాత్రమే కాదు, అన్ని రాష్ట్రాలకు కూడా వర్తిస్తుంది. ఎందుకంటే ఇది సమాఖ్య నిర్మాణం, రాష్ట్రాలు–కేంద్రాల మధ్య అధికారాల పంపిణీని సమర్థిస్తుంది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పనితీరును అడ్డుకోవడానికి గవర్నర్‌లను ఉపయోగించుకుంది. బిల్లులకు ఆమోదం తెలపడంలో వారు విపరీతంగా జాప్యం చేస్తున్నారు. చెల్లుబాటు అయ్యే రాజ్యాంగ లేదా చట్టపరమైన కారణాలు లేకుండా ఆమోదం తెలపకుండా అడ్డుకుంటున్నారు, సాధారణ ఫైళ్లు, సంతకం కోసం పంపిన ప్రభుత్వ ఉత్తర్వులను తిరస్కరిస్తున్నారు. ముఖ్యమైన పదవుల నియామకాలలో జోక్యం చేసుకుంటున్నారు. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా విద్యా సంస్థలను రాజకీయం చేయడానికి వారి పదవిని దుర్వినియోగం చేస్తున్నారు

# అమెరికాకు థరూర్ టీమ్ రష్యాకు కనిమొళి బృందం



**న్యూఢిల్లీ :** భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషించడమేగాక మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఎండగట్టేందుకు కేంద్రం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ ఏడు బృందాలకు ఒక్కో బృందానికి ఒక్కొక్కరు చొప్పున శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బిజెపి), బైజయంత్ పాండా (బిజెపి), సంజయ్‌కుమార్ ఝా (జెడియు), కనిమొళి (డిఎంకె), సుప్రియా సూలె (ఎన్‌సిపి (ఎస్‌పి)), శ్రీకాంత్ శిండే (శివసేన)లు నేతృత్వం వహిస్తున్నారు. దేశం తరపున జాతీయ ఏకాభిప్రాయాన్ని ప్రపంచానికి చాటడం కోసం ఐరాస భద్రతామండలిలోని దేశాలకు ఈ బృందాలు వెళ్లనున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని తెలియజేసింది. అదే విధంగా ఏయే బృందాలు ఏయే దేశాలకు వెళ్తాయనే జాబితాను కూడా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. శశిథరూర్ టీమ్ అమెరికా దేశాలకు, కనిమొళి టీమ్ రష్యా తదితర దేశాలకు వెళ్లనున్నాయి.

**ఏ టీమ్ ఎక్కడికంటే..**

**శశిథరూర్ టీమ్ :** అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియా
**కనిమొళి బృందం :** రష్యా, స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా
**రవిశంకర్ ప్రసాద్ టీమ్ :** యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్
**సుప్రియా సూలే టీమ్ :** ఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా
**బైజయంత్ పాండా టీమ్ :** సౌదీఅరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా
**సంజయ్‌కుమార్ ఝా టీమ్ :** ఇండోనేసియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్, సింగపూర్
**శ్రీకాంత్ శిండే టీమ్ :** యుఎఇ, లైబీరియా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్


## మహిళా ఆర్మీ ఆఫీసర్స్‌పై వ్యతిరేక వ్యాఖ్యలు
# అసోసియేట్ ప్రొఫెసర్ అరెస్ట్



**సోనీపట్ (హర్యానా) :** ఆపరేషన్ సిందూర్‌పై సోషయల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అశోకా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్ముదాబాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఇక్క డ పోలీసులు ఈ విషయాన్ని తెలియజేశా రు. బిజెపి యువ మోర్చా నాయకుడి ఫి ర్యాదుపై ఈ చర్య తీసుకున్నారు. అలీఖా న్ మహ్ముదాబాద్‌ను ఢిల్లీలో అరెస్ట్‌చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) రాయ్, అజీత్ సింగ్ ఫోన్ ద్వారా చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కొన్ని వ్యాఖ్యలు చేశాడన్న ఫిర్యాదు పై అలీఖాన్ మహ్ముదాబాద్‌ను అరెస్ట్ చేశామని ఆయన చెప్పారు. అశోకా యూ నివర్సిటీ ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆదివారం తెల్లవారుజామున మా యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్ముదాబాద్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారన్న విషయం మాకు తెలిసిందని, ఆ కేసుకు సంబంధించిన వివరాలను తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యామని యూనివర్సిటీ ప్రకటన తెలిపింది. ఈ విషయంలో విశ్వవిద్యాలయం పోలీసుల విచారణకు పూర్తి సహకారం అందించనున్నదని ప్రకటన వెల్లడించింది. హర్యానా స్టేట్ కమిషన్ ఫర్ విమెన్ ఆపరేషన్ సిందూర్‌పై అలీఖాన్ మహ్ముదాబాద్ చేసిన వ్యాఖ్యలపై ఒక నోటీస్ పంపించిన తర్వాత కొద్ది రోజులకు అరెస్ట్ చేశారు. మే 7న అశోకా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి అలీఖాన్ మహ్ముదాబాద్ చేసిన పబ్లిక్ ప్రకటనలను సుమోటో అభియోగం కింద కమిటీ స్వయంగా స్వీకరించిందని మే 12న జారీ చేసిన నోటీస్‌లో ప్రస్తావించింది. 'మేము ఈ దేశానికి కూతుళ్లు అయిన కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లకు సెల్యూట్ చేస్తున్నాం. కానీ పొలిటికల్ సైన్స్ బోధిస్తున్న ప్రొఫెసర్ అలాంటి పదాలు వారి మీద ఉపయోగించడం బాధాకరం. ఆయన ఆదివారం నాడు కమిషన్ ముందు స్వయంగా హాజరై కనీసం పశ్చాత్తాపం వ్యక్తం చేశారు' అని నేను భావిస్తున్నాను' అని కమిషన్ చైర్‌పర్సన్ రేణు భాటియా చెప్పారు. కల్నల్ ఖురేషీని ప్రశంసిస్తున్న మితవాద ప్రజలు మూకదాడుల బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేయాలని, ఆస్తులను ఏకపక్షంగా బుల్డోజ్ చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. 'కల్నల్ ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చేసిన మీడియా ప్రచారాలను అసిస్టెంట్ ప్రొఫెసర్ కళ్లపొరలకు సంబంధించిన దోషంగా అభివర్ణించారు. లేకుంటే అది కపటత్వం అయినా అయ్యుండాలి' అని ఆయన వ్యాఖ్యానించారు. భారత సాయుధ బలగాలలో ప్రొఫెనల్ ఆఫీసర్లు అయిన కల్నల్ ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను సైనికాధికారులుగా వారి పాత్రను దిగజార్చుకున్నారని యూనిఫామ్‌లలో ఉన్న మహిళలను అగౌరపరిచేలా మాట్లాడారు. వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ భారత్‌పాక్‌కు సంబంధించి మహ్ముదాబాద్ వ్యాఖ్యలను కల్నల్ ఖురేషీ, విదేశీ కార్యాదర్శి విక్రమ్ మిస్రీతో పాటు మీడియా ముందు ఆపరేషన్ సిందూర్ వివరాలను విపులీకరించారు. ఏప్రిల్ 22న కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా మే 7న భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. దీనికి ముందు అసోసియేట్ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్ముదాబాద్ మాట్లాడుతూ కమిషన్ తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నదని చెప్పారు. నేను చేసిన పోస్ట్‌లను మహిళా కమిషన్ తప్పుగా అర్థం చేసుకుందని ఆయన తన 'ఎక్స్'ఖాతాలో పోస్ట్ చేశారు.

### బిజెపి యువమోర్చా నేత ఫిర్యాదుపై పోలీసులు చర్య
### అతడిపై పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని అశోకా యూనివర్సిటీ ప్రకటన వెల్లడి

# కొత్త ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు
### 2029 నాటికల్లా 2 లక్షలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా వెల్లడి



**అహ్మదాబాద్ :** రిజిస్టర్డ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్) ఆర్థికంగా నష్టపోవడాన్ని నిరోధించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్నదని, ఒకవేళ అవి లిక్విడేషన్‌లోకి వెళ్లినట్లయితే వాటిని త్వరితగతిన పరిష్కరించడం కోసం వాటి స్థానంలో కొత్త పిఎసిఎస్‌ల నమోదుకు త్వరలో ఒక విధానాన్ని తీసుకురాబోతున్నామని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్‌షా వెల్లడించారు. అహ్మదాబాద్‌లో ఆదివారం గు జరాత్ రాష్ట్ర సహకార సమాఖ్య ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. 2029 సంవత్సరం నాటికల్లా నరేంద్రమోదీ ప్రభుత్వం రెండు లక్షల నూతన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను నెలకొల్పాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్నదని, రిజిస్టర్డ్ పిఎసిఎస్‌లు ఆర్థికంగా బలహీనపడకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నదని చెప్పారు. ఈ నూతన పిఎసిఎస్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 22 వేర్వేరు రకాలకు చెందిన వ్యాపారాలను అనుసంధానం చేస్తున్నదని వివరించారు. రానున్న రోజుల్లో ఏ ఒక్క సింగిల్ రిజిస్టర్డ్ పిఎసిఎస్ కూడా ఆర్థికంగా బలహీనపడేందుకు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నదని దీనిపై అమిత్‌షా బరోసా ఇచ్చారు. సహకార రంగంలో వృత్తాకార ఆర్థికవ్యవస్థను ప్రోత్సహించడంలో భాగంగా తయారీ సామాగ్రి ఉదాహరణకు ఐస్‌క్రీమ్ తయారీ, వెన్న, పన్నీర్, పాలను చల్లబర్చడం, కొవ్వును కొలిచేటప్పుడు వాడే తయారీ పరికరాలను సహకార యాజమాన్యంలోని సంస్థను కూడా చేర్చుకునే చొరవను తీసుకుంటున్నట్లు అమిత్‌షా చెప్పారు. పశువులు చనిపోయినప్పుడు వాటి కొమ్ములు, ఎముకలు, చర్మం, ఉపయోగించుకునేలా సహకార సంఘాలను ఏర్పాటుచేస్తామని అమిత్‌షా తెలిపారు.అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని అనుకుంటున్నామని అమిత్‌షా చెప్పారు. ఈ మొత్తం ప్రచార ం మూడు స్తంభాలపై ఆధారపడి ఉంటుందన్నారు. సహకారం సమాజంలోని ప్రధాన స్రవంతిలో ఒక భాగమని, సహకార ఉద్యమంతో ప్రామాణికతను తీసుకురావడం రెండవదని, సాంకేతికత ద్వారా మరింత ఎక్కువ మంది పౌరులను అనుసంధానించే పనిని వేగవంతం చేయడం మూడవదని, సహకార ఉద్యమంలో ఇవే కీలక అంశాలని మంత్రి అమిత్‌షా విపులీకరించారు. తన సహకార మంత్రిత్వ శాఖ దాదాపు 57 చొరవలను చేపట్టిందని, సహకార సంస్థల మధ్య సహకారం ఎంతో అవసరమని, ఇది గుజరాత్‌లో అమలుచేయబడిందని వివరించారు. సహకార రంగంలో రూ.11,000కోట్లకు డిపాజిట్లు పెరిగాయని అమిత్‌షా వెల్లడించారు.

# 17 మంది ఎంపిలు సన్సద్ రత్న అవార్డులకు ఎంపిక

**న్యూఢిల్లీ :** భర్తృహరి మహతాబ్, రవి కిషన్ సహా 17 మంది పార్లమెంటు సభ్యులు, రెండు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు 2025 సంసద్ రత్న అవార్డుకు ఎంపికయ్యాయి. ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ స్థాపించిన ఈ అవార్డులను పార్లమెంటుకు చేసిన కృషికి ఎంపిలకు అందిస్తారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సిబిసి) చైర్మన్ హన్స్‌రాజ్ అహిర్ అధ్యక్షతన జ్యూరీ కమిటీ అవార్డు గ్రహీతలను ఎంపిక చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అత్యుత్తమ, స్థిరమైన కృషి కోసం మహతాబ్, సుప్రియా సులే (ఎన్‌సిబి(ఎస్‌పి)), ఎన్.కె. ప్రేమచంద్రన్ (ఆర్ఎస్‌పి), శ్రీరంగ్ అప్ప బర్నే అవార్డులను అందుకుంటారు. ఈ నలుగురు పార్లమెంటు సభ్యులు 16వ, 17వ లోక్‌సభలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని, ప్రస్తుత పదవీకాలంలో కూడా అలాగే కొనసాగుతున్నారని ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇతర అవార్డు గ్రహీతల్లో స్మితా వాఘ్ (బిజెపి), అరవింద్ సావంత్ (శివసేన యుబిటి), నరేష్ గణపత్ మష్కే (శివసేన), వర్ష గైక్వాడ (కాంగ్రెస్), మేధా కులకర్ణి (బిజెపి), ప్రవీణ్ పటేల్ (బిజెపి), రవి కిషన్ (బిజెపి), నిషికాంత్ దూబే (బిజెపి), బిద్యుత్ బరన్ మహతో (బిజెపి), పిపి చౌదరి (బిజెపి), మదన్ రాథోడ్ (బిజెపి), సిఎన్ అన్నాదురై (డిఎంకె), దిలీప్ సైకియా (బిజెపి) ఉన్నారు. పార్లమెంటుకు సమర్పించిన నివేదికల ఆధారంగా వారి అసాధారణ పనితీరుకు ఆర్థిక, వ్యవసాయం రెండు శాఖాపరమైన స్టాండింగ్ కమిటీలను కూడా ఎంపిక చేశారు. ఆర్థిక స్టాండింగ్ కమిటీకి మహతాబ్ అధ్యక్షత వహిస్తుండగా, వ్యవసాయ స్టాండింగ్ కమిటీకి కాంగ్రెస్‌కు చెందిన చరణ్‌జిత్ సింగ్ చన్నీ అధ్యక్షత వహిస్తారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## పెరిగిన మద్యం ధరలు-నేడోరేపో ఉత్తర్వులు



ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం మద్యం దరలను పెంచబోతుంది. నేడోరేపో అధికారికంగా ఉత్తర్వులు వెల్లడవుతాయని విశ్వసనీయ సమాచారం. 140 ఎంఎల్ మద్యం బాటిల్‌పై రూ.10, 350 ఎంఎల్ మద్యంపై రూ.20, 750 ఎంఎల్ మద్యం బాటిల్‌పై రూ.40 చొప్పున పెంచబోతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మద్యంపై (విస్కీ, బ్రాండి) ధరలను పెంచలేదు. రెండు నెలల క్రితం బీరు కంపెనీలు ధర పెంచాలిని డిమాండ్ చేస్తూ సరఫరా నిలిపివేయడంతో కేవలం బీరు బాటిల్స్‌పైన రూ.30 చొప్పున పెంచారు. మద్యం బాటిల్స్ మాత్రం పెంచలేదు. ఏడాదికి ఎక్సైజ్ శాఖ రూ.36 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరపుతుంది. పెరిగిన మద్యం ధరలతో పోలిస్తే రానున్న ఏడాది కాలంలో ఎక్సైజ్ శాఖ రూ.40 వేల కోట్ల అమ్మకాలు జరిపే అవకాశాలు ఉన్నాయి.

# సేమ్ టూ సేమ్

### విదేశాల్లో పాక్ భారత్ వ్యతిరేక ప్రచారం

ఇస్లామాబాద్ : భారత్‌కు వ్యతిరేకంగా విదేశాల్లో ప్రచారం చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శనివారంనాడు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ భుట్టోతో టెలిఫోన్‌లో సంభాషించిన తర్వాత షెహబాజ్ షరీఫ్ అధికారిక కార్యాలయం నుండి ఈ ప్రకటన వెలువడింది. బిలావల్‌భుట్టో గతంలో విదేశాంగ మంత్రిగా పనిచేశారు. భారత్ నిర్ణయాలనే పాకిస్థాన్ తిరిగి అమలు చేస్తున్నది. వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో పాకిస్థాన్ కూడా అవే చర్యలను భారత్‌కు వ్యతిరేకంగా అమలు చేస్తోంది. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చెయ్యడానికి ఏడు అఖిలపక్ష బృందాలను పంపేందుకు నిర్ణయించినట్లు భారత్ ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే పాకిస్థాన్ కూడా అదే నిర్ణయాన్ని ప్రకటించింది. భద్రతామండలి సభ్యదేశాలతోపాటు అనేక కీలక భాగస్వామ్యదేశాలకు అఖిలపక్ష బృందాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెలాఖరు నుండే ఈ దౌత్యయుద్ధాన్ని భారత్ ప్రారంభిస్తున్నది. అదేపద్ధతిలో ముఖ్యమైన ప్రపంచ రాజధానీ నగరాలకు పాకిస్థాన్ దౌత్య బృందాలను పంపి భారత్ వ్యతిరేక ప్రచారం చేయాలని షెహబాజ్ షరీఫ్ నిర్ణయించారని ఆ దేశ ప్రభుత్వ రేడియో ప్రకటించింది. బిలావల్ భుట్టోకు ఈ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు.

''ఈ రోజు ఉదయం ప్రధానమంత్రి నాకు ఫోన్ చేశారు. శాంతికోసం పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ దేశాలకు తెలియజేయాలని కోరారు. ఈ బాధ్యతలు తీసుకోడానికి నేను సమ్మతించాను, దీనిని ఎంతో గౌరవంగా భావిస్తున్నాను, సవాళ్ళు ఎదుర్కొంటున్న సమయంలో పాకిస్థాన్‌కు సేవలు చేసేందుకు నేను కట్టుబడ్డాను'' అని ఎక్స్ వేదికగా బిలావల్ భుట్టో పోస్టింగ్ పెట్టారు. ఆయనతోపాటు పాకిస్థాన్ ఇంధనశాఖామంత్రి ముసదిక్ మాలిక్, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ నాయకుడు ఖుర్రం దస్తగిర్ ఖాన్, సెనేటర్ షెర్రీ రెహ్మాన్, విదేశాంగశాఖ మాజీమంత్రి హినా రబ్బానీ ఖార్, ముత్తహిద ఖ్వామి ఉద్యమ ఎంపి ఫైజల్ సబ్జ్వారీ, విదేశాంగశాఖ మాజీ కార్యదర్శులు తెహినా జంజుయా, జలీల్ అబ్బాస్ జిలానీ తదితరులు ఈ బృందాల్లో ఉంటారు. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకోసం పాకిస్థాన్ చేస్తున్న కృషిని ప్రపంచదేశాలకు తెలియజేయాలని ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌కార్యాయం అదేశించింది. తమ ప్రతినిధిబృందం త్వరలో అమెరికా వెళుతుందని, బ్రిటన్, బ్రస్సెల్స్, ఫ్రాన్స్, రష్యా దేశాలలో పర్యటించి తమ వాదన వివరిస్తామని ఉప ప్రధానమంత్రి ఐజాక్ దార్ చెప్పారు.

# 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అవసరం

### కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్ : భవిష్యత్ తరాలకు మంచి దేశాన్ని అందించాలంటే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవసరమని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' దేశవ్యాప్త అవగాహన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ కత్రియాలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు అన్ని వర్గాలు ఆలోచించాలన్నారు.

ప్రజల్లో చర్చించాలని, ప్రజలను చైతన్యవంతం చేయలన్నారు. ఇది అన్ని వర్గాలకు సంబంధించిన అంశం అన్ని వర్గాలు చైతన్యంతో ఆలోచించాలని, ఇది కేవలం ఇక్కడ కూర్చొని మాట్లాడటం కాదని, ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇండియా బ్రిటిష్ వారి విధానాల్ని అవలంబిస్తున్నామన్నారు. మోదీ ఎప్పుడూ చెబుతుంటారని, ప్రస్తుతం దేశంలో ఉన్న వర్తమాన రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దానికి అనుగుణంగా కొన్ని మార్చుకున్నామని, కానీ దురదృష్టం ఏంటంటే మార్పే క్రమంలో వాటికి అడ్డంపడే ప్రయత్నం జరుగుతుంటుందన్నారు.

ఈ క్రమంలో రాజకీయ పార్టీల మీద, మేధావుల మీద, విశ్లేషకుల మీద ఒత్తిడి తీసుకురావాలని, ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారాలన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నిక జరిగినా దేశమంతా చర్చ జరుగుతుందని, దీనివల్ల ఎన్నో పని గంటలు వృధా అవుతున్నాయని, ఒకేసారి ఎన్నికలు జరుగితే ఇలాంటి పరిస్థితి ఉండదన్నారు. దేశంలో మార్పు రావాలని, అది మోదీ నాయకత్వంలోనే మార్పు వస్తుందన్నారు. జీఎస్‌టి, 370 ఆర్టికల్, త్రిబుల్ తలక్, సిఎఎ, న్యూ క్రిమినల్ యాక్ట్ విషయాలలో మోదీ పట్టుదలతోనే అది సాధ్యమైందన్నారు.

# భారత్‌తో పెట్టుకుంటే సంస్కరణలకు విఘాతం

### పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ హెచ్చరిక
### 11 కొత్త షరతులు

ఇస్లామాబాద్ : పాకిస్థాన్‌కు రుణం మంజూరు చేసిన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) 11 కొత్త షరతులు విధించింది. దీంతో పాకిస్థాన్‌పై ఇప్పటివరకూ ఐఎంఎఫ్ విధించిన షరతుల సంఖ్య 50కి చేరుకుంది. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి బయట పడేసేందుకు తదుపరి విడత నిధులు విడుదల చేయడానికి ఈ షరతులు విధించింది. భారత్‌తో ఉద్రిక్తతలు పెంచుకుంటూ కూర్చుంటే, ఆర్థిక సంఓక్షోభం నుండి బయట పడేసేందుకు ఉద్దేశించిన సంస్కరణల లక్ష్యాలు నెరవేరవనీ, సమస్యలు పెరుగుతాయని ఐఎంఎఫ్ హెచ్చరించింది. ఈ మేరకు కొత్త షరతులు విధించింది. రూ.17.6 ట్రిలియన్ల కొత్త బడ్జెట్ (2026)ను పార్లమెంటు ఆమోదించాలని తెలిపింది. ఐఎంఎఫ్ సిబ్బందితో చేసుకున్న ఒప్పందం ప్రకారం బడ్జెట్‌ను ఆమోదించాలి. ఈ ఒప్పందం ప్రకారం కొత్త వ్యవసా ఆదాయపన్ను చట్టాన్ని అమలు చేయాలి. ఆదాయాలకు సంబంధించిన ఒక వేదికను ఏర్పాటు చేయాలి. పన్నుచెల్లింపుదారుల గుర్తింపు, రిజిస్ట్రేషన్, వారికి సమాచారాన్ని తెలియజేసే ప్రచారం జరగాలని ఐఎంఎఫ్ తెలిపింది. విద్యుత్ బిల్లులపై రుణసేవల సర్‌ఛార్జీలను పెంచాలనీ, మూడేళ్ళకంటే ఎక్కువకాలం ఉపయోగించిన వాహనాల దిగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని షరతులు పెట్టింది. ఇంధన రంగానికి సంబంధించి నాలుగు కొత్త షరతులు విధించింది. వార్షిక విద్యుత్ టారిఫ్‌ల నోటిఫికేషన్‌ను జూలై ఒకటి నాటికి జారీ చేయాలని, ఖర్చులను తిరిగిరాబట్టేస్థాయిలో ఇంధన టారిఫ్‌లను నిర్వహించాలని, గ్యాస్ టారిఫ్‌లలో మార్పులు చేర్పులు చేయాలని పేర్కొంది.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను యథాతథంగా ఉంచినాగానీ లేదా పెంచినాగానీ, తదుపరి రెండు దేశాలమధ్య పరిస్థితులు అదుపుతప్పినాగానీ ఐఎంఎఫ్ కార్యక్రమ లక్ష్యాలు, సంస్కరణలు సమస్యల్లో పడతాయని హెచ్చరించింది.గడచిన రెండు వారాలుగా రెండు దేశాల మధ్యా ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి, కానీ ఇంతవరకూ మార్కెట్ ప్రతిస్పందనలు మాత్రం ఓ మోస్తరుగా ఉన్నాయి, స్టాక్ మార్కెట్ ఇటీవల సాధించిన లాభాలను దాదాపు నిలబెట్టుకుంది, మరింత విస్తరించింది అని ఆ దేశ మీడియా నివేదిక తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్ రూ.2,414 ట్రిలియన్లుగా ఐఎంఎఫ్ నివేదిక చూపించింది. ఐఎంఎఫ్ చెప్పిన విషయాలను ప్రభుత్వం ఎంతవరకూ ఆచరించిందో పేర్కొంటూ, ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రభుత్వం బడ్జెట్‌ను 18 శాతం పెంచిందని, అంటే ఇది 2.5 ట్రిలియన్ డాలర్లు పైగా పెరగిందని పేర్కొంది.

## కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారులు మృతి

విజయనగరం : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం కంటోన్మెంట్ పరిధిలో ఉన్న ద్వారపూడి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు. సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత.. లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు. వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్నుమూయడంతో ద్వారపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.

## మణిపూర్‌లో నలుగురు మిలిటెంట్లు అరెస్టు

ఇంఫాల్ : వివిధ నిషేధిత సంస్థలకు చెందిన నలుగురు మిలిటెంట్లను, దోపిడీ, కొత్త కేడర్ల నియామకంలో పాల్గొన్న వారిని ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్ జిల్లాల నుండి భద్రతా దళాలు శనివారం అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. తౌబాల్ జిల్లాలోని లీరోంగ్థెల్ పిత్రా నుండి కాంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ (పిడబ్ల్యుజి) కి చెందిన ఒక కేడర్‌ను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. అరెస్టు చేసిన వ్యక్తి తౌబాల్ జిల్లాలో దోపిడీకి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతని వద్ద నుండి మందుగుండు సామగ్రితో పాటు ఒక తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖబీసోయ్ నుండి నిషేధిత కాంగ్లీ యావోల్ కన్నా లూప్ సభ్యుడిని అరెస్టు చేశారు. సంస్థకు కొత్త కేడర్ల నియామకంలో పాల్గొన్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని ఖుంబాంగ్ నుండి యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (పాంబే) కి చెందిన ఒక కేడర్‌ను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. ఖుంబాంగ్ బజార్ వద్ద ఎన్‌హెచ్-37 వెంట తిరుగుతున్న ట్రక్కుల నుండి దోపిడీ డబ్బు వసూలు చేసినట్లు అతనిపై అభియోగం మోపబడింది. తౌబాల్ జిల్లాలోని వాంగ్జింగ్ సోరోఖైబామ్ లీరాక్ నుండి దోపిడీకి పాల్పడిన ఒక పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కేడర్ ను అరెస్టు చేశారు. ఇంతలో, బిష్ణుపూర్ జిల్లాలోని కుంబి సేతుపూర్ పర్వత ప్రాంతంలో జరిగిన సోదాల సందర్భంగా ఖాళీ మ్యాగజైన్లతో కూడిన రెండు ఎస్ఎంజి కార్బైన్‌లు, ఒక ఖాళీ మ్యాగజైన్‌తో కూడిన సవరించిన సిఎంజి, ఒక డిబిబిఎల్ గన్, ఒక 9 ఎంఎం పిస్టల్, ఐదు పిఇకె పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



## కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి సంపూర్ణ సహకారం

### బిఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని బిఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు భరోసా ఇచ్చారు. కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులు ఎర్రవెల్లి నివాసంలో కెసిఆర్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని పి జి చేస్తున్న కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కావాల్సిన ఆర్థిక సాయాన్ని కెసిఆర్ అందించారు. కిష్టయ్యకుమారుడు రాహుల్ వివాహం నిశ్చయమైన విషయాన్ని తెలుసుకుని కెసిఆర్ సంతోషం వ్యక్తం చేశారు.

## లిక్కర్ ధరల పెంపు, పేద, మధ్య తరగతి ప్రజల ఆశలపై నీళ్లు : హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : బిఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యంపై రాద్ధాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచారని, మరోసారి లిక్కర్ ధరలను పెంచి, పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు మద్యం ధరలను పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వ అంతర్యం ఏమిటో స్పష్టమవుతున్నదని హరీశ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంచుతున్నారని ఎద్దేవా చేశారు. దివాళ, దివాళ అని దిక్కుమాలిన ప్రచారం చేసి రాష్ట్ర పరపతిని దిగజార్చారని, అనాలోచిత నిర్ణయాలు, దుందుడుకు చర్యలతో రాష్ట్ర ఆర్థిక ప్రగతి రోజు రోజుకూ క్షీణిస్తుండగా, ఆ లోటును భర్తీ చేసుకునేందుకు మద్యం ధరలు పెంచడం ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. ప్రస్తుత ఎక్సయిజ్ విధానాన్ని పునః పరిశీలించి, పాలసీలో అవసరమైన సవరణలు చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిందని వివరించారు. ఇష్టారీతిన మద్యం ధరలను పెంచి, తాగుబోతుల ద్వారా ఖజానాను నిలుపుకోవాలని చూస్తారా?, రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నంబర్ 1 చేస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచి, పెద్ద ఎత్తున పేద ప్రజల సంక్షేమానికి వినియోగించామని వివరించారు. బీర్లను, బార్లను నమ్ముకుని పాలనను కొనసాగిస్తారా అని హరీశ్‌రావు మండిపడ్డారు.

### మణిపూర్ పోలీసులకు పట్టుబడ్డ
# 350మందికి పైగా తిరుగుబాటుదారులు

### వివాదాల పేరుతో డబ్బు బలవంతపు వసూళ్లు ! రాష్ట్రపతి పాలన విధింపు తర్వాత వారి రూటే సప'రేటు'

ఇంఫాల్ / న్యూఢిల్లీ : మణిపూర్‌లో తిరుగుబాటుదారుల లక్ష్యం మారింది. మణిపూర్‌లో వివాదాల పేరుతో డబ్బు దండుకునే విషసంస్కృతి రాజ్యమేలుతోంది. మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ తన సిఎం పదవికి రాజీనామా చేయడంతో ఆర్టికల్ 356 కింద ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే . దీనికి ముందు మణిపూర్ రాష్ట్రంలో నిరవధికంగా జాతుల మధ్య హింస ప్రజ్వరిల్లి అనేకమంది మృతిచెందడం, క్షతగాత్రులవడంతో అక్కడ అశాంతి తీవ్రస్థాయిలో నెలకొంది. ఈ పరిస్థితే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు దారితీసింది. అయితే ఇప్పుడు తిరుగుబాటుదారుల లక్ష్యం పూర్తి రూపాన్ని మార్చుకుంది. వివాహ సంబంధిత పంచాయితీలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, గవర్నమెంట్ టెండర్లలో 'కోతలు' లక్ష్యంగా చేసుకుని దోపిడీ రాకెట్లు పెరిగిపోయాయి. మణిపూర్‌లో బలవంతపు దోపిడీలకు పాల్పడుతోన్న 350మందికి పైగా తిరుగుబాటుదారులు ఇటీవల పోలీసులకు పట్టుబడటంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన ఫిబ్రవరి మధ్యకాలం నుండి ఈ తరహా తిరుగుబాటుదారుల హవా పెరిగిపోయింది.అక్కడ తిరుగుబాటుదారులు, ఇతరులు ఆయుధాలు కలిగి ఉన్నవారికి గవర్నర్ ఒక డెడ్‌లైన్ విధించిన విషయం విదితమే. గడువు ముగిసినా వారి దోపిడీ ఆగడాలు ముగియలేదు. గవర్నర్ పరిపాలన సాధారణ ప్రజలకు స్పష్టమైన సూచనలు జారీచేసింది. పోలీసులు ప్రతిస్పందించే చర్యలకు తిరుగుబాటుదారులు ఇతరులు ఎవరు వ్యవహరించినా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించినా వారు ఖాతరు చేయడం లేదన్న విషయం తాజాగా 350మందికి పైగా అరెస్ట్ కావడమే నిదర్శనం. రాష్ట్రపతి పాలన తర్వాత భద్రతా దళాల నుండి విముక్తి పొందిన తిరుగుబాటు గ్రూపులు నిధుల కోసం ఆరాట పడుతున్నాయని, వారి పద్ధతుల్లో తమదైన శైలిని మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నాయని, అణచివేత చర్యల్లో భాగంగా అరెస్ట్ అయిన వారిలో ఎక్కువమందిపై దర్యాప్తులు సూచిస్తున్నాయని అధికారులు తెలియజేస్తున్నారు. వివాదాల పరిష్కారం పేరుతో బలవంతపు ఆర్థిక దోపిడీలకు పాల్పడుతూ పట్టుబడిన వారు ఎక్కువగా మణిపూర్ తూర్పు, లోయలో మణిపూర్ వెస్ట్‌కు చెందినవారు ఉన్నారు. కేవలం డబ్బు కోసమే లక్ష్యంగా వారు వ్యక్తిగత స్కోర్లు, కుటుంబ కలహాలు, మాట్రిమోనియల్ వివాదాలు, మీకు ఏదైనా సమస్య ఉన్నా,మీకు సరైన సంబంధాలు ఉన్నా, వారు దానికి ఒక ధర నిర్ణయించి డబ్బు వసూలు చేస్తారని అధికారులు చెప్పారు. ఇటీవలే ఇంఫాల్ తూర్పు నుంచి మణిపూర్ పోలీసులు 'టైగర్'అనే వ్యక్తిని వివాహ వివాదాన్ని సెటిల్ చేయడంలో బిజీగా ఉన్న సమయంలో మణిపూర్ పోలీసులు పట్టుకున్నారు. వధువు, వరుడు కుటుంబ సభ్యులతో ఉండి పంచాయితీ పరిష్కరిస్తూ అతడు రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులకు పట్టుబడ్డాడు. తర్వాత పట్టుబడ్డ వ్యక్తిని పోలీసులు లైష్రామ్ రమేష్ సింగ్‌గా గుర్తించారు. అతడు నిషేధిత యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ కు చెందినవాడుగా పోలీసులు నిర్ధారించారు. 2024 సెప్టెంబర్‌లో తాను యుఎన్ఎల్ఎఫ్‌లో చేరానని, ఇప్పుడు అందులోని ఆర్థిక విభాగంలో పనిచేస్తున్నానని రమేష్ సింగ్ విచారణలో చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.రమేష్‌సింగ్ ఇంఫాల్ ప్రాంతంలో ఆర్థిక వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నాడని, ముఖ్యంగా వ్యాపార సంస్థలు, పలు ప్రభుత్వ టెండర్ల 'కోతలు' వసూలు చేసేవాడని, ప్రభుత్వ అధికారులనుంచి కూడా బలవంతపు వసూళ్లలో పాల్గొంటున్నానని విచారణ సమయంలో ఒప్పుకున్నాడని పోలీసులు తెలియజేశారు.అతడి నుంచి దోపిడీ డబ్బుతో పాటు రూ.21లక్షల 50వేల విలువైన రెండు మొబైల్ సెట్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

# ఆర్‌ఎంపిలదే హవా...

### వారి కనుసన్నల్లోనే వైద్యుల చికిత్స
### కాసుల వేటలో వైద్యం...
### ధర్మం మరిచిన కొందరు వైద్యులు
### సుప్తావస్థలో వైద్య ఆరోగ్యశాఖ

ప్రజాపక్షం/ఖమ్మం : వైద్యం అతి పెద్ద వ్యాపారంగా మారింది. అందులో ఖమ్మం నగరం తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వైద్య కేంద్రంగా ఖమ్మం భాసిల్లుతున్న ది. ఉమ్మడి జిల్లాలైన నల్లగొండ, వరంగల్ ఖమ్మం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, పశ్చిమగోదావరి జి ల్లాల నుంచి వైద్య సాయం కోసం ఖమ్మంకు వస్తున్నారు. ఖమ్మంలో ప్రైవేటు ఆసుపత్రుల మనుగడ ఆర్‌ఎంపిలపై ఆధారపడే స్థాయికి దిగజారడంతో ఆసుపత్రులపై ఆధారపడి బతకాల్సిన ఆర్‌ఎంపిలు, పిఎంపిలు ఇప్పుడు ఆ సుపత్రుల మనుగడను శాసించే స్థాయికి చేరారు. తోకను ఆడించాల్సిన తల ప్రకృతి విరుద్ధంగా తోకే తలను ఆడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యాధి గ్రస్తులను తమ తమ ఆసుపత్రులకు తెప్పించుకునేందుకు యాజమాన్యాలు కమిషన్‌ను ఎర వేస్తున్నాయి. ఆర్‌ఎంపిలకు కొన్ని ఆసుపత్రులు లక్షల్లో అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. ఆసుపత్రుల్లో జరిగే వైద్యానికి సంబంధించి ఆపరేషన్లు, ల్యాబ్ బిల్స్ , ఇన్‌పేషంట్ బిల్స్ ఇలా ప్రతి దానిపై కమిషన్లు చెల్లిస్తూ వైద్యాన్ని వ్యాపారంగా మార్చారు.

కొన్ని ఆసుపత్రులు ఆర్‌ఎంపిలు పిఎంపిల కమిషన్లకు దూర ంగా ఉన్న మాట కూడా యధార్థం. కమిషన్లపై ఆధారపడిన ఆర్‌ఎంపిలు గ్రామీణ ప్రాం తాల నుంచి వచ్చిన రోగులకు ఎటువంటి వైద్య సాయం అందించాలి, ఎన్ని రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవాలి, ఎంత బిల్లు వేయా లి, అందులో మీకెంత మాకెంత అనేది ఆర్‌ఎంపిలే నిర్ణయిస్తున్నారు.

కొన్ని ఆసుపత్రులు కేసుల కోసం ఆర్‌ఎంపిలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాయి. గిఫ్టులు సరే సరి. ఆసుపత్రులు ఆర్‌ఎంపిలకు, పిఎంపిలకు కమిషన్లు అందించే వ్యవహారం వ్యక్తిగతం లేదా ఆసుపత్రి యాజమాన్యానికి ఆర్‌ఎంపిలకు పరిమితం కాదు. ఆసుపత్రికి చెల్లించేదైనా ఆర్‌ఎంపిలకు ఇచ్చే కమిషనైనా అది పూ ర్తిగా వ్యాధిగ్రస్తులది. రోగులను పీల్చిపిప్పి చేసి తాము కొంత దోచుకుని మరి కొంత దోచిపెడుతూ అవసరం లేని వైద్యం అందిస్తున్న ఆసుపత్రులపై చర్చ జరగాల్సి ఉంది. అవసరం లేకున్నా ఆపరేషన్లు చేయడం, అనవసర వైద్య పరీక్షలు నిర్వహించడం ఖమ్మంలో కొన్ని ఆసుపత్రులకు పరిపాటిగా మారింది.

శృతిమించిన వైద్య దోపిడీకి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ సుప్తావస్థలో ఉండి ఏమి చేయలేకపోతుంది. ప్రజలను వైద్యం పేరుతో దోపిడీ చేసి తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు పంచుకు తింటుంటే పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ మౌనం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఖమ్మంలో వైద్య దోపిడీ, కమిషన్ల తంతుపై విచారణ జరపాల్సి ఉంది. కొందరు రోగులకు వేస్తున్న బిల్లులకు చేసిన వైద్యానికి సంబంధం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యవహారంపై విచారణ జరపడంతో పాటు రోగులను పీల్చిపిప్పి చేస్తున్న కమిషన్ దందాకు చెక్ పెట్టాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

## రాజ్యాంగమే సర్వోన్నతమైనది

### సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్



ముంబయి : పార్లమెంట్, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల కంటే భారత రాజ్యాంగం సర్వోన్నతమైనదని సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆ వ్యవస్థలన్నీ కలిసి పనిచేయాలని తెలిపారు. ఇటీవల 52వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, మహారాష్ట్ర గోవా బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో మాట్లాడారు. మన దేశం పురోగతి సాధించడమే కాకుండా ఆర్థిక, సామాజిక రంగాల్లో కూడా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సిజెఐ తెలిపారు. రాజ్యాంగం ప్రకారం న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంట్ కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అన్ని వ్యవస్థలు సహకారం అందించుకుంటూ పరస్పరం గౌరవించుకోవాలని తెలిపారు. రాజ్యాంగ మౌలిక స్వరూపం పటిష్ఠంగా ఉందని చెప్పారు. మహారాష్ట్రకు చెందిన జస్టిస్ గవాయ్, సిజెఐగా బాధ్యతలు స్వీకరించాక తర్వాత తొలిసారి రాష్ట్రంలో పర్యటించారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ స్మారకమైన చైత్యభూమిని సందర్శించారు. అప్పుడు నివాళులు అర్పించారు. ఆ తర్వాత తాను గతంలో ఇచ్చిన 50 కీలక తీర్పులతో రూపొందిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**రెండో దళిత వ్యక్తిగా రికార్డ్**

52వ సిజెఐగా జస్టిస్ గవాయ్ ఇటీవల ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. 1985లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదులతో కలిసి పనిచేశారు. అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. ఆయన మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉన్నారు. నాగ్‌పుర్ బెంచ్‌లో కెరీర్ ప్రారంభించిన ఆయన తన పట్టుదలతో సిజెఐ దాకా ఎదిగారు.

## ఐక్యతకోసం కృషి చేస్తా

### పోప్ లియో ప్రతిజ్ఞ

వాటికన్ : ఐక్యతకోసం కృషి చేస్తానని రోమన్ క్యాథలిక్స్ మతగురువు పోప్ లియో-14 ప్రతిజ్ఞ చేశారు. ఐక్యతకోసం కృషి చేయడంద్వారా రోమన్ క్యాథలిక్ చర్చి ప్రపంచంలో శాంతికి ప్రతిబింబంగా ఉంటుందని ఆయన అన్నారు. పోప్ లియో మతగురువుగా అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు. మొదటిసారి పోప్ మొబైల్ వాహనంలో పర్యటించారు. తన మొబైల్ వాహనంలో నిలబడి ప్రజలకు అభివాదాలు చేస్తూ చిన్నపిల్లలను ముద్దాడుతూ తన పర్యటన కొనసాగించారు. పోప్ బాధ్యతలకు చిహ్నంగా శరీరం, భుజాలపై అంగరేకును ధరించారు. వేలికి ఫిషర్‌మెన్ రింగ్ ధరించారు. 140 కోట్లమంది రోమన్ క్యాథిలిక్స్ బాధ్యతలకు చిహ్నంగా వాటిని ఆయన ధరించారు.

## తిమ్మప్ప మృతదేహం కోసం సంఘటనా స్థలికి అధికారులు

ప్రజాపక్షం/ మక్తల్ : నారాయణపేట్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ మండలంలోని, కుసుమూర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు శరణప్ప చిన్నాయన తిమ్మప్ప ఆదివారం మధ్యాహ్నం పొలంలోకి నీళ్లు ఆగిపోవడంతో నదిలో దిగి ఫూట్బాల్ చెకింగ్ చేయడానికి వెళ్లిన తిమ్మప్పుని ముసళ్లు లాక్కొని పోవడం జరిగింది. తిమ్మప్ప మృతదేహం దొరకపోవడంతో సంఘటక స్థలానికి చెరుకుని అధికారులతో మాట్లాడిన నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఉమ్మడి మాగనూరు మాజీ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సరఫరాజ్ సంతోష్ పటేల్, హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఈటల



ప్రజాపక్షం/నాగారం : సిఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీకి చెందిన పాలకూర గాయత్రికి 21 వేల 500 రూపాయలు, కాసాపాక సోనీకి 37 వేల 500 రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డితో కలసి ఈటల రాజేందర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ట్యాంకర్‌లో చెలరేగిన మంటలు.. రెండు ట్యాంకర్లు దగ్ధం



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : చర్లపల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోలియం డిపో వద్ద ఆదివారం సాయంత్రం పెను ప్రమాదం తప్పింది. ఖాళీ పెట్రోల్ ట్యాంకర్ వెళుతుండగా ఒక్క సారిగా దానిలోంచి మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తమై ఆ ట్యాంకర్‌ను పక్కకు తిప్పటంతో పక్కనే ఉన్న మరో నిండు పెట్రోల్ ట్యాంకర్‌కు, గ్యాస్ ట్యాంకర్లకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. రెండు ట్యాంకర్లు మాత్రం పూర్తిగా ధగ్గమయ్యాయి. ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరుగకు పోవటంలో ఊపరి పీల్చుకొన్నారు. ప్రమాద కారణాలను విచారిస్తున్నారు.

## రాజిరెడ్డి సేవలు మరువలేనివి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్ బోస్



ప్రజాపక్షం/చర్లపల్లి : మాజీ ఎంఎల్‌ఎ, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాప్రా తొలి చైర్మన్, టిటిడి పాలక మండలి మాజీ ధర్మకర్త, ప్రస్తుత ఉప్పల్ ఎంఎల్‌ఎ బండారి లక్ష్మారెడ్డి సోదరుడు, ఉప్పల్ నియోజక వర్గ తొలి ఎంఎల్‌ఎ బండారి రాజిరెడ్డి దశదిన కర్మ ఆదివారం చీర్యాల బండారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిఎస్ బోస్ హాజరయ్యారు. ఆయనతో పాటు టిడిపి జిల్లా నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్, సిసిఎస్ నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు శంకర్‌రావు, బిజెపి నాయకులు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, బి ప్రభాకర్‌గౌడ్, మిరియాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద



ప్రజాపక్షం/ నిజాంపేట్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంపేట్ కార్పొరేషన్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని రాష్ట్ర శాసనసభ బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఎమ్మెల్యే వివేక్ విస్తృత పర్యటన చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీ, 15వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ , 20వ డివిజన్ పూజిత ఎన్‌క్లేవ్, నిజాంపేట్ శ్రీ బాలాజీ వెస్ట్ కౌంటీ తదితర కాలనీలలో వివేక్ పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ, సిమెంటు రోడ్డు, వీధి దిపాలు, కాలుష్యం వంటి సమస్యలను కాలనీల వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరిచామని తెలిపారు. పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా కొత్తగా వెలుస్తున్న కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌లు ఆగం రాజు ముదిరాజ్, దన్‌రాజ్ యాదవ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, మున్సిపల్ డీఈ యూనిస్, ఏఈ ప్రవీన్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమోహన్, మేనేజర్ సౌమ్య పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం : కాసాని



ప్రజాపక్షం/నిజాంపేట్ : రాష్ట్ర వ్యాప్తంగా కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకువెళ్తున్నానని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను క్రీడాకారులు, కార్యకర్తలతో జరుపుకున్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కాసాని వీరేశ్‌ని కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కాసాని వీరేశ్ కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వీరేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలను కెటిఆర్ తెలిపారు. వారితో పాటు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మంది రెవెన్యూ అధికారుల పనితీరు వలన అప్రతిష్టపాలవుతుంది. పాలనలో ప్రభుత్వం పలు పాత జి.ఓలను రద్దు చేస్తూ నిర్మాణాలు నిలిపిస్తున్న అవినీతి అధికారులు మాత్రం వాటిని ప్రోత్సహిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలోని సర్వే నెంబర్ 120 ప్రభుత్వ స్థలంలో పాత జీవో 58, 59 పేరుతో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 58, 59 జి.ఓలు చెల్లవని మార్గదర్శకాలు జారీ చేసినా, అక్రమ నిర్మాణదారులు మాత్రం పాత జిఓలను అడ్డం పెట్టుకొని కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు వాటిని ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు ఒక్కో రేటు అధికారులు కుదుర్చుకొని అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారు. విధి నిర్వాహణలో నిక్కచ్చిగా ఉంటూ అక్రమదారులను కూల్చివేయ్యాల్సిన రెవెన్యూ అధికారులు అమ్ముడుపోయి చర్యలకు వెనుకడుగు వేస్తున్నారు. బిఆర్ఎస్ భవన్ వెనక ప్రభుత్వ స్థలంలో 58 జీవో పేరుతో అక్రమనిర్మాణాలు సాగిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది. పాత జీవో లను అడ్డం పెట్టుకొని అక్రమనిర్మాణాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కళకళలాడుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్

* పెరిగిన రైళ్లు.. ప్రయాణీకుల రద్దీ
* పాత రైల్వే స్టేషన్ మార్గంలో వెలుస్తున్న దుకాణాలు, హోటళ్లు
* ఉపయోగంలో లేని లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, డార్మిటరీలు






ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి : నగరంలో ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించటంలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యంత ఆధునికంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ పలు రైళ్ల రాకపోకలతో ప్రయాణీకుల రద్దీ పెరిగింది, వాహనాల రాకపోకలు కొత్తగా వెలిసిన హోటళ్లు. లాడ్జిలతో పాత రైల్వే స్టేషన్ వైపు రహదారి వైపు ప్రాంతాలు ప్రయాణీకుల సందడితో రేయింబవళ్లు కిటకిటలాడుతోంది. గత జనవరి 6న ప్రారంభమైన ఈ చర్లపల్లి రైల్వే టర్మినల్ నుండి రైళ్ల సంఖ్య పెంచగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్మిర్మాణంలో భాగంగా గత కొద్దిరోజుల నుండి పలు రైళ్లను మళ్ళించటంతో మరింత విపరీతంగా రద్దీ పెరిగింది. ప్రయాణీకుల రాకపోకల నిమిత్తం జంటనగారాల్లోని వివిధ ప్రాంతాల నుండి సులభంగా చేరుకొనే వీలుగా టిజిఆర్టీసీ సిటి బస్సుల సంఖ్య పెంచి ప్రతి రోజు తెల్లవారు జాము నుండి అర్ధ రాత్రి వరకు నడిపిస్తున్నారు. ప్రయాణీకుల అవసరాల నిమిత్తం రైల్వే టర్మినల్ పాత స్టేషన్ సమీప రహదారి పొడుగునా కొత్తగా హోటళ్లు, లాడ్జిలు వెలిసాయి.

**నిరుపయోగంగా సదుపాయాలు...** కోట్లాది రూపాయల వ్యయంతో రైల్వే టర్మినల్ నూతన భవనం లోపల ఏర్పాట్లు చేసిన లిఫ్టులు, డార్మిటరీలు, ఫుడ్‌కోర్టులు, పార్కింగ్, టాయిలెట్లు నిరుపయోగంగా మారాయి. 9 ప్లాట్‌ఫాంలుగా తీర్చి దిద్దిన ఈ టర్మినల్ నూతన భవనం వెనుక భాగాన ఉన్న పాత చర్లపల్లి రైల్వే స్టేషన్ వైపున్న ఒకటి,రెండు, మూడు ప్లాట్‌ఫారాల నుండే రైళ్లన్నిటిని నడిపిస్తుండటమే దీనికి కారణమవుతోంది. తొమ్మిదవ ప్లాట్‌ఫాంగా ఉన్న నూతన రైల్వే టర్మినల్ భవనం వైపు ప్రయాణీకులు ఎవరూ వెళ్లక పోవటం వల్ల అక్కడ ఏర్పాటు చేసిన సదుపాయాలు ఉపయోగపడటం లేదు, దీనికి తోడు ఆ మార్గంలో వచ్చే ప్రయాణీకులు రైళ్లు నడిచే పాత రైల్వే స్టేషన్ వైపున్న మొదటి ప్లాట్‌ఫాం వరకు చేరుకోవటానికి నానా అవస్థలకు గురవుతున్నారు. ప్రయాణీకులు లేక పోవటంతో లోపల నిర్మించిన లిఫ్టులు, ఎస్కలేటర్లు, డార్మిటరీలు ఉపయోగపడటం లేదు,

**అనుబంధ రహదార్ల లేమి...** కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు ఇరు వైపులా ఉన్న రహదార్లు కేవలం 30 అడుగులు సైతం లేక పోవటంతో వాహనదార్లు, ప్రయాణీకులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.అనుబంధ రహదార్లను అభివృద్ధి చేయటంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన వివాదమే దీనికి కారణమవుతోంది. అనుబంధ రహదార్ల అభివృద్ధి పనుల బాధ్యత ఎవరు చేపట్టాలన్న విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడ్డ వివాదమే దీనికి కారణమవుతోంది. నూతన చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి లోపలికి వెళ్లాలన్నా బయటకు వెళ్లాలన్నా ఎఫ్‌సిఐ గోదాం రోడ్, చర్లపల్లి బ్రిడ్జి వైపు చేరుకోవటానికి అర కిలో మీటరు దూరం మేరకు కేవలం 10 ఫీట్ల రోడ్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ మార్గంలో రెండు కార్లు ఒకే సారి వెళ్లటం గగనమే. ఎఫ్‌సిఐ గోదాం రోడ్ మీదుగా వెళ్లే మార్గంలో పదికి పైగా ఉన్న పెట్రోల్, గ్యాస్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఉన్నందున ఆ మార్గంలో రేయింబవళ్లు వందలాదిగా పెట్రోల్ నిలిచి ఉండటం వల్ల ఈ మార్గంలో చర్లపల్లి రైల్వే ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అదే విధంగా మరో మార్గమైన చర్లపల్లి కేంద్ర కారాగార రహదారి వైపు వెళ్లాలంటే కేవలం 16 ఫీట్ల రహదారిపై నాలుగు కిలో మీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తుంది. చర్లపల్లి బ్రిడ్జి మీదుగా వరంగల్ హైవే చేరుకొనే మార్గం నగరవాసులకు ఏ మాత్రం అనుకూలం కాదు. నూతన రైల్వే టర్మినల్‌కు వెనుక వైపున్న ప్రస్తుత చర్లపల్లి రైల్వే స్టేషన్ పక్క కేబుల్ రహదారి మీదుగా రాకపోకలు చేయాలన్నా ప్రయాణీకులు నానా అవస్థలకు గురి కావల్సిందే.

రూ.430 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును తలదన్నేలా చర్లపల్లి రైల్వే టర్మినల్‌గా సకల హంగులతో 9 ప్లాట్‌ఫారాలతో నిర్మాణం రెండేళ్ల కాలంలో పూర్తి చేసారు. ప్రయాణీకుల సౌకర్యార్థం 9 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు, 2 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలతో పాటు అతి పెద్ద పార్కింగ్, పార్సిల్ వ్యవస్థ, ఫుడ్ కోర్టులను తీర్చి దిద్దారు.

## కార్మిక, కర్షకుల కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

### సిపిఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు






ప్రజాపక్షం/నిజాంపేట్ : నిరంతరం కార్మిక, కర్షకుల కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి మండల సిపిఐ మహాసభ నిజాంపేట్‌లో మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. సభకు చంద్రశేఖర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కార్మిక, రైతుల కోసం పోరాడే పార్టీ కేవలం కమ్యునిస్టు పార్టీ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం బాచుపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా మరోసారి పాలబిందెల శ్రీనివాస్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పదిహేను మంది సభ్యులతో కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో ఆశీ యాదయ్య, శ్యామ్, బాలకృష్ణ, దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, మృతమ్మ, పుష్పమ్మ, యాదమ్మ, కౌసల్య, నాగయ్య, శ్రీనివాస్, రాజు, బ్రహ్మానందం, వెంకట్రావ్, మహేశ్, మోహన్ రెడ్డి, పరమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా ఎంపిడిఓ కార్యాలయం




ప్రజాపక్షం/కొడంగల్ : మందుబాబులు ఏకంగా ప్రభుత్వ కార్యాలయాలనే అడ్డాలుగా చేసుకుంటున్నారు. కొడంగల్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అగ్రికలర్చర్ కార్యాలయం, ఎంఇఓ కార్యాలయం, ఐసీడీఎస్ కార్యాలయం, మండల మహిళ సమాఖ్య కార్యాలయాలు ఉన్నాయి. చీకటి పడితే మందుబాబులు ఏకంగా ఎంపిడిఓ కార్యాలయాన్ని అడ్డాగా చేసుకుంటున్నారు. తాగిసిన సీసాలను అక్కడే పడేస్తున్నారు. కాగా పలు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పట్టణ వాసులు ఆరోపణాలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు వచ్చాయంటే అటువైపు ఏ ఒక్కరు వెళ్లకపోవడం మందుబాబులకు కలిసొచ్చిస్తుంది. ఇక్కడ మద్యం సేవిస్తే ఎవ్వరు పట్టించుకునే నాథుడే కరువైయ్యాడనే మందుబాబులు రెచ్చిపోతున్నారు. దీనిపై విధులు నిర్వహించే అధికారులు కూడా తెలిసి తెలియనట్లు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఇలా దర్జాగా మద్యం సేవించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమంటున్నారు. పోలీసులు ప్రభుత్వ కార్యాలయాల్లో రాత్రి సమయాల్లో గస్తీ పెంచాలని స్థానికులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఖరీఫ్ సాగుకు వ్యవసాయశాఖ సన్నద్ధం

* వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 5.63లక్షల ఎకరాల్లో సాగు ప్రణాళిక
* 42.064 క్వింటాళ్ల విత్తనాలు అవసరం
* విత్తనాల ఎంపికలో అప్రమత్తం దళారులను నమ్మి మోసపోవద్దు

జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని 20 మండలాల రైతులు ఖరీఫ్ 2025 సాగుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో 5.63లక్షల ఎకరాల విస్తీర్ణ ఉందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ప్రధానంగా పత్తి, కంది, వరి పెసర మొక్కజొన్న, వినుము తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఎక్కువగా పత్తి పంటను రైతులు సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వానాకాలం జిల్లా వ్యాప్తంగా 2058 లక్షల ఎకరాలో పత్తి పంట వేసేందుకు సిద్ధమవుతున్నారు. 1.31లక్షల ఎకరాల్లో వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. 1.14 లక్షల ఎకరాలలో కంది పంట మూడో స్థానానికి పరిమితమవుతోంది. కంది పంటలకు 42,064 క్వింటాళ్ల విత్తనాలు, సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అధికారులు పేర్కొంటున్నారు. అందుకు సరిపడా మార్కెట్‌లోకి తీసుకొచ్చేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో ప్రధాన పంటలుగా పప్పు దినుసుల సాగు ఉండేది, కానీ అది ఏటా భారీగా పొడిపోతుంది . ఐదేళ్ల క్రితం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కంది పంట ఐదేళ్ల క్రితం 2.50 లక్షల ఎకరాల వరకు సాగుయ్యేది. తాజాగా వ్యవసాయ అధికారులు ప్రణాళిక ప్రకరం 1.14లక్షల ఎకరాలకు పడిపోయింది. అదేబాటలో మినుము, 5,736 ఎకరాలకు చేరింది. పెసర 14.838 ఎకరాల్లో సాగవుతుంది. తాండూర్ కంది పప్పుకు అంతర్జాతీయ స్థాయిలో భౌగోళిక గుర్తింపు లభించింది. దీంతో కందిపప్పుకు దేశవిదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయినా కర్షకులు మాత్రం కంది సాగుకు అంతగా ఆసక్తి చూపకపోవడం గమనార్హం,

**తగ్గిన సాగు విస్తీర్ణం..,** వికారాబాద్ జిల్లా గతేడాది ఖరీఫ్ ప్రణాళికలో 5097 లక్షల ఎకరాలలో పంటల సాగుకు అంచనా వేశారు. కానీ ఈ సారి మాత్రం 5.63 లక్షల ఎకరాల సాగు ప్రణాళికను రూపొందించారు. దీంతో గతేడాది ఖరీఫ్‌తో పోల్చితే 34.180 ఎకరాల పంట తగ్గినట్లు కనిపిస్తుంది. సంప్రదాయ దోరణికి స్వస్తి చెప్పి వాణిజ్య పంటలపై అసక్తి చూపుతున్నారు. అందుకు వానాకాలం సీజన్‌ను అనువైనదిగా ఉంచుకుంటున్నారు. దశాబ్దాలుగా వికారాబాద్ జిల్లాలో కంది, పెసర, మినుప పంటల సాగుకు మక్కువ చూపేవారు. అయితే ఐదుళ్లుగా ఇతర పంటలపై మొగ్గు చూపుతున్నారు. దీంతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కంది పంట సాగు విస్తీర్ణం భారీగా తగ్గుతువస్తోంది.

**విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి**

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 5.63 లక్షల ఎకరాలలో ఖరీఫ్ సాగుపంటల సాగుకు కావాల్సిన ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి తెలిపారు. విత్తనాల ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. దళారులను నమ్మి మోసపోవద్దు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి. స్థానికంగా ఉండే ఎఒలు, ఎఇఒలు అందుబాటులో ఉన్నారు. నాణ్యమైన విత్తనలతో పంట దిగుబడి వస్తుంది అని అయన తెలిపారు.

# పదేళ్లలో రాష్ట్రంలో 75వేల అగ్నిప్రమాదాలు

### మూడేళ్లలో 290 మంది మృతి



ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఇటీవల భవనాలలో జరుగుతున్న అగ్నిప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం వల్లనే నూటికి తొంబై శాతం ప్రమాదాలకు కారణాలువుతున్నాయి. గత 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో అగ్నిప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2015 నుండి 2024 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75,000కి పైగా అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి. 2020 నుండి 2024 వరకు ప్రతి సంవత్సరం సగటున 7,500 అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి. ప్రతి రోజు సుమారు 20 అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అంచనా. ఇదిలా ఉండగా ఈ అగ్నిప్రమాదాలలో మరణాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ గణాంకాల ఆధారంగా, 2021 నుండి 2024 వరకు కనీసం 290 మంది అగ్నిప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. 2021లో 25 మంది, 2022లో 45 మంది, 2024లో 220 మంది మరణించారు. 2024లో హైదరాబాద్‌లో సుమారు 2,500 అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి. ఇందులో రూ. 822 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఏడాది ప్రారంభం నుండి హైదరాబాద్‌లో ప్రతి రోజు సగటున 23 అగ్నిప్రమాదాలు నమోదవుతున్నాయి, వీటిలో షార్ట్ సర్క్యూట్లు, మానవ తప్పిదాలు ప్రధాన కారణాలుగా తేలింది.

### ప్రమాదాలకు కారణాలు...

● భద్రతా ప్రమాణాల ఉల్లంఘన, బహుళ అంతస్తుల భవనాలలో అగ్నిప్రమాద భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం.

● అగ్ని ప్రమాదకర పదార్థాల నిల్వ నివాస భవనాలలో అగ్ని ప్రమాదకర పదార్థాలను నిల్వ చేయడం.

● పాత భవనాలలో మౌలిక సదుపాయాల లోపాలు, సురక్షిత నిష్క్రమణ మార్గాలు లేకపోవడం.

● విద్యుత్ లోపాలుషార్ట్ సర్క్యూట్లు మరియు తప్పుగా అమర్చిన విద్యుత్ పరికరాలు.

**నివారణ చర్యలు...** కఠినమైన భద్రతా ప్రమాణాలుప్రభుత్వం, మున్సిపల్ అధికారులు భవన భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలి.

**నిరంతర తనిఖీలు...** భవనాలలో అగ్నిప్రమాద భద్రతా పరికరాల నిర్వహణ మరియు తనిఖీలు నిరంతరం చేయాలి.

**ప్రజల అవగాహన...** ప్రజల్లో అగ్నిప్రమాద భద్రతా అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ చర్యలు తీసుకుంటే, హైదరాబాద్లో భవనాలలో జరుగుతున్న అగ్నిప్రమాదాలను తగ్గించవచ్చు, ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించవచ్చు.

### జరిగిన అగ్నిప్రమాదాలు ...

● బేగంబజార్‌లో ఈ నెల 15న మూడు అంతస్తుల నివాస భవనంలో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి, ఒక నెల వయస్సున్న శిశువు సహా ఏడుగురిని రక్షించారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు.

● రంగారెడ్డి జిల్లా పుప్పలగూడ పాషా కాలనీలో ఫిబ్రవరిలో అగ్నిప్రమాదంలో 70, 50, 7 సంవత్సరాల వయస్సున్న ముగ్గురు మహిళలు మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

● చర్లపల్లి పారిశ్రామిక వాడలో జనవరిలో శేషసాయి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. డ్రమ్ములు పేలిపోవడం వల్ల మంటలు తీవ్రంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు.

● నార్సింగిలో ఫిబ్రవరిలో ఫర్నిచర్ తయారీ యూనిట్లో మంటలు చెలరేగాయి. టీక్ వుడ్ , ఫోమ్ వంటి దహన పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు.

– కరీంనగర్ హట్ కాలనీ2024 ఫిబ్రవరిలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 20 గుడిసెలు దగ్ధమయ్యాయి మరియు 45 గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. అయితే, ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

● వరంగల్ పోచమ్మ మైదాన్ (షాపింగ్ మాల్)లో గత ఏడాది జకోటియాస్ గ్రాండ్ సెంట్రల్ షాపింగ్ మాల్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

● హయత్‌నగర్‌లో ఇదే నెలలో 300 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగలేదు. భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## లక్ష్మీప్రియ కాలనీలో భూగర్భ డ్రైనేజీ

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** హయత్ నగర్ డివిజన్లోని లక్ష్మీ ప్రియ కాలనీలకు భూగర్భ డైంరనేజీ సదుపాయం కల్పిస్తామని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని లక్ష్మీ ప్రియ కాలనీ సంక్షేమ సంఘం ప్రతి నిధులు కార్పొరేటర్ నివాసంలో కలిసి కాల నీల్లో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ పైప్‌లైన్ లేక రోడ్లపైనే మురుగు ప్రవహిస్తుందని, ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారనితెలియజేశారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే జలమండలి అధికారులతో



సమీక్ష నిర్వహించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు మధుసూదన్, కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, సభ్యులు మధుకర్‌రెడ్డి, తాతరావు, శ్రీనివాస్‌రెడ్డి, అచ్చిరెడ్డి, మురళి, రవీందర్, జలంద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3.60 లక్షల విదేశీ మద్యం పట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ నడిబొడ్డున కారులో స్మగ్లింగ్ అవుతున్న విదేశీ మద్యం గుట్టును ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు. కారుతో పాటు రూ.3.60 లక్షల విదేశీ మద్యంను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.హైదారాబాద్ కుమార్ అగ్రవాల్, రోహిత్ కుమార్, సురేనియా చంద్ర దీపులు విదేశీ మద్యంను అక్రమంగా విక్రయిస్తున్నారు. ఈ మద్యాని ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి వీరు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ముగ్గురు కారులో విదేశీ మద్యంను సరఫరా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ టీం సిబ్బందిలు ఆదివారం దాడి చేసి పట్టుకున్నారు. నాన్ డ్యూటీపై లిక్కర్ను పట్టుకున్నటువంటి మద్యాన్ని ఎస్టిఎఫ్ ఏ టీం ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.





## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల సవాళ్లు, ప్రతి సవాళ్లతో బిసిల డిమాండ్లను పక్కదారి పట్టించద్దని కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్ లో 14 బిసి సంఘాల సమావేశం బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై, ప్రసంగించారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన నేపథ్యంలో అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. దమ్ముంటే ఎన్నికలు జరపాలని ఎన్నికలకు వెళ్లాలని కోరడం బిఆర్‌ఎస్ పార్టీ ప్రయోజనాల కోసమేనాన్నరు. ఈ విషయంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం జరిపి నిపుణులతో చర్చించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి చేయి దులుపుకోవాలని చూడటం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర బిసి వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. సమాచార శాఖ కమీషనర్లలో ఒక బీసీకి అవకాశం ఇవ్వరా? ఇంత అన్యాయమా? బిసి ఎజెండా ఏమైందని ప్రశ్నించారు. ఇకనైనా మిగిలిన 3 కమిషనర్ పోస్టులలో మొత్తం బీసీలకు నియమించాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిసి నేతలు జిల్లపల్లి అంజి, పగిళ్ళ సతీష్, పల్లగొర్ల మోదీ రాందేవ్, వీరన్న, నరేశ్ గౌడ్, తల్లూరి కౌశిక్, చంద్రశేకర్, బాలయ్య, శివముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నయ్య వెనక మందకృష్ణ హస్తం: డాక్టర్ పిడమర్తి రవి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా హైకోర్టులో చెన్నయ్య వేసిన కేసు వెనక మందకృష్ణ మాదిగ హస్తం ఉన్నదని ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆరోపించారు. ఆదివారం నగరంలోని బషీర్‌బాగ్ దేశోద్ధారకభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మాలమహానాడు అధ్యక్షులు చెన్నయ్య, మందకృష్ణ మాదిగ రహస్య మిత్రులన్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో చాలా సందర్భాల్లో మంద కృష్ణ మాదిగ డబ్బులు ఇచ్చి చెన్నయ్య వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం చేయించేవారని పేర్కొన్నారు. మాదిగలంతా రేవంత్ రెడ్డి వెంట ఉంటే ఓర్వలేని కృష్ణ మాదిగ ఆయనతో ఈ పని చేయించారని ఆరోపించారు. కృష్ణ మాదిగ ఎన్ని కుట్రలు చేసినా వాటిని తిప్పికొడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎస్‌సి వర్గీకరణ అమలు చేసి తీరుతారన్నారు. జూన్ 1 నుంచి మాదిగ ఉద్యమకారులను సన్మానిస్తామని తెలిపారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేష్, బిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేశ్, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక కట్టడాలపై అవగాహన తప్పనిసరి : ఇఆర్.వేదకుమార్



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** మన సంస్కృతి, చారిత్రక కట్టడాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు, హైదరాబాద్ చైర్మన్ ఇఆర్. వేదకుమార్ మణికొండ సూచించారు. చారిత్రక కట్టడాలు, ప్రదేశాలను చూడటమే కాకుండా వాటి వెనుక నైపుణ్యత, సాంకేతికతను తెలుసుకోవాలని కోరారు. ఆదివారం అంతర్జాతీయ మ్యూజియం డే సందర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ డిపార్టుమెంట్, సివిల్ సొసైటీ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని గన్‌ఫౌండ్రీలోని సెంటినరి హెరిటేజ్ మ్యూజియంలో' ఎ మ్యూజియం డే వాక్' నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో టెర్రకోట (మట్టి) కుండలు, రాతి విగ్రహాలు , లోహపు వస్తువులు, ఫర్నిచర్, పింగాణి పాత్రలు, రామప్ప ఆలయం, సంగమేశ్వరం, త్రికుటాలయం, కపిలేశ్వరం, ఈశ్వరస్వామి ఆలయం (పాలమర్రి)ను ప్రదర్శిస్తూ, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వేదకుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే నేషనల్ మ్యూజియం అతి ఉత్తమమైనదన్నారు. ఎంత సాఫ్ట్‌వేర్ రంగంలోకి వెళ్లినా మన చరిత్ర, సంస్కృతిని మరువద్దన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ ద్యావనపల్లి సత్యనారాయణ , రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ అర్కియాలజీ బాబ్జీ రావు, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు కోఆర్డినేటర్ ప్రభాకర్, చరిత్రకారులు సంగనభట్ల నర్సయ్య, శ్యాంసుందర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో జర్నలిస్టు పివి శివకుమార్ మృతి

### సంతాపం తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సీనియర్ ఫొటో జర్నలిస్టు పి.వి. శివ కుమార్ (66) అకాల మరణంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శివకుమార్ 'ది హిందూ' దినపత్రికలో సీనియర్ స్పెషల్ న్యూస్ ఫొటో గ్రాఫర్‌గా పని చేసి పదవీవిరమణ పొందారు. హైదరాబాద్‌కు చెందిన శివకుమార్ ఫొటో జర్నలిస్టుగా తన కెరీర్‌లో ఉత్తమ అవార్డులు అందుకోవటంతో పాటు పత్రికా రంగానికి విశేష సేవలందించారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అంతేగాకుండా శివకుమార్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు సచివాలయంలో సందడి..




### వెయ్యి డ్రోన్‌లతో ఏర్పాటు చేసిన డ్రోన్ షో..

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రపంచ అందగత్తెలంతా హైదరాబాద్ నగరం ఆతిథ్యానికి ఫిదా అవుతున్నారు. రాష్ట్రంలో ప్రముఖ సందర్శనీయ ప్రదేశాలన్నింటిని చుట్టేస్తున్న సుందరీమణులు తాజాగా రాష్ట్ర సచివాలయ సందర్శనకువెళ్లారు.మిస్‌వరల్డ్ కంటెస్టెంట్లకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ స్వాగతం పలికింది. సుందరాంగులు ఆ ప్రాంతమంతా ఆనందంగా కలియతిరిగారు. అక్కడ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నమస్కరించిన సుందరీమణులు ఫొటోలకు పోజులిచ్చారు. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. వీరి రాక సందర్భంగా తెలంగాణ స్పెషల్ వంటకాలతో రాష్ట్ర ప్రభుత్వం తేనీటి విందు ఏర్పాటు చేసింది. వచ్చిన వారంతా తెలంగాణ వంటకాలు రుచి చూశారు. చివర్లో వెయ్యి డ్రోన్లతో ఏర్పాటు చేసిన డ్రోన్ షోని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు ఆసక్తిగా తిలకించారు. ఇందులో డ్రోన్ల ద్వారా తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించారు. ఈ షోలో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500 గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి లాంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ ఆకృతుల్లో డ్రోన్లను ప్రదర్శించారు. మువ్వన్నెల జెండా రంగుల్లో, విద్యుత్ దీపకాంతుల్లో రాష్ట్ర సచివాలయం వెలుగులీనింది. మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, చీఫ్ సెక్రటరీ పాల్గొన్నారు.

#### ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉప యోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు తదితర అంశాలపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్ లను కూడా రాసారు. 107 దేశాల మిస్ వరల్ కాంటెస్టర్లు నేడు బంజారా హిల్స్ లోని తెలంగాణా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి, రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకున్న మిస్ వరల్ కంటెస్టెంట్స్ లకు పోలీస్ అశ్వి క దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిప్పర్ డాగ్ స్క్వాడ్‌లతో పోలీస్ శాఖ స్వాగతం పలికింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలోఈ కాం టెస్టర్లకుపోలీస్ శాఖ అమలుచేతున్న పలు విధానాలు, అవి పనిచేసేవిధానంపై ప్రెసె ంటేషన్‌ద్వారావివరించారు. పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రం లో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వివరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగం లో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీ ని వాడుతున్నామని, లక్షలసంఖ్యలోఏర్పాటుచేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సెఫిటీ టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది , ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. దీనిఅనంతరం, తెలంగాణా పండగలు, సంస్కృతి,సంప్రదాయాలను కళ్ళ ముందించేలా శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళం లను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు. సెల్ఫీలను దిగారు.



రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్‌గదిలో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్‌లు, తక్షణమే స్పందించే వ్యవస్థను కాంటెస్టర్లు పరిశీలించారు. జీవక్న ప్రమాణా లు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతాచర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తా యో తెలంగాణా పోలీస్‌ను ఉదాహరణ చెప్పవచ్చని కాంటెస్టర్లుఅభిప్రాయం వ్యక్తం చేసారు. అనంతరం ట్రాఫిక్ నియంత్రణా చర్యలకు సేవలందిస్తున్న ట్రాన్స్ జెండర్లతో కలసి మిస్ వరల్ కాంటెస్టర్లు ఫోటో దిగారు.

## జిల్లా బాలభవన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, పదోన్నతులు, బదిలీలు

### రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వరలక్ష్మి, విజయలక్ష్మి


**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిల్లా బాలభవనంలో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్, బదిలీలు కల్పించాలని హైకోర్ట్ తీర్పు ఇచ్చినట్లు రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కె. వరలక్ష్మి , ప్రధాన కార్యదర్శి ఎ.విజయ లక్ష్మి తెలిపారు. రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం టిఎన్‌జిఓ భవన్ నాంపల్లిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వరలక్ష్మి , విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో జవహర్ బాల భవన్, జిల్లా భవన్, బాల కేంద్ర సమస్యలపై సంఘం సుదీర్ఘ కాలం పోరాటం చేస్తూ వచ్చిందన్నారు. తమ సమస్యల పరిష్కారం కాని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. టిఎస్‌సి డైరెక్టర్, బాల భవన్ డైరెక్టర్లకు హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. బాలభావన్ హెచ్‌ఓడిలో పన్నెండున్నర కోటాను అమలు చేయడం, జిల్లా బాలభవనుల వారికి పదోన్నతులు, బదిలీలు, డిప్యూటేషన్లు కల్పించాలని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిందన్నారు. దీనిని 4 వారాలలో అమలు చేయాలని కోరారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన పాఠశాలకు సంబంధించిన అందరి స్కూల్ టీచర్స్‌ను వెంటనే వారి వారి స్వస్థల స్కూళ్లలోకి పంపించాలని తీర్పులో స్పష్టం చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరశాఖ,అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ పంతులు, ప్రభాకర్‌రెడ్డి, అవినాష్, అమరేందర్, రాజు, మల్లికార్జున్, బాలభవన్ శివకుమార్, ఉమా బాల, లావణ్య, ప్రసన్న, సాజిదాబేగం, కృష్ణ, అనురాధ, ఉమా సత్యం, శంకర్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సాయి చరణ్ పాల్గొన్నారు.



## బొటానికల్ గార్డెన్‌లో ఆకట్టుకున్న బర్డ్ వాక్

### 26 రకాల పక్షులను గుర్తించిన పక్షి ప్రేమికులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బొటానికల్ గార్డెన్‌లో బర్డ్ వాక్ (పక్షుల వీక్షణ) కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ తెలిపారు. అధిక సంఖ్యలో పక్షుల వీక్షకులు పాల్గొన్నారన్నారు. పక్షుల వీక్షణకు వచ్చిన వారికి ప్రాజెక్ట్స్ మానేజర్, ఎకో టూరిజం కె. సుమన్,నేచురలిస్ట్ అపరంజని బొటానికల్ గార్డెన్ గురించి వివరించారు. అనంతరం వివిధ పక్షులను గుర్తించుటకు టిజిఎఫ్‌డిసి రూపొందించిన బర్డ్స్ పాకెట్ గైడ్ అందజేశారు. బర్డ్ వాక్ చేస్తూ పక్షుల వీక్షణకు వచ్చిన వారు చూసిన పక్షులను పాకెట్ గైడ్ ద్వారా





గుర్తిస్తూ, నిపుణులు పక్షుల వీక్షణ ఎలా చేయాలి, వాటిని ఎలా గుర్తించాలి, ఎలాంటి పక్షులు ఎలాంటి శబ్దలు చేస్తాయి వంటి విషయాలను వచ్చిన వారికి వివరించారు. బర్డ్ వాక్ లో షిక్రా, మొగ నెమలి, ఆడ నెమలి, నల్ల యోట్రింత, చిన్న పసరిక, ముఖి పిట్ట, కొంగ,గిజిగాడు,కోకిల,మైనా,ప్రింగు పక్షి, ఎర్ర తిట్టిటి,జనువాయి, మొదలగు పక్షులను వారు వీక్షించారు. పక్షులు ప్రకృతి వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, వాటి ద్వారా వృద్ధి, విత్తనాల వ్యాప్తి మరియు పర్యావరణ సంతులనం సృష్టించబడుతుంది. పక్షుల సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచడం, పర్యావరణ విద్య నిర్వహించడం కూడా చాలా అవసరమని లేదంటే పక్షులను కూడా మ్యూజియంలో చూడాల్సిన రోజు వస్తుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ తెలిపారు. అలాగే వచ్చే ఆదివారం 25న బర్డ్ వాక్ కార్యక్రమం ఫారెస్ట్ ట్రెక్ పార్క్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఆశక్తి గల వారు 94935 49399 , 93463 64583 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎకో టూరిజం వి. తనూజ, ప్రాజెక్ట్స్ మానేజర్ సుమన్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ప్లాంటేషన్ మానేజర్ లక్ష్మారెడ్డి, హెడ్ నేచురలిస్ట్ అఖిల్, డిఆర్ఓ విజయ పద్మావతి, నేచురలిస్ట్ అపరంజని, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

**ప్రజాపక్షం/షాబాద్ :** దళిత రత్న అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని దళిత రత్న అవార్డు గ్రహీత కడమంచి మల్లేష్ అన్నారు. రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల దండు వ్యవస్థాపకులు చింతల రాజలింగం, ఇటుక రాజన్న చేతుల మీదుగా దళిత రత్న అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత కడమంచి మల్లేష్ మాట్లాడుతూ.. బేడ బుడగ జంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బేడ బుడగ జంగాల హక్కుల దండు వ్యవస్థాకులు చింతల రాజలింగం అన్న ఆధ్వర్యంలో నిరంతరం పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్టంలో చాల మంది దళిత నిరు పేదలు ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ అన్నతో కలిసి పోరాటం చేసినందుకు బేడ బుడగ జంగాలకు తగిన న్యాయం జరిగిందని వివరించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశలు అందరికి అందేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దళిత రత్న అవార్డు పొందిన తూర్పాటి నర్సింలు, కడమంచి మల్లేష్‌కు బేడ బుడగ జంగాలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం సభ్యులు కడమంచి ఎల్లేష్, కళ్లేం భీమలింగం, కడమంచి శివ, పస్తం లక్ష్మయ్య, చంద్రయ్య, శ్రీను, తిరుమలహరి, సిద్దయ్య, బాజ సాయిలు తదితరులు ఉన్నారు.



## మహిళల్లో చైతన్యం పెరిగినప్పడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం

### బిసిసేన జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ మహిళలంతా అన్ని రంగాల్లోనూ ఎదగాలన్నారు..



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మహిళల్లో చైతన్యం పెరిగినప్పుడే ఆర్థికంగా ఆ కుటుంబాలు అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని జాతీయ బిసి సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల, కాస్లాబాద్ గ్రామాల్లో నూతన కమిటిలను ఏర్పాటు చేశారు. పెద్ద ఎల్కిచర్ల గ్రామ కమిటి అధ్యక్షురాలిగా శోభారాణి, ఉపాధ్యక్షరాలుగా వడ్ల విజయలక్ష్మి , ప్రధాన కార్యదర్శి నేరముని మంజుల, కోశాధికారిగా గుడిసె లక్ష్మి , కార్యదర్శిగా బొడ్డ నాగమణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాస్లాబాద్ గ్రామ కమిటి అధ్యక్షురాలిగా పందెణ్‌పల్లి అరుణ, ఉపాధ్యక్షురాలిటా చిటికెల అనిత, ప్రధాన కార్యదర్శిగా సాలేటి సుజాత, కార్యదర్శిగా గండేటి స్రవంతి, కేతముని మంజులతోపాటు కమిటి సభ్యులను ఏకగ్రీవంఆ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తేనే ఆ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎవరో వస్తారని..ఎదో చేస్తారని బావించకుండా బిసిలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమష్టికృషితో ఏదైనా సాధించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షురాలు కాటమ్ భాగ్యలక్ష్మి గౌడ్, కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్, ప్యాట శ్రీకాంత్, సదర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత స్థలం ఉన్న వారికి తొలి ప్రాధాన్యత

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రజాపక్షం/కొత్తూరు:** పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నా రు. ఆదివారం కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్, వైఎం తండా, ఎస్‌బిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. గ్రామాలకు ఎమ్మెల్యే వస్తున్న నేపథ్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులతో ప్రత్యేకంగా స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో భాగంగా మొదటి విడతలో సిద్దాపూర్‌కు 23ఇండ్లు, ఏనుగు మడుగు తండాకు 6ఇండ్లు, ఎస్‌బిపల్లి గ్రామానికి 17ఇళ్ళు మంజూరైనట్లు తెలిపారు. గ్రామీణ నిరుపేదల సొంతింటి కలను నేరవేర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.




ఇళ్ళ విషయంలో సొంత స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు, ఏ గ్రామానికి వెళ్ళినా ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల్లో ఆనందం వ్యక్త మవుతుందని వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ప్రజలకు ఇవ్వకుండా నాన్చుడు దోరణి అవలంబించిందని వివరించారు. అడుగడుగునా ప్రజలను మోసం చేశారే తప్పా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఇందిరమ్మ ఇళ్ళల్లో రాకుండాఉండాలన్నలక్ష్యంతోనేప్రణాళిక బద్ధంగా అర్హులకు మంజూరు చేస్తున్నామని వివరించారు.ఓట్ల కోసమే ప్రజలకు మభ్యపెట్టారా తప్పా ఏ ఒక్క లబ్దిదారుడికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వలేదని గుర్తు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇచ్చేందుకు చర్యలుతీసుకుంటున్నామనితెలిపారు. గ్రామాల్లో ప్రజల ఆర్థిక స్థితిగతులకు దృష్టిలో పెట్టుకొని వారికి అన్నిరకాలుగా సాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వస్తుందని వివరించారు. రానున్న కాలంలో మహిళలకు అన్ని విధాల అదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, అంబటి ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, దయానంద్ గుప్తా, రాందాస్ నాయక్, మహ్మద్ ఇబ్రహీంలు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

ఫోకస్

## భయపెడుతున్న 'ఎక్స్' వ్యాధి




ఎక్స్ డిసీజ్ లేదా ఎక్స్ వ్యాధి అనేది వ్యాప్తి చెందలేదు. అసలు దాని ఆనవాళ్లు ఎక్కడా బయటపడలేదు. కానీ, భవిష్యత్తులో ఒక మహమ్మారి భూమండలాన్ని చుట్టివేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) 2018లో చేసిన హెచ్చరిక ఇప్పటికీ ప్రపంచ దేశాలను భయాందోళనలకు గురి చేస్తునే ఉంది. తెలియని ఓ కొత్త జబ్బును డబ్ల్యుహెచ్ఒ 'ఎక్స్ డిసీజ్'గా అభివర్ణించింది. ఇది ఏదైనా అపరిచిత, ఆకస్మికంగా వ్యాపించే, ప్రాణాంతక వ్యాధిని సూచించేందుకు ఈ పదాన్ని వాడతారు. ఈ రోగం ప్రస్తుతం మనకు తెలియదు, కానీ భవిష్యత్తులో వ్యాప్తి చెందే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది నిజంగా ఉన్న వ్యాధి కాదు కానీ, ఇది భవిష్య భయాన్ని సూచించే శబ్దం. ఇది మానవ జాతికి తీవ్రమైన ప్రభావం చూపే వైరస్, బ్యాక్టీరియా లేదా ఇతర సూక్ష్మ జీవి వల్ల కలగవచ్చు. ఇది తీవ్రంగా, అత్యంత వేగంగా వ్యాపించగలదు. ఇది మానవతకు సవాలుగా నిలిచే వ్యాధిగా పేర్కొంటారు.సాధారణంగా, కొత్త వైరస్లు ఎప్పటికప్పుడు ఉత్పత్తి అవుతూనే ఉన్నాయి. ఉదాహరణకు సార్స్ (2003), మెర్స్ (2012), కొవిడ్19 (2019) వంటి వైరస్‌లు. కొవిడ్19 కూడా ఒక రకంగా 'ఎక్స్ వ్యాధి' జాబితాలో చేరుతుంది. కరోనా వైరస్ అంతకుముందు మనకు తెలియదు. ఇది జంతువుల నుండి మనుషులకు వచ్చే ఒక జూనోటిక్ వ్యాధి. ఆరోగ్య వ్యవస్థలు తక్కువ సమయములో ప్రతిస్పందించలేకపోతే విపత్తులు జరుగుతాయి. 'ఎక్స్ వ్యాధి' వచ్చినట్లయితే ఎలాంటి ప్రమాదాలు ఉంటాయనే విషయాన్ని కూడా డబ్ల్యుహెచ్ఒ పేర్కొంది. గాలిలో, నీటిలో, లేదా స్పర్శ ద్వారా వేగంగా వ్యాపించే సామర్థ్యం ఈ వైరస్‌కు ఉంటుందని తెలిపింది. ఎన్నో రకాల మ్యూటేషన్లతో కూడిన వైరస్ కావడంతో, ఇది సులభంగా మార్పులు చెందుతూ వ్యాక్సిన్‌కి దొరకకుండా తప్పించుకోగలదు. ఫలితంగా చికిత్సలు నిరుపయోగంగా మారే అవకాశముంది. 'ఎక్స్ వ్యాధి' ప్రబలడానికి అనేక మార్గాలు ఉండొచ్చు. ఉదాహరణకు అడవి ప్రాంతాల్లో జంతువుల ద్వారా (Zoonotic Spillover) వ్యాపించవచ్చు. అదే విధంగా ల్యాబ్ నుండి తప్పుగా వచ్చిన వైరస్‌లు (Lab escape) ప్రబలవచ్చు. ఆకస్మిక వైరస్ మ్యూటేషన్‌లు కూడా కావచ్చు. ఊహించని పరిసర కారణాలు ఉండవచ్చు. కొవిడ్ నుంచి మానవాళి తప్పించుకున్నప్పటికీ, దాని వివిధ వేరియంట్లు ఇప్పటికీ ప్రపంచంలో ఏదో ఒక చోట ఆందోళనకు కారణమవుతునే ఉన్నాయి. ఇటీవల కాలంలో కొన్ని రకాల వ్యాధులు వ్యాపించడం, వాటి మూలాలు బయటపడకపోవడం వైద్య నిపుణులను ఆందోళనకు గురి చేస్తున్నది. కొవిడ్ మాదిరిగానే మరోసారి కొత్త వైరస్ ఏదైనా వ్యాపించే ప్రమాదం ఉందనేది డబ్ల్యుహెచ్ఒ అనుమానం. అందుకే, రాబోయే వ్యాధులపై ముందస్తు సంసిద్ధతను ప్రకటించింది. పాన్‌వైరల్ వ్యాక్సిన్ల అభివృద్ధి, ఊహాత్మక వ్యాధులపై మోడలింగ్ అధ్యయనాలు, ప్రపంచ ఆరోగ్య నిఘా వ్యవస్థలను పటిష్టపరచం వంటి చర్యలు తీసుకుంటున్నది. ఐఐటీల్లో, జీనోమిక్ రీసెర్చ్ కేంద్రాల్లో ముందస్తు వ్యాధి అన్వేషణ జరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో ప్రతి దేశం తన ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసుకోవాలి. గణనీయమైన రీసెర్చ్, ఫండింగ్ కోవాలి. వ్యాధి వ్యాప్తి సందర్భంలో ప్రజల్లో అవగాహన కల్పించాలి. శుభ్రత, హైజీన్ నియమాలు పాటించాలి. ప్రపంచ వ్యాప్తంగా సమాచార మార్పిడి, సహకారం కూడా అవసరం. 'డిసీజ్ ఎక్స్' అంటే భయపడాల్సిన మాయేమీకాదుగానీ, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నది. కొవిడ్19 మాదిరిగా మరోసారి మానవాళి తడిసి ముద్దవకుండా ఉండాలంటే, శాస్త్రం, పాలక వ్యవస్థలు, ప్రజలు కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గ్యాస్ట్రిక్ సమస్య..



ఇటీవల కాలంలో ప్రతి పది మందిలో కనీసం ఆరుగురు ఏదో ఒక సమయంలో గ్యాస్ట్రిక్ సమస్యకు గురైన వారేనని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అత్యంత సాధారణమైన... అయితే, అత్యంత సమస్యాత్మకమైన రుగ్మతగా గ్యాస్ట్రిక్ ట్రబుల్‌ను చూడాలి. చాలా మంది సాధారణంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలలో గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఒకటి..

ఇది ప్రధానంగా కడుపులో గ్యాస్ అధికంగా ఏర్పడడం, ఆమ్లపు స్రావాలు ఎక్కువవడం, గోరు మంట, అలసట వంటి లక్షణాలతో కనిపిస్తుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే అది అల్సర్, ఆమ్ల పిత్త సమస్యలు, జీర్ణవ్యవస్థ బలహీనత వంటివి దారితీస్తుంది. గ్యాస్ట్రిక్ సమస్య అనగా కడుపులో గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, ఆమ్లం (ఆసిడిటీ) స్రావం అధికమవడం వల్ల జీర్ణ ప్రక్రియలో గందరగోళం ఏర్పడటం. ఇది ఇబ్బందికరమైన పరిస్థితిని కలిగించవచ్చు. తప్పిన ఆహారపు అలవాట్లు, ఆలస్యంగా భోజనం చేయడం, చాలా వేగంగా తినడం, ఎక్కువగా మసాలా పదార్థాలు వాడడం, పెరుగు వంటివి తినడంఎక్కువగా టీ, కాఫీ, సోడా పానీయాలు తాగడం వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవాలి. చిప్స్, బేకరీ పదార్థాల్లో ఎక్కువ సాల్ట్ ఉంటుంది. వీటిని తినడం వల్ల కడుపులో గ్యాస్ పేరుకుంటుంది. భోజనానికి వెంటనే పడుకోవడంతిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణాన్ని మందగింపజేస్తుంది. మద్యం, పొగతాగడంవీటి వల్ల ఆమ్లం ఉత్పత్తి ఎక్కువై గ్యాస్ట్రిక్ సమస్య పెరుగుతుంది. ఉత్కంఠ, మానసిక ఒత్తిడిజీర్ణవ్యవస్థపై ఒత్తిడి ప్రతికూలంగా పని చేస్తుంది. హెలికోబాక్టర్ పైలోరిఈ బ్యాక్టీరియా ద్వారా గ్యాస్ట్రిక్ అల్సర్ సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ గ్యాస్ట్రిక్ సమస్యలను పెంచే అంశాలు. అంతేగాక, నిరంతరంగా పైన్కిల్లర్లు లేదా యాంటీబయోటిక్స్ వాడటం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. ఛాతీ వద్ద మంట లేదా మంట అనిపించడంఎక్కువగా డకర్ రావడంకడుపు పొంగి ఉండటం (బ్లోటింగ్), అలసట, నిద్రమానిపించడం, ఆకలి లేకపోవడం, శరీరంలో తేలికపాటి బాధ వంటి లక్షణాలు కనిపించినప్పుడు గ్యాస్ట్రిక్ సమస్య వచ్చిపడిందని అర్థం చేసుకోవాలి. ఆహార నియమాలు పాటించడమే ఈ సమస్యకు ప్రధాన పరిష్కారం. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తినే సమయాలు ఖచ్చితంగా పాటించాలి. చిన్న చిన్న మోతాదుల్లో భోజనం చేయాలి. ఎక్కువగా పచ్చి కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. మసాలా పదార్థాలు, చల్లని పానీయాలు తగ్గించాలి. నీటి సేవనానికి ప్రాధాన్యం ఇవ్వాలి. రోజుకు కనీసం 8–10 గ్లాసుల వరకు నీరు తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ధ్యానం, ప్రాణాయామం, యోగా వంటివి ఉపశమనంగా పనిచేస్తాయి. వ్యాయామం, నడక అనివార్యం. భోజనం తర్వాత నెమ్మదిగా నడక ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ 30 నిమిషాల వ్యాయామం చేయాలి. సంతోషకరమైన జీవనశైలిఎక్కువగా నవ్వుతూ ఉండే వాళ్లకు జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది. నిద్ర అవసరాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు. ఔషధాల విషయంలో జాగ్రత్త వహించాలి. వైద్యులు సూచించకుండా మందులు వాడకూడదు. గ్యాస్ సమస్య ఎక్కువ అయితే యాంటాసిడ్స్, డైజెస్టివ్ టాబ్లెట్లు తాత్కాలిక ఉపశమనం కలిగించవచ్చు, కానీ దీర్ఘకాలిక ఉపయోగం కాదు. గృహ చిట్కాలు కొంత వరకు పని చేస్తాయని అంటారు. జీలకర్ర + గోరువెచ్చటి నీరు జీర్ణానికి సహాయపడుతుంది. ఆల్మోండ్ తినడం వల్ల కడుపులో ఆమ్లం తగ్గుతుంది. అల్లం చుక్కలు ఆమ్లతను తగ్గించే శక్తివంతమైన ఆయుర్వేద ఔషధంగా పేర్కొంటారు. పుదీనా, తులసి ఆకులు గ్యాస్, మంట ఉపశమనానికి ఉపయోగపడతాయి. ఏదిఏమైనా గ్యాస్ట్రిక్ సమస్య చిన్నదే అయినా, దానిని నిర్లక్ష్యం చేస్తే అది పెద్ద సమస్యలుగా మారుతుంది. ఇది పూర్తిగా జీవనశైలిని మార్చడం ద్వారా నియంత్రించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ, మానసిక సమతుల్యతతో గ్యాస్ సమస్యను పూర్తిగా నివారించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి. ముందస్తు జాగ్రత్తలే దీర్ఘకాల ఆరోగ్యానికి ఆధారం.



## ఆరోగ్య సంరక్షణలో ఎఐ


తెలంగాణలో ఆరోగ్య సంరక్షణలో ఎఐ వినియోగంతెలంగాణ రాష్ట్రం ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు (ఎఐ)ను ప్రవేశపెడుతోంది. ముఖ్యంగా నోటి, గర్భాశయ, స్తన క్యాన్సర్లను తొందరగా గుర్తించేందుకు ఎఐ ఆధారిత స్క్రీనింగ్‌ను మూడు జిల్లాల్లో ప్రారంభించనుంది. ఈ ప్రాజెక్ట్‌ను ఎంఎన్‌జె క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. ప్రారంభ విజయాల తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్య కళాశాలల్లో ఈ టెక్నాలజీని విస్తరించనున్నారు.

### టెలిమెడిసిన్ సేవల విస్తరణ

తెలంగాణలో టెలిమెడిసిన్ సేవల విస్తరణ జరుగుతున్నది. గత మూడు సంవత్సరాల్లో, 2.23 కోట్ల మంది ఈ సేవల ద్వారా వైద్య సలహాలు పొందారు. ప్రధానంగా గైనకాలజీ, పిల్లల వైద్య శాఖ, ఆహార నిపుణుల సేవలు ఎక్కువగా వినియోగంలోకి వచ్చాయి.

## రోగులకు వరం లిక్విడ్ బయోప్సీ

లిక్విడ్ బయోప్సీ అనేది శస్త్ర చికిత్స లేకుండా శరీర ద్రవాల ద్వారా వ్యాధులను గుర్తించే ఒక ఆధునిక వైద్య పరీక్షా పద్ధతి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల గుర్తింపులో ఇది విప్లవాత్మక మార్గంగా అభివృద్ధి చెందుతోంది. సాంప్రదాయ బయోప్సీలో ట్యూమర్ నుండి మాంసాన్ని తీసి పరీక్షించాలి. కానీ లిక్విడ్ బయోప్సీలో రక్తంలో తేలియాడే క్యాన్సర్ కణాల లేదా క్యాన్సర్‌ను గుర్తించి, ట్యూమర్ గూర్చిన సమాచారం పొందవచ్చు. ఇది శరీరానికి తక్కువ హానికరంగా ఉంటుంది . లిక్విడ్ బయోప్సీ ద్వారా క్యాన్సర్ ఉన్నదా లేదా అని తెలుసుకోవడమే కాక, ఏ రకమైన క్యాన్సర్, దాని మ్యూషన్లు ఏమిటి, చికిత్స ఎలా స్పందిస్తోంది, మళ్లీ వస్తుందా అనే విషయాలు కూడా ముందే అంచనా వేయగలుగుతారు. ఇది ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము, ప్రొస్టేట్, గర్భాశయ క్యాన్సర్లలో అధికంగా ఉపయోగపడుతుంది. శస్త్రచికిత్స లేకుండా సురక్షితంగా పరీక్ష జరగడం, ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తించే సామర్థ్యం,




చికిత్సకు మధ్యలో, చికిత్స తర్వాతా మళ్లీ పరీక్షలు చేయడం, వ్యక్తిగత జీనోమిక్ సమాచారం ఆధారంగా "పర్సనలైజ్డ్ మెడిసిన్" అందించడం వంటివి ఈ విధాన ప్రత్యేకతలు. అయితే, దీనికి కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. చాలా చిన్న ట్యూమర్ ఉన్నపుడు లేదా తక్కువ సిటి డిఎన్‌ఎ ఉన్నపుడు లిక్విడ్ బయోప్సీ ద్వారా కనుగొనడం కష్టంగా ఉంటుంది. ఇంకా అన్ని రకాల క్యాన్సర్లకు ఇది పూర్తిగా నిబంధిత పద్ధతిగా నేటికి అందుబాటులో లేదు. ఇంకా పరిశోధనలు జరుగుతున్నప్పటికీ, లిక్విడ్ బయోప్సీ భవిష్యత్తులో ఆరోగ్య పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తేవగల శక్తిని కలిగిన పద్ధతి. ఇది రోగులకు మెరుగైన, వేగవంతమైన, తక్కువ బాధతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించగలుగుతుంది.

**ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి**

## పేదల గొంతుక.. కమ్యూనిస్టు పార్టీ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్




**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** దేశంలోని పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద ప్రజల పక్షాన, వారి హక్కుల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ తప్ప మరే పార్టీ నిలబడదు అని ఆయన ఉద్ఘాటించారు. మంచిర్యాలలో జూన్ 21, 22 తేదీలలో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది చరిత్రను గుర్తు చేస్తూ, పేద ప్రజలకు, కార్మిక వర్గానికి అండగా నిలబడిన ఘనత తమ పార్టీదేనని అన్నారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, అర్హులైన పేదవారిని గుర్తించి ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, నూతన పెన్షన్లు వెంటనే అందించాలని అధికారులను కోరారు. సింగరేణి ప్రాంతంలోని పట్టాలు లేని కాలనీలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, ఏరియా శాఖ కార్యదర్శి పూజారి రామన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి మహేష్, లింగమూర్తి, లచ్చన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను రక్షిద్దాం




### ఎఐటియుసి జనగామ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూన్ 9కి వాయిదా పడిందని ఏఐటియుసి జనగామ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఎఐటియుసి ముఖ్య నాయకులు సమావేశంలో జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 20న జరగాల్సిన సమ్మె జూన్ 9కి వాయిదా పడిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడానికి ప్రయత్నించడంతో పాటు కార్మిక వ్యతిరేక చట్టాలు చేస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చాడం అన్యాయమన్నారు. ప్రభుత్వ తీరును ఎండగడుతూ కార్మిక చట్టాలను రక్షించుకోవాలనే లక్ష్యంతోనే మే 20న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అది జూన్ 9కి వాయిదా పడినందున కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, ములకల లక్ష్మయ్య, మర్రికుక్కల సాయిలు, గెట్టెటి రాజు, దాయ నాగేష్, ఆకుల అచ్చుత్, గొల్కొండ నాగరాజు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల కమ్యూనిస్టు పోటు ప్రసాద్

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

**పోటు ప్రసాద్ స్మారక స్థూపావిష్కరణ**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడలో పోరాటం సాగించిన పోటు ప్రసాద్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం బోనకల్ రోడ్డులోని ఆదిత్య థియేటర్ సమీపంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దివంగత కార్మిక నేత పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని హేమంతరావు ఆవిష్కరించారు. అంతకు ముందు స్థానిక జెడ్పి సెంటర్ నుంచి స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచి లౌకిక వామపక్ష భావజాలంతో పని చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైన మార్గమని నమ్మి తుదిశ్వాస వరకు అదే పంథాలో పయనించారని హేమంతరావు తెలిపారు. విద్యార్థి నాయకునిగా, కార్మిక నేతగా, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా రథసారథిగా విభిన్న రూపాల్లో ఆయన పనిచేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ తన చివరి కార్యక్రమాన్ని ఖమ్మం కార్పోరేషన్ 40వ డివిజన్‌లో నిర్వహించారని ఇక్కడి ప్రజలు ప్రసాద్‌ను నిరంతరం జ్ఞప్తికి తెచ్చుకునే క్రమంలో స్మారక స్తూపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహించడమే ప్రసాద్‌కు మన మిచ్చే ఘన నివాళి అన్నారు. స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పోటు రాజాసాత్విక్, పగడాల మల్లేష్, స్థానిక నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ భువనగిరి మండల9 వ మహాసభ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఉడుత రాఘవులు, చింతల పెంటయ్య అధ్యక్ష వర్గంతో మహాసభ ఆదివారం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు చొప్పరి సత్తయ్య ఎగురవేశారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలలో వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉన్నాయని తెలిపారు. వాటిని కాంట్రాక్టర్ రైస్ మిల్లర్స్ ధాన్యం వెంటనే తీసుకెళ్లడానికి జాప్యం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే క్వింటాలుకు 78కిలోల ధాన్యం తరుగు తీస్తున్నారని అన్నారు. బొందుగుల గ్రామంలోని ఐకెపి కేంద్రంలో స్వయంగా నేను పరిశీలించిన రోజున ధాన్యం 67 కిలోలు తరుగు చేసినారని రైతులు తెలియజేశారు. రైస్ మిల్లర్ల యజమానులు నిబంధనలు పాటించడం లేదని జిల్లా అధికార యంత్రాంగం పర్యవేక్షణ సంపూర్ణంగా జరపడం లేదని అన్నారు. జిల్లాలో ఉన్న ఐకెపి కేంద్రాలలో ధాన్యం నిలువ లేకుండా రైతుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. డబ్బులు కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణం మండలంలో ప్రభుత్వ భూములు లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులు పట్టాలు త్వరితగతిన అందజేయుటకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏప్రిల్ మాసంలోనే ఇస్తానన్న పట్టాలు ఇప్పటికీ అమలు కాలేదు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పట్టాల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మహాసభలో దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, సోమన సవిత ఐలయ్య, బింగి కృష్ణ, ముదిగొండ ఠాగూర్, ముసునూరి చంద్రశేఖర్, కూరాకుల అబ్బులు, నాగపురి, యాదగిరి, చింతల మల్లేష్, చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య, కోళ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు. మహాసభలో భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐభువనగిరి మండల 9వ మహాసభలో కార్యదర్శిగా దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుత రాఘవులు, కౌన్సిల్ సభ్యులుగా మరిపెల్లి రాములు, బబ్బురి అంజమ్మ,కోటశంకర్, సోమన ఐలయ్య, బండిరాల వెంకటేశం, బింగి కృష్ణ, ముదిగొండ ఠాగూర్ ముసునూరు చంద్రశేఖర్, కూరాకుల అబ్బులు, నాగపురి యాదగిరి, పల్లెపాటి వంశీ, మరిపెల్లి మల్లేష్, వడి శ్రీను, రంగినేని రమేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌కు చెందిన వెంగళ నవీన్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన వార్త తెలుసుకున్న ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన నవీన్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు. వీరికి సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం గడుపుతున్నారని, ఆయన చనిపోయిన తరువాత ఇంట్లో నుండి ఆయన కుటుంబాన్ని బయటకు పంపించాలని, దీంతో నెహ్రూ నగర్‌లోని అంబ భాయ్ గుడి ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. ఎన్నో బంగ్లాలు కట్టిన భవన నిర్మాణ కార్మికునికి ఉండటానికి ఇల్లు లేక చనిపోతే పుట్టెడు దుఃఖంలో దహన క్రియలు చేసి, సమాజం వెలివేయబడ్డ మనుషులుగా ధర్మసత్రంలో ఉంటున్నారని అన్నారు. గత ప్రజాపాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, వీరి పేరు లిస్టులో వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారని, వీరిని కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని, ఇల్లు ఇచ్చి వారికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ధనికులకు, ఇండ్లు ఉన్నవారికే డబుల్ బెడ్ రూంలు ఇచ్చారని ఇలాంటి పేదవారికి అన్యాయం చేశారని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దాతలు ఎవరైనా ఉంటే ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లాఅధ్యక్షులు అజ్జ వేణు, నాయకులు చేరాల రవి పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య పిలుపు




**ప్రజాపక్షం/ఇల్లెందు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని నెం2బస్తీలో ఆదివారం జరిగిన 4వ, 5వ వార్డుల శాఖా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఓడినా..గెలిచినా...ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. సీపీఐ సభ్యులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా, ప్రజాపోరాటాలే ప్రాణంగా గత వందేళ్లుగా సీపీఐ ప్రయాణిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయజోక్యం లేకుండా అర్హులందరికి అందించాలని కోరారు. అనంతరం 4,5వ వార్డులకు శాఖా కార్యదర్శిగా కొత్త రాజయ్య, సహాయ కార్యదర్శులుగా సారయ్య, పోలు వెంకటస్వామితోపాటు 23మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, బైరవనేని సదానందం, మన్నాన్, గట్టయ్య, సరిత, మమత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## జింక పిల్లను రక్షించిన రైతులు



ప్రజాపక్షం/నర్వ : రాయికోడ్ గ్రామానికి చెందిన రైతులు శనివారం సాయంత్రం తమ వ్యవసాయ పొలాల దగ్గర పనులు చేస్తుండగా ఒక జింక పిల్లను కుక్కలు దాడి చేస్తుండగా గమనించిన రైతులు ఆ కుక్కల బెడద నుంచి జింక పిల్లను రక్షించి సదరు జింకను నర్వ పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. నర్వ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి.కురుమయ్య అట్టి జింకను తదుపరి సంరక్షణ నిమిత్తం ఆదివారం ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

## బాధితులకు అండగా ఉంటా

పేదల సొమ్మును కాజేసిన వారిపై కఠిన చర్యలు
: ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రజాపక్షం/వనపర్తి : రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల వారల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యేని కలిసి సమస్యను వివరించారు. 32 మందికి సంబంధించి 1 కోటి 32 లక్ష రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మాడ్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్స్ పేర నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాశ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, బాలచంద్రయ్య, కాశ్ల సాయమ్మ, శివుడు, గోపాల బుద్ధయ్య, కుర్వయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



ప్రజాపక్షం/శ్రీరంగాపురం : శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరంలో అధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు విద్యార్థులకు పలు రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఇంజనీర్‌కు ఘనసన్మానం



ప్రజాపక్షం/బిజినేపల్లి : భార్య, ముగ్గురు పిల్లల బాధ్యత మోస్తూనే ఇరిగేషన్‌శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించిన మల్లేష్‌ను బాల్యమిత్రులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తమతోపాటు 2003–04పదోతరగతి చదువుకున్న స్నేహితుడు మల్లేష్ పేదరికంలో ఉన్న కష్టపడి చదివి ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించడంతో ఆదివారం చదువుకున్న పాఠశాల ఆవరణలోనే ఘనంగా సన్మానించారు. ఇరిగేషన్ శాఖలో ఉద్యోగంతోపాటు ఢిల్లీలోని శివనాడర్ విశ్వవిద్యాలయంలో పరిశోధన ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడని స్నేహితులు తెలిపారు.

## అగ్నిప్రమాదం విచారకరం :శాంతి కుమార్

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : హైదరాబాద్ గుల్జార్ హౌస్ ప్రాంతంలో జరిగిన హృదయవిదారక అగ్ని ప్రమాదంలో 16 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం అత్యంత విషాదకరమని బిజెపి రాష్ట్ర కోశాధికారి బి.శాంతి కుమార్ అన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని, వారి కుటుంబాలకు భగవంతుడు ఆధ్యాత్మిక బలాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా విచారించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు.

## ఘనంగా మేరామాయాడి విగ్రహప్రతిష్ఠ



ప్రజాపక్షం/కల్వకుర్తి : కల్వకుర్తి మున్సిపాలిటి భగత్‌సింగ్‌తండాలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో మేరామాయాడి విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సుంకిరెడ్డికృష్ణారెడ్డి హాజరై అమ్మవారి దర్శనంచేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులతో తండావాసులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారన్నారు. ఈసందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ దేవాలయానికి రూ.2లక్షలు అభివృద్ధిలోభాగంగా పెయింటింగ్ పనులు పూర్తిచేసేందుకు సహకారం అందించిన ఐక్యతఫౌండేషన్‌చైర్మన్ సుంకిరెడ్డిరాఘవేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో దేవాలయచైర్మన్ రాజునాయక్, కమిటిసభ్యులు బోడు నాయక్, భీమ్లానాయక్, బాలునాయక్, హర్యానాయక్, దేవేందర్, రాజేందర్, నరేందర్, పవన్ పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్ రెడ్డికి ఐఎస్ఓ పురస్కారం

ప్రజాపక్షం/వనపర్తి : మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి శనివారం సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి సమక్షంలో అత్యంత గౌరవప్రదమైన ఐఎస్ఓ పురస్కారాన్ని అందుకున్నారు. మహబూబ్‌నగర్ డిసిసిబి బ్యాంకు సి క్లాస్ నుంచి బి క్లాస్‌కు అప్‌గ్రేడ్ అయిన సందర్భంగా ఈ అత్యున్నత పురస్కారం ప్రధానం చేశారని అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ అత్యున్నత పురస్కారానికి కృషి చేసిన సిఈఓ పురుషోత్తంకి , బ్యాంకు అధికారులకు సిబ్బందికి, పాలక మండలికి, పిఏసిఎస్ అధ్యక్షులకు, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

మాచారంలో సిఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరాసౌర గిరి జలవికాస పథకాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రారంభించేందుకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని అందుకు పూర్తిస్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలం మాచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలురానున్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా పూర్తిస్థాయిలో అన్నిరకాల ఏర్పాట్లు చేసినట్లు ఈవిషయంలో అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. ఈమేరకు ఆదివారం కలెక్టర్ బదావత్ సంతోష్, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మాచారంలో జరుగుతున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమలప్రాంతంలో మొదటిసారిగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించనున్నందున అందుకు తగినట్లుగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముఖ్యమంత్రి వచ్చే హెలిప్యాడ్, సభావేదిక మొదలుకొని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు సంబంధించి అన్నిరకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈవిషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నివిధాలుగా సంసిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రారంభించనున్న అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇందిరా సౌర గిరి జలవికాస పథకం ప్రారంభానికి సోమవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రితోపాటు మంత్రులుకూడా వస్తున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది గతవారం రోజులుగా ప్రణాళికబద్దంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు.

## ఇందిరా సౌరగిరి జలవికాస పథకానికి సర్వం సిద్ధం



మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/అచ్చంపేట : రాష్ట్రప్రభుత్వం ప్రారంభించనున్న సౌరగిరి జలవికాస పథకాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని అందుకు సర్వంసిద్ధం చేశామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు ఇందిరా సౌరగిరి జలవికాస పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈపథకం వలన గిరిజన ప్రాంతాల్లో నీటి ఇబ్బంది, విద్యుత్ ఇబ్బంది తీరనున్నట్లు తెలిపారు. రూ.12600కోట్లతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నల్లమల గిరిజన ప్రజల చిరకాల స్వప్నం ముఖ్యమంత్రి సాకారం చేస్తున్నట్లు తెలిపారు. ఎంతోకాలంనుండి పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడటం చాలా ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు దామోదరరాజనర్సింహ్మా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, స్థానిక ఎంపి మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

# వైభవోపేతంగా శిఖర కలశ ప్రతిష్ఠ

హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/ జడ్చర్ల : మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేటలో ఐబి(డాక్) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ గోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా పుణ్యాహవాచనం, గణపతి పూజ, గౌరీ, వాస్తు, నవగ్రహ, కలశ స్థాపన, స్థాపిత దేవతా హోమాలు, శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేక ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కలశ ప్రతిష్ఠకు హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్॥ సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. దేవాలయ మర్యాదలతో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శిఖర కలశ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు, బుక్క మహేష్, చైతన్య చౌహాన్, జ్యోతి రెడ్డి, కుమ్మరి రాజు, సతీష్ , దేవా, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు రామ్మోహన్, పిట్టల మురళీ, రఘుపతి రెడ్డి, కోనేటి నరసింహులు, కృష్ణా రెడ్డి, కరాటే శ్రీను, శ్రీకాంత్, శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, గుండు చంద్రమౌళి, జగదీష్ చారి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుండు చంద్రశేఖర్, గోనెల నరేందర్, మహేశ్వరి, విజయ్ కుమార్, గౌతమి, మిద్దె నాగరాజు, చంద్రకళ, గోనెల నరేష్, రాఘవేణి దంపతులతో పాటేఢ పండ్ల దేవారాజు, గుండు శ్రీశైలం, బుక్క శివ కుమార్, బుక్క రమేష్, చిక్క శేఖర్, జయ శ్రీ వాత్సవ్, భవిత్ రాజ్, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/వనపర్తి : వనపర్తి పట్టణం 12వ వార్డు రాజనగరంకు చెందిన మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి నక్కరాజు అమ్మమ్మ నక్క బుచ్చమ్మ ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులలర్పించారు. ఈ సందర్భంగా ఆయన బుచ్చమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరుపై హర్షం



ప్రజాపక్షం/పెబ్బేరు : వనపర్తి నియోజకవర్గం పరిధిలోని పెబ్బేరు మండలంలో పలు గ్రామాలకు వివిధ రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి అభివృద్ధి నిధులు మంజూరు చేశారు. అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ భవనంకు రూ.20 లక్షలు, యాపర్ల గ్రామానికి అంగన్‌వాడీ భవనం రూ. 12 లక్షలు, శాఖపూర్ (వై) గ్రామానికి అంగన్‌వాడీ భవనం రూ. 12 లక్షలు, కొత్త సుగూరా గ్రామానిఇ అంగన్‌వాడీ భవనం రూ. 12 లక్షలుతోమాలపల్లి గ్రామానికి అంగన్‌వాడీ భవనం రూ. 12 లక్షలు, పెబ్బేరు మండలం మొత్తానికి రూ. 68 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే తూడి మేగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ , జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ , వేణు, లక్ష్మ ణ్ , రామకృష్ణ యాదవ్ , సూగురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/నారాయణపేట్ : నారాయణపేట్ జిల్లా మరికల్ మండల కేంద్రంలోని యేసుక్రీస్తు నిలయం చర్చిన ఆదివారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను చర్చి నిర్వాహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. చర్చిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చర్చి నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. చర్చిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి, సభ్యుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవెనలను అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, క్రైస్తవులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిమ్మన్న, గోపాల్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, శివరాజ్, నర్సింహనాయుడు, ఎ. సంతోష్, అనిల్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా.. సస్పెండ్ చేస్తారా?

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై కెసిఆర్, కెటిఆర్‌లు వెంటనే చర్యలు తీసుకోవాలి

భూ కబ్జాలకు సంబంధించి ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ప్రజాపక్షం/వనపర్తి : భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగులాంబ గద్వాలజిల్లా మానవపాడు మండలం సందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీనామీల పేర్లపై సర్వే నంబర్ 57లోని 2 ఎకరాల 19 గుంటల భూమిని భూ కబ్జా నిజమేనని నిర్ధారణ కావడంతో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సేవ్ వనపర్తి ... చేంజ్ వనపర్తి నినాదంతో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప రజలకు సమాధానం చెప్పాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంకు 2,22,400 కోట్లు ఖర్చు చేసే ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2,700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి , మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహారదీక్షకు సంఘీభావం



ప్రజాపక్షం/ఊర్కొండ : ఊర్కొండ మండలంలోని మాదారంనుండి రాచాలపల్లిగేట్ వరకు ప్రధానరహదారి వెంటనే చేయాలని చేపట్టిన నిరాహార దీక్షకు బిసిక మీషన్ సభ్యులు తల్లోజు ఆచారి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రానికి ప్రధాన రహదారిగా ఊర్కొండ మండలప్రజలకు జిల్లా కేంద్రానికి కూడా ప్రధాన రహదారిగా ఉన్న మాదారం రాచాలపల్లి రోడ్డును అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఈరోడ్డుకు శంకుస్థాపనచేసి నేటికి ఎలాంటి పనులు ప్రారంభించకపోవడంపై ఆచారి మండిపడ్డారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వయంత్రాంగం అప్రమత్తమమై ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, బిజెపి యువనాయకులు దివాకర్‌గౌడ్, ప్రశాంత్, గ్రామస్తులు జంపులు, సత్యనారి, నాగయ్య, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనసన్మానం



ప్రజాపక్షం/కల్వకుర్తి : వాసవి క్లబ్‌ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈసేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవిక్లబ్ పూర్వాధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్‌బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వహరికృష్ణ, శంకర్, దాచేపల్లి మనోహర్, శ్రీనివాస్, బాదం రాఘవేందర్‌లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సత్కరించి మెమోంటోను బహుకరించారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల



ప్రజాపక్షం/మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలోని బీజేపీ మండల అధ్యక్షులు నర్వ మండల కేంద్రంలోని బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సమావేశమై పార్టీ ఆదేశాల ప్రకారం ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం చేసిన వారి పేర్లను వీలైనంత త్వరగా జిల్లా అధ్యక్షుల కి అందజేయాలని సూచించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, దానికి మనమందరం సంసిద్ధులం కావాలని, బీజేపీ కార్యకర్తల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాగనూర్ అండ్ కృష్ణ మండల అధ్యక్షుడు నల్లే సర్పప్ప మక్తల్ రూరల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి నర్వ మండల అధ్యక్షుబు అజిత్ సింహ్మా రెడ్డి అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, అంజి, ఆత్మకూరు మండ ల అధ్యక్షుడు అశోక్, భూపాల్ పాల్గొన్నారు.

## బస్టాప్‌ను పునర్నిర్మించాలని వినతి



ప్రజాపక్షం/ జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ సిగ్నల్ గడ్డ వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా నేషనల్ హైవే అధికారులు తొలగించిన దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం పేరు మీద ఉన్న బస్టాప్‌ను పునర్ నిర్మించి ఎర్ర సత్యం బస్టాస్‌గా నామకరణం చేయాలని జడ్చర్ల పట్టణ ప్రజలు ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయం గురించి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ఎర్ర సత్యం పేరు మీద బస్టాప్ ఇక్కడ ఎన్నో ఏళ్ల నుంచి వుంది ఎర్ర సత్యం జడ్చర్ల ఎంఎల్ఏ ఉన్నాపుడే మరణించారు బస్టాప్ ఏర్పాటు చేస్తామని అందుకు నా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. నేషనల్ హైవే అధికారులతో చర్చించి అదే పేరు తో బస్టాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. రవి శంకర్, తుడి అనిల్ కుమార్ రెడ్డి, పెద్ది బాలకృష్ణ, గంట వంశీధర్ రెడ్డి, బి.ధ్రువ, బతుల నరసింహ, అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## ప్రశాంతంగా రేషన్ డీలర్ల ఎంపిక పరీక్ష



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 రేషన్ దుకాణాలకు డీలర్ల ఎంపిక చేసేందుకు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ ఆకస్మికంగా పరిశీలించారు. 30దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 305 మంది హాజరై 31 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏవో శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్లు సంతోష్‌కిరణ్, సురేష్, డీటీలు రజినీకాంత్, జావెద్, సీనియర్ అసిస్టెంట్ మతిన్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యానారాయణ తదితరులు ఉన్నారు.



## రైతులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదు

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండల కేంద్రంలోని ఐకెపి, పిఏసిఎస్ సెంటర్లలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది జరిగినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరోసారి హెచ్చరించారు. పోచంపల్లి, జూలూరు, దంతూరు పిఏసిఎస్, శివారెడ్డిగూడెంలోని పిఏసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన కొనుగోలు వేగవంతం చేసి త్వరగా నిర్దేశించిన సమయాల్లోనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని పునరుద్ధరించారు. కొంతమంది సిబ్బంది అధికారులను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్న వారందరికీ మరోసారి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలవాలని పండించిన ధాన్యానికి ప్రతిఫలం ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచనలను స్వాగతించాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల తహసీల్దారు నాగేశ్వరరావు, పిఏసిఎస్ సెంటర్ల అధికార సిబ్బంది నిర్వాహకులు రైతులు ఉన్నారు.

## సిపిఐ గరిడేపల్లి మండల కార్యదర్శిగా కడియాల అప్పయ్య ఏకగ్రీవం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** శనివారం గానుగ బండ గ్రామంలో జరిగిన సిపిఐ గరిడేపల్లి మండల మహాసభలో కడియాల అప్పయ్యను మండల కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా పోటు పూర్ణ చందర్‌రావులతో పాటు మరో ఏడుగురిని నూతన కార్యవర్గ సభ్యులుగా 18 మందితో నూతన కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మండల కేంద్రంలో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శి కడియాల అప్పయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకొన్న మండలంలోని పార్టీ శ్రేణులకు, జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, గానుగబండ గ్రామ సిపిఐ కార్యదర్శి పోకల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి షేక్ పీర్‌సాహెబ్, ఎఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంగ సైదులు, మోండె లింగరాజు తదితరులు అభినందనలు తెలిపారు.

## అత్తమామలపై అల్లుడు దాడి

అత్త మృతి మామకు తీవ్ర గాయాలు

కుటుంబ కలహాలే దాడికి కారణంగా పోలీసుల ప్రాథమిక నిర్ధారణ





**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ శివారులో భార్య భర్తపై సొంత అల్లుడు దాడి చేయడంతో ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్న సమయంలో గుజులోతు జున్నుబాయి గుజులోతు చిన్న రాజయ్య భార్య భర్తలపై సొంత అల్లుడే డబ్బుల కోసం దాడి చేయడంతో గుజులోతు జున్నుబాయి(46) అక్కడిక్కడే మృతి చెందగా గుజులోతు చిన్న రాజయ్య తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానిక ఎస్ఐ సైదులు మాట్లాడుతూ గత కొంత కాలంగా వారి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయని ఈ తరుణంలోనే ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. సంఘటన స్థలాన్ని డిసిపి అక్షాన్స్ యాదవ్ పరిశీలించారు. దాడి చేసిన నిందితుడు పరారీలో ఉన్నాడని అతి త్వరలో నిందితుడిని పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఆలేరు ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

## వడ్డెర కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్**: వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలకుంట్ల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం వ్యవస్థాపక సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. వడ్డెర కులస్తులను కేవలం ఓటర్లగానే చూస్తున్నారని తమకు కూడా చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సాహన్ని అందించాలని అన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్టీ కుల జాబితాలో ఉన్న మతను బిసిఎ లో చేర్చాలని చెప్పారు. అన్ని రంగాలలో వెనుకబడిన తమను తిరిగి ఎ స్టీ కుల జాబితాలో చేర్చాలని కోరారు. ఎంతో కష్టజీవులమైన తమకు ప్రభుత్వం కాంట్రాక్ట్ పనుల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూపాని రాజా, ఉపాధ్యక్షులు ఓర్సురాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓర్సు అంజయ్య, వడ్డెర సేవా సమితి జాతీయ అధ్యక్షులు చల్లా పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు బ్రహ్మయ్య, రాష్ట్ర సలహాదారు అలకుంట్ల ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి గోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోగుల పట్ల నిర్లక్ష్య వహించొద్దు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రజలకు వైద్య సేవలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సర్కార్ దవాఖానాకు వచ్చే పేద రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఏరియా ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గం ఇండస్ట్రీయల్ ఏరియా కావడంతో నియోజకవర్గంలోని కార్మికులు, పేదలు, పరిసర ప్రాంత ప్రజలు ఏదో ఒక సమస్యతో ఏరియా ఆసుపత్రికి అధిక సంఖ్యలో వస్తుంటారని, వారికి వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అన్నారు. డ్యూటీ సమయంలో వైద్యులు వైద్యులు ఆసుపత్రిలో లేకపోయినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. నల్లగొండ జిల్లాలోనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి రోగులు అధికంగా వస్తుంటారని, ఆసుపత్రిలో ప్రతినెలా వందల డెలివరీలు, సర్జరీలు జరుగుతున్నాయని అన్నారు. వైద్యులు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

### క్రీడలు కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేస్తాయి

క్రీడల వల్ల కీర్తి ప్రతిష్టలతోపాటు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్‌వీఆర్ యూత్ సభ్యులచే నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్యాంప్ వాలీబాల్ శిక్షణలో ఆయన పాల్గొని క్రీడాకారులకు టీషర్ట్స్ అందించిన అనంతరం చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందచేసి మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులకు ఇలాంటి శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎన్‌వీఆర్ యూత్ సభ్యులను అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లావూరి రవినాయక్, నాయకులు బూడిద సైదులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# మతోన్మాదాన్ని రెచ్చగొట్టి బిజెపి అరాచకాలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్



**ప్రజాపక్షం/ తిరుమలగిరి:** దేశంలో మతోన్మాద బిజెకి అధిక ధరలు పెంచి, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అరాచకాలని సృష్టిస్తోందని, దీనికి ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సిపిఐ తిరుమలగిరి మండల సమితి 8వ మహాసభ తొండ గ్రామంలో తిపిరాల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో గత మండల సభ నుంచి మొదలుకొని ఈ సభ వరకు మరణించిన అమరవీరులకు, భారత్ పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో మరణించిన భారత జవాన్లకు రెండు నిమిషాలు మహాసభ సంతాపం తెలిపింది. ఈ మండల మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నేరవేర్చకపోగా పేదల కోసం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో చాల అవకతవకలు చేస్తూ కమిటీల పేరుతో అనర్హులకు అచ్చం అధికార పార్టీ కార్యకర్తలకే ఇళ్లు మంజూరు చేస్తోందని, నిజమైన అర్హులకు అన్యాయం చేసింది. అందుకే ప్రజలు పోరాటాల ద్వారా ప్రభుత్వం పథకాలు పొందాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న తలపెట్టనున్న కార్మిక సమ్మెకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో చేసిన తీర్మాణాలు, తొండ గ్రామ దేవాలయం భూములు, సీలింగ్ భూములు, ఇనాం భూములు, భూస్వాముల చేతుల ఉన్న భూములు అన్ని ప్రభుత్వ అధికారులు సర్వే చేసి పేద ప్రజలకు పంచాలన్నారు. పొరెల్ల గుట్ట మైనింగ్ లైసన్స్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. తిరుమలగిరి మండలంలో బస్సు డీపోను ఏర్పాటు చేయాలని, అన్ని ఐకెపి సెంటర్లో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతుల మీద మిల్లర్ల దోపిడిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి యల్లంల యాదగిరి, మండల కార్యదర్శి ఎస్‌డి ఫయాజ్‌మియా, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు తిపిరాల శ్రీకాంత్, ఎండి ఎక్బాల్, ఎల్లంల కొమురెల్లి, పి.వెంకన్న, బొండ్ల వెంకన్న, పురుషోత్తం, ముత్యాల యాకస్వామి, ఎండి షాహిదా, అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు బిసిల పాలిటశాపం : ధనుంజయనాయుడు

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బిసిల పాలిటశాపంగా మారాయని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు విమర్శించారు. ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఈడబ్ల్యూఎస్ పరిధి దాటకుండా ఉన్నాయని, ఐనా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణలో గత ప్రభుత్వం వల్ల బిసిలకు తీరని నష్టం వాటిల్లిందని ఈ బిసిల జనాభా 10 శాతం లేకుండా రిజర్వేషన్ అమలు చేస్తున్నారని, ఐదు శాతం జనాభాలేని ఈ బిసిలకు పది శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. 2019 సంవత్సరం ఎన్నికలో దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎవరు అడగకుండానే 103వ రాజ్యంగ సవరణ చేసి ఆర్టికల్ 15 (6), 16(6) లను రాజ్యాంగంలో చేర్చి దేశ వ్యాప్తంగా ఈ డబ్ల్యూఎస్ వారికి పదిశాతం రిజర్వేషన్లు కల్పించారని, అయితే రాష్ట్రాలకు విచక్షణ అధికారం ఇచ్చారని, తెలంగాణ ప్రభుత్వం అత్యూత్సాహంతో జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్య ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణనలో కులగణను చేపడతామని ప్రకటించిందని తక్షణమే కులగణనకు చర్యలకు శ్రీకారం చుట్టి ఈ బడ్ల్యూఎస్ రిజర్వేషన్ లను రద్దు చేసి ఓబిసిలకు తగు న్యాయం చేయాలని అన్నారు.

## కమ్యూనిస్టుపార్టీ బలోపేతానికి కృషి

మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో శనివారం రాత్రి ఆ పార్టీ గ్రామ శాఖ నిర్వహించిన సమావేశానికి ముఖ్యతిథిగా యాదగిరిరావు హాజరయి ప్రసంగించారు. ప్రభుత్వాలు ఏవైనప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడేది కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ళను మంజూరు చేయాలన్నారు. పేదలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి వెంటనే రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. ఘడియగౌరారం సిపిఐ గ్రామ శాఖ నూతన కమిటీ ఎనున్నకున్నారు. కార్యదర్శిగా బాద మల్లేష్, సహాయ కార్యదర్శులుగా జక్కుల లింగం, నారిమళ్ల క్రిష్టఫర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావ్, రామకృష్ణ, మల్లేష్, వెంకటరాములు, పాపయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** నిరుద్యోగ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో నెకస్ట్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బిజినా చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజులపాటు ఆయా రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి 18 నుంచి 20 సంవత్సరాలలోపు విద్యార్థులు అర్హులని చెప్పారు. విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈనెల 20వ తేదీ లోపు ఆసక్తి కల విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు ఆసక్తి గలవారు 9704 55502 75 నెంబర్‌కు తమ వివరాలను పంపాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు గురుకుల పాఠశాలలో సంప్రదించవలసిన కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదం

సుమారు రూ. 5 లక్షల ఆస్తి నష్టం

**ప్రజాపక్షం/ నడమనూరు:** ఎడమనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షార్ట్ సర్క్యూట్తో శనివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించడంతో సుమారు రూ. 5 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు భావిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధ రాత్రి (ఆదివారం తెల్లవారుజాము) ఒంటిగంట ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చల్లారేగడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఔషధాలు, ఫర్నిచర్, ఐ ఎల్ ఆర్ రిఫ్రిజిరేటర్లు, ఫ్రిజ్లు, విలువైన ఫైళ్లు, కంప్యూటర్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. అర్ధరాత్రి సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేందంలో మంటలు చెల్లారేగినట్లు గుర్తించిన ఆరోగ్య కేంద్ర వాచ్‌మెన్ సమాచారం ఉన్నతాధికారులకు అందించడంతో డిప్యూటీ డిఎంహెచ్ ఓ రవికుమార్ హుటా హుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ అరవింద్ తెలిపారు. సంఘటనకు సంబంధించి నిడమనూరు పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.



## జంకుతండా ప్రజలు తాగునీరు కొనాల్సిన దుస్థితి

పేదల సమస్యలు అధికారులకు పట్టవా...

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశానికి స్వాతంత్ర్య వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా పేదల బతుకులు మారడం లేదని వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండంలోని వెంకటాద్రిపాలెం ఇండస్ట్రీయల్ జంకుతండాలో గ్రామశాఖ మహాసభ అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్ల సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. ఇండస్ట్రీయల్ ఏరియా ప్రజలు దినసరి కూలీలుగా పనిచేస్తూ జీవనం వెల్లదీస్తున్నారని, వారికి గత రెండు నెలల నుంచి తాగునీరు లేక రూ.500 నుంచి రూ.1000 వరకు వెచ్చించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. మిషన్ భగీరథ ద్వారా ఒక ట్రెంటు బిందెల నీళ్లు కూడా రావడం లేదన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని పేదలు నీళ్లు కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు సత్వరమే స్పందించి సమస్యలకు పరిష్కారం చూపకపోతే పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ్తామని ఆయన హెచ్చరించారు. సరైన డ్రైనేజీ లేక చిన్నపాటి వర్షాలకే వీధులన్ని బురదమయంగా మారుతున్నాయని అన్నారు. మహాసభలో మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, భిక్షం, స్వామి, కోటమ్మ, లీలమ్మ, వెంకటయ్య, విజయ్, సంధ్య, మస్తాన్, రజియాబేగం పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : వాటర్ ప్లాంట్‌ను మోటకొండూర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. అనంతరం అఖిలపక్ష నాయకులతో రైతు వేదికలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేయలనే లక్ష్యంతో, ప్రభుత్వ స్థలం అధికారులు సర్వే చేసి రిపోర్టు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గూడపాటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

రూ.20 వేల నగదు

9 సెల్‌ఫోన్లు స్వాధీనం..?

**ప్రజాపక్షం/హాలియా:** మండలంలోని చింతగూడెం, పాలెం గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించి 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా చింతగూడెం, పాలెం గ్రామాల శివారులలో ఉన్న తోటల్లో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పేకాట స్థావరాలను ఏర్పాటు చేసుకొని గుట్టుగా నడిపిస్తున్నట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో మెరుపు దాడులు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు చింతగూడెం, పాలెం, ఊట్కూరు గ్రామాలకు చెందిన 9 మంది పేకాట రాయుళ్ల ను అదుపులోకి తీసుకుని హాలియా పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పేకాట రాయుళ్ల నుండి రూ.20 వేల రూపాయల నగదు, సెల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గత కొన్ని నెలలుగా అనుముల, పెద్దవూర మండలాల్లోని పలు గ్రామాల్లో ఉన్న బత్తాయి తోటల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని దూర ప్రాంతాల నుండి పేకాట రాయుళ్లను రప్పించి పెద్ద ఎత్తున జూదం నడుపుతున్నట్లుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. స్థానిక ప్రాంతాల నుండే కాక ఆంధ్ర ప్రాంతంలోని సరిహద్దు గ్రామాల నుండి పేకాట రాయుళ్లు ఇక్కడికి తరలివచ్చి జూదం ఆడుతున్నట్లుగా తెలుస్తుంది. ఇందులో భాగంగానే పెద్దవూర మండలానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడిని శనివారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. గత కొంతకాలంగా జూదం విచ్చలవిడిగా సాగుతుండడంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దైవచింతలతోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/ హాలియా**: దైవచింతలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి లు అన్నారు. మండలంలోని చల్మారెడ్డి గూడెం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కేవలం దైవచింతలతోనే సాధ్యమవుతుందని ఇది ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. గ్రామాలలో దేవాలయాలు ఏర్పాటు చేయడం మూలంగా యువత కూడా ఆధ్యాత్మికత వైపు పయనించి సమాజానికి ఉపయోగపడే యువతగా మారుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, అల్లి పెద్దిరాజు, రావుల చిన్న బిక్షం, రావుల శ్రీను, రావుల రాంబాబు, చేగొండి కృష్ణ, సెంట్రల్ రైల్వే కబడ్డీ కోచ్ కందుల అయ్యప్ప రెడ్డి, సీఐ అరకపల్లి ఆంజనేయులు, నడ్డి లింగయ్య పాల్గొన్నారు.



# క్రీడ

# పంజాబ్‌దే విజయం



## రాజస్థాన్‌పై 10 పరుగుల తేడాతో గెలుపు

ఐపిఎల్ 2025లో కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో గెలుపొందింది. 12 మ్యాచ్‌ల్లో ఎనిమిదో విజయం అందుకున్న పంజాబ్ (17 పాయింట్లు) ప్లే ఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 209/7కు పరిమితమైంది. యశస్వి జైస్వాల్ (50; 25 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), వైభవ్ సూర్యవంశీ (40; 15 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) మరోసారి మెరుపు ఆరంభం ఇచ్చినా రాజస్థాన్‌కు ఓటమి తప్పలేదు. తర్వాత వచ్చిన సంజు శాంసన్ (20; 16 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రియాన్ పరాగ్ (13; 11 బంతుల్లో 1 సిక్స్) దూకుడుగా ఆడలేకపోయారు. ధ్రువ్ జురెల్ (53; 31 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) పోరాడినా మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం అందలేదు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పంజాబ్ స్పిన్నర్ హర్‌ప్రీత్ బ్రార్ కీలక సమయంలో (3/22) వికెట్లు తీసి రాజస్థాన్‌ను దెబ్బకొట్టాడు. యాన్సెన్, ఒమర్జాయ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

### జైస్వాల్, సూర్యవంశీ చెలరేగినా..

యశస్వి జైస్వాల్, సూర్యవంశీ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఫోర్లు, సిక్సర్లతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. అర్ష్‌దీప్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో జైస్వాల్ వరుసగా నాలుగు ఫోర్లు, ఓ సిక్స్ బాదేసి 22 పరుగులు పిండుకున్నాడు. యాన్సెన్ బౌలింగ్‌లో వైభవ్ రెండు సిక్సర్లు, ఓ సిక్స్ రాబట్టాడు. బార్ట్‌లెట్ బౌలింగ్‌లో జైస్వాల్ మూడు బౌండరీలు బాదడంతో మూడు ఓవర్లకే స్కోరు 50 దాటింది. అర్ష్‌దీప్ వేసిన నాలుగో ఓవర్‌లో సూర్యవంశీ ఒక ఫోర్, రెండు సిక్స్‌లు బాదేశాడు. ఈ క్రమంలో వైభవ్ దూకుడుకు హర్‌ప్రీత్ బ్రార్ చెక్ పెట్టాడు. మరోవైపు, జైస్వాల్ దూకుడు కొనసాగించడంతో 8 ఓవర్లకే స్కోరు 100 దాటింది. 24 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్న యశస్వి.. హర్‌ప్రీత్ బౌలింగ్‌లోనే వెనుదిరిగాడు. శాంసన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఈ క్రమంలో జురెల్, పరాగ్ నిలకడగా ఆడటంతో 13 ఓవర్లకు రాజస్థాన్ 143/3 పటిష్ఠస్థితిలో నిలిచింది. కానీ, తర్వాతి ఓవర్‌లోనే పరాగ్‌ను హర్‌ప్రీత్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. హెట్‌మయర్ (11; 12 బంతుల్లో) నెమ్మదిగా ఆడినా జురెల్ దూకుడు కొనసాగించడంతో రాజస్థాన్ విజయం దిశగా సాగింది. చివరి రెండు ఓవర్లలో విజయ సమీకరణం 30 పరుగులు కాగా.. 19వ ఓవర్‌లో అర్ష్‌దీప్ 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. చివరి ఓవర్‌లో యాన్సెన్ 11 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టడంతో పంజాబ్ గెలిచింది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్.. నేహాల్ వధేరా (70; 37 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), శశాంక్ సింగ్ (59; 30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకాలు బాదడంతో భారీ స్కోరు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (21; 10 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శ్రేయస్ అయ్యర్ (30; 25 బంతుల్లో 5 ఫోర్లు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (21; 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ప్రియాంశ్ ఆర్య(9), మిచెల్ ఓవెన్ (0) నిరాశపర్చారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 2, క్వెనా మఫాక, రియాన్ పరాగ్, ఆకాశ్ మధ్వాల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

పొరెల్ (30)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. 6 ఓవర్లకువికెట్ నష్టానికి 45 పరుగులు చేసిన ఢిల్లీ.. రాహుల్ గేర్ మార్చడంతో భారీ స్కోర్ వైపు సాగింది.

గుజరాత్ స్పిన్నర్లు రషీద్ ఖాన్, సాయి కిశోర్‌లను సమర్థంగా ఎదుర్కొన్న రాహుల్ టాప్ గేర్‌లో ఆడాడు. తాను ట్రబుల్ షూటర్ అని చాటుతూ బౌండరీలో విధ్వంస సృష్టించాడు. రషీద్ వేసిన 10 వ ఓవర్లో బౌండరీతో అర్ధ శతకానికి చేరువయ్యాడు రాహుల్. మరోవైపు అభిషేక్ సైతం దూకుడు పెంచగా గుజరాత్ సారథి శుభ్‌మన్ గిల్‌కు రెండో వికెట్‌కు 90 పరుగులు జోడించిన ఈ జోడీని సాయికిశోర్ విడదీశాడు. అయితే.. అక్షర్ పటేల్(25) 4, 6 బాదగా ఢిల్లీ స్కోర్ 150కి చేరింది. ధాటిగా ఆడుతున్న అక్షర్ ప్రసిధ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్) తనదైన స్టయిల్లో రెచ్చిపోయాడు.

# రాహుల్ సూపర్ సెంచరీ

## గుజరాత్ టార్గెట్ 120



ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు గర్జించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్ (112 నాటౌట్) సూపర్ సెంచరీతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రాహుల్ బౌండరీలతో విధ్వంసం సృష్టించాడు. ఐపీఎల్‌లో తనకు తిరుగలేదని చాటుతూ ఐదో సెంచరీ సాధించాడు. అతడికి అభిషేక్ పొరెల్(30) సహకరించగా.. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. దాంతో ఢిల్లీ 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో టాస్ ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే షాక్. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(5) అవేశ్ ఖాన్ బౌలింగ్‌లో బంతిని మిడిల్ చేయలేక వెనుదిరిగాడు. దాంతో, 16 వద్దే ఢిల్లీ తొలి వికెట్ పడింది. పవర్ ప్లేలో గుజరాత్ టైటాన్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా.. ఓపెనర్ కేఎల్ రాహుల్(112 నాటౌట్) ధాటిగా ఆడాడు. 5 ఫోర్లు, 2 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లకు దడ పుట్టించాడు. తన దూకుడైన ఆటతో గుజరాత్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టిన రాహుల్ కుర్రాడు అభిషేక్

# రీల్

# దేవర–2 పరిస్థితేంటి?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన భారీ చిత్రం దేవర కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం భారీ హిట్ అవ్వడంతో పార్ట్ 2 పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు అలాగే స్క్రిప్ట్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఇపుడు వస్తున్న ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా ఆల్రెడీ వార్ 2 ట్రీట్ ఖాయం అయ్యింది. దీనితో ఎన్టీఆర్ నీల్ గ్లింప్స్ లేదని చెప్పేసారు. సో ఇక మిగిలి ఉన్నది దేవర 2 మాత్రమే. మరి దే'వర' నుంచి కూడా ఎలాంటి అప్డేట్ ఉండదు అన్నట్టే ఇపుడు వినిపిస్తుంది. సో ఈ చిత్రం నుంచి కేవలం విషెష్ లాంటివి మాత్రమే వస్తాయి తప్ప అప్డేట్ ఉండకపోవచ్చని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని కూడా మేకర్స్ ఈ ఏడాదిలోనే స్టార్ట్ చేయనున్నట్టుగా ప్లాన్ చేస్తున్నారు.

# 'బేబీ' రీమేక్.. వైదొలిగిన హీరో!

## స్పందించిన దర్శకుడు



రొమాంటిక్ డ్రామా మూవీ 'బేబీ'తో మంచి విజయాన్ని అందుకున్నారు దర్శకుడు సాయి రాజేశ్. ఈ సినిమాని హిందీలో రీమేక్ చేసేందుకు ఆయన ప్లాన్ చేశారు. అధికారిక ప్రకటన లేదు గానీ అందులో హీరోగా బాబిల్ ఖాన్ ఎంపికైనట్టు బాలీవుడ్‌లో వార్తలొచ్చాయి. అయితే.. ఈ సినిమా నుంచి తాను తప్పుకొన్నట్టు బాబిల్ ఖాన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఆ డైరెక్టర్‌తో కలిసి మ్యాజిక్ క్రియేట్ చేయాలని అనుకున్నానని, దురదృష్టవశాత్తూ అది సాధ్యపడడంలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రేక్ తీసుకుంటున్నానని తెలిపిన ఆయన.. సాయి రాజేశ్, టీమ్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. తమ మధ్య అపారమైన ప్రేమ ఉందని, భవిష్యత్తులో కలిసి పని చేస్తామనే నమ్మకం ఉందన్నారు. దీనిపై స్పందించిన సాయి రాజేశ్ ఓ నోట్ విడుదల చేశారు. "నేను కలిసిన ప్రతిభావంతులైన, బాగా కష్టపడే నటుల్లో బాబిల్ ఖాన్ ఒకరు. కొంతకాలం ఆయనతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. నేను నా హీరోని మిస్ అవుతున్నా. అతడి నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. మేం తప్పకుండా మ్యాజిక్ క్రియేట్ చేస్తాం" అని పేర్కొన్నారు.



# జూన్ నుండి థియేటర్లు బంద్



## తెలుగు రాష్ట్రాల్లోని సినీ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం

తెలుగు రాష్ట్రాల్లోని సినీ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని తేల్చి చెప్పారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నిర్మాతలు దిల్‌రాజు, సురేశ్‌బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీలపై చాలా కాలంగా చర్చ కొనసాగుతోంది. అద్దెల రూపంలో సినిమాలను ప్రదర్శించడం సాధ్యంకాదని ఎగ్జిబిటర్లు అంటుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. ఈ మేరకు నిర్మాతలకు లేఖ రాయాలని తీర్మానించారు.

- గతంలో పర్సంటేజ్ విధానాన్ని మూడు భాగాలుగా విభజిస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారు.
- 30 కోట్లు+ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్.
- 10 కోట్ల నుంచి 30 కోట్ల వరకు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్
- 10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కి ఉండేది.
- అలాగే పెద్ద, మీడియం సినిమాలకు 2 శాతం నేగోషియేషన్‌తో.. అంటే 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయం తీసుకున్నారు.

# వసుదేవసుతం ఫస్ట్ గ్లింప్స్

పెదరాయుడు, పెళ్లి చేసుకుందాం, దేవి, సింహాద్రి సినిమాలతో తెలుగులో చైల్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మాస్టర్ మహేంద్రన్. ఈ క్రేజీ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వసుదేవసుతం. వైకుంఠ్ బోను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ మల్టీ లింగ్యువల్ ప్రాజెక్టుగా వస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను మెలోడీ బ్రహ్మ మణిశర్మ షేర్ చేశారు. దైవిక అంశాల చుట్టూ తిరిగే కథాంశంతో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. చివరలో మాస్టర్ మహేంద్రన్ త్రిశూలాన్ని పట్టుకున్న విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఉత్కంఠభరితమైన నిధి సాహసం నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ క్లారిటీ ఇచ్చారు.

# ఉద్యమ జీవి నల్లెల్ల రాజయ్యకు మరణం లేదు

## కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఉద్యమ జీవి నల్లెల్ల రాజయ్య కు మరణం లేదు అని కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ ప్రైమరీ స్కూల్, హన్మకొండలో పి. చందు ప్రధాన సంపాదకులుగా, అనిశెట్టి రజిత, డాక్టర్ కె.బి. చంద్రభాను, బిల్ల మహేందర్, పిట్టసాంబయ్య, రౌతు అజయ్ కుమార్ సంపాదక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో రూపొందించబడిన 'ప్రజల మనిషి నల్లెల్ల రాజయ్య రచనలుమిత్రుల నివాళి వ్యాసాలు' సంపుటి ఆవిష్కరణ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ కవి, రచయిత పి.చందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నల్లెల్ల రాజయ్య మంచి స్నేహశీలి, ప్రేమాస్పదుడు, ఉద్యమకారుడు అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని వరంగల్ ప్రజానీకాన్ని నిత్యం జాగురత పరచడాని అన్నారు. శారీరక వైకల్యాన్ని జయించిన ఉద్యమ జీవి రాజయ్య అకస్మాత్తుగా ఈ లోకం నుండి వెళ్ళిపోవడం చాలా బాధాకరం అని పేర్కొన్నారు. అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధాన ఆచార్యులు డా. బన్న అయిలయ్య మాట్లాడుతూ రాజయ్య ఒకసారి పరిచయమైతే అంత తొందరగా మరిచిపోయే వ్యక్తి కాదని, మాటల్లో సంస్కారం, చేస్తున్న పనిలో చిత్తశుద్ధి, నమ్మిన సిద్ధాంతం పట్ల కమిట్మెంట్ ఉన్న వ్యక్తి అని అన్నారు. అతడు నడిచిన దారులను వెలిగించిన తీరు మరువరాదని, నిరంతరం ప్రశ్నించే తత్వాన్ని, ఎదిరించే స్వాభావాన్ని అలవర్చుకున్న ఒక పౌరుడిగా, విద్యావంతుడిగా అతడి పయనం ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రముఖ కవి విఆర్ విద్యార్థి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మూల ఏ సంఘటన జరిగిన దానికి స్పందించి కవిత్వం రాసే నల్లెల్ల రాజయ్య మరణం తీరని లోటు అన అన్నారు. తెలంగాణ ప్రజాఫ్రంట్ కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను ప్రజా సమస్యలను పట్టించుకోని వరిలో చైతన్యాన్ని పెంచుతూ ప్రజల కొరకు పని చేయటమే రాజయ్యకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు.పుస్తకాన్ని సమీక్షించిన కవి కోడం కుమారస్వామి మాట్లాడుతూ ఎక్కడ హక్కుల గొంతుకలకు నిర్బంధపు సంకెళ్ళు బిగిసినప్పుడల్లా రాజయ్య నిరసన గళమై నినదించాడని, మనిషి కోసం నిరంతరంగా తండ్లాడాడన్నాడు. అతడి కవిత్వాన్ని ఒక్కచోట చేర్చడమే కాకుండా మిత్రులతో వారికున్న జ్ఞాపకాలను వ్యాసాలుగా రాయించి రాజన్నకు పుస్తకంగా నివాళిగా అచ్చువేసి సంపాదక వర్గం గొప్ప కార్యాన్ని తలపెట్టిందని పేర్కొన్నారు. నిర్వాహకుల తరుపున అనిశెట్టి రజిత మాట్లాడుతూ రాజన్న తన కదలికతో ఒక వారసత్వాన్ని అందించి ప్రజా సంస్కృతిని, ప్రజాస్వామికతను ఆచరించిన సామాజిక కార్యకర్త అని, అవినీతి మీద, అసాంఘిక శక్తుల పట్ల తన తడఖా చూపెట్టిన ధీరుడిని కొనియాడారు. వరసం కార్యదర్శి దండ్రె రాజమౌళి ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు డా.ఎస్ తిరుపతయ్య, బి.భిక్షపతి, పిట్ట సాంబయ్య, పి.ఉదయ్ సింగ్, మెట్టు రవీందర్, జీడి సారయ్య, మార్క శంకర్ నారాయణ, కే.శంకర్ రావు, వి.దిలీప్, బండారి సుజాత, బోనగిరి రాములు, కే.మల్లారెడ్డి, ఏ.విద్యాదేవి, డా. ఏ.రాజేంద్ర ప్రసాద్, కుటుంబ సభ్యులు సుగుణ, వెన్నెల, సూర్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

# సాంకేతిక లోపం

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో మూడోదశ ప్రయాణ లక్ష్యం పూర్తికాలేదు. వాహకనౌక నాలుగోదశకు చేరడానికి ముందే మధ్యలో ఆగిపోయింది. ఇస్రో ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. భారత అంతరిక్ష సంస్థ ఎన్నో ఆశలు పెట్టుకున్న, దేశానికి ఎంతో విశ్వసనీయమైన ఈ వాహకనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో సర్వత్రా దిగ్భ్రాంతి వ్యక్తమైంది. ఆదివారం ఉదయం 5.59 గంటలకు నిర్ణీత ప్రకారం పిఎస్‌ఎల్‌వి వాహకనౌక ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుండి సి–61 ఉపగ్రహాన్ని తీసుకుని నింగిలోకి దూసుకువెళ్ళింది. రెండు దశల్లో సి–61 ఉపగ్రహ ప్రయాణం విజయవంతంగా సాగినప్పటికీ మూడోదశ ప్రయాణం సాంకేతిక సమస్యవల్ల స్తంభించిందని, దీనికిగల కారణాలను పరిశీలిస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలు తర్వాత తెలియజేస్తామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ చెప్పారు.

"ఆదివారంనాడు శ్రీహరికోట నుండి 101వ ఉపగ్రహ ప్రయోగాన్ని లక్ష్యంగా చేసుకున్నాం. పిఎస్‌ఎల్‌వి–సి 61 ఇఓఎస్–09 ప్రయోగంలో వాహకనౌక నాలుగు దశల్లో పనిచేయాలి. రెండో దశ వరకూ సాధారణంగానే పనిచేసింది. మూడోదశ మోటారు కూడా చాలా చక్కగా స్టార్ట్ అయ్యింది. కానీ ఈ మూడోదశలో దాని పనితీరులో తేడా కనిపించింది. వేగం తగ్గిపోయింది. దాంతో ఈ ప్రయోగంలో అపశృతి ఎదురైంది, మధ్యలోనే ఆగిపోయింది, మూడోదశలో సాలిడ్ మోటార్ వ్యవస్థ ఉంటుంది, మోటారు ఒత్తిడి అనుకున్నస్థాయిలో లేకుండా క్షీణించింది, మోటారు ఛాంబర్ ఒత్తిడి కూడా తగ్గింది. ఇలా ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి పరిస్థితిని అధ్యయనం చేస్తున్నాం, అసలు దాని మొత్తం పనితీరును సమీక్షిస్తున్నాం, త్వరలోనే మళ్ళీ వచ్చి మీకు పూర్తి వివరాలు తెలియజేస్తాం" అని నారాయణన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

మొదట అనుకున్న సమయానికి బ్రహ్మాండంగా నింగిలోకి దూసుకుపోయింది, రెండో దశలో కూడా బాగానే విడిపోయి ముందుకు దూసుకెళ్ళింది. మూడోదశలో కూడా ఇంజను బాగానే స్టార్టయ్యింది. ఆ తర్వాతే వేగం తగ్గిపోయింది. నిర్ణీత ప్రకారం పిఎస్–1అంటే వాహకనౌక మొదటిదశ నుండి మూడుభాగాలు బాగానే విడిపోయి పైకి దూసుకుపోయాయి. పిఎస్‌ఎల్‌వి బయలుదేరిన 111.84 సెకన్ల వద్ద ఈ ప్రక్రియ జరగాల్సి ఉంది. కానీ 110.2 సెకన్లకే స్వల్పతేడాతో ఈ ప్రక్రియ పూర్తయింది. అదేవిధంగా పిఎస్–2 అంటే రెండో దశలో పైనున్న రెండు భాగాలూ 264.34 సెకన్లలో విడిపోయి ముందుకు దూసుకెళ్ళాలి. కానీ 261.8 సెకన్లలోనే ఈ రెండోదశ సెపరేషన్ పూర్తయింది. ఏదో కొద్ది తేడా ఉందనుకున్నప్పటికీ మూడోదశలో సమస్య బయటపడింది.

### సి 61 భవితవ్యం ఏమిటి?

ఇదిలా ఉండగా, పిఎస్‌ఎల్‌వి–సి 61 భవితవ్యం ఏమిటనే ప్రశ్న ముందుకు వచ్చింది. రాబోయే రెండేళ్ళ వ్యవధిలో దీనిని శకలాలుగా మార్చి సురక్షితంగా సముద్రంలో పడేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు శాస్త్రవేత్తలు అంతర్గతంగా ఇస్రోలో అధ్యయనం చేస్తున్నప్పటికీ, ఇస్రో రిటైర్డ్ అధికారి ఒకరిని ఎదురైన సాంకేతిక సమస్య గురించి సంప్రదించగా, 450 కి.మీ ఎత్తులో ఉన్నప్పుడు ఈ వాహకనౌకలో సమస్య తలెత్తినప్పుడు అది సముద్రంలోకి పడిపోవాల్సి ఉంటుందని చెప్పారు. 2022లో ప్రయోగించిన ఇఓఎస్–04 తరహాలోనే ఇఓఎస్–09 ఉపగ్రహానికి కూడా అవే లక్షణాలున్నాయి. వీటి డిజైన్‌లో ఎలాంటి మార్పు లేదు. అంతరిక్షం నుండి భారత భూభాగాలను పర్యవేక్షించే డేటాను పంపించడానికి, వాటిని ఉపయోగించుకునే యూజర్లకు ఆపరేషనల్ అప్లికేషన్స్‌కు పూర్తి భరోసా ఇవ్వడానికి దీనిని పంపారు. చాలా స్పష్టంగా ఉండే హై రిజల్యూషన్ చిత్రాలను పంపడానికి యాంటెన్నాలా ఉపయోగపడే సింథటిక్ అపెర్చ్యూర్ రాడార్ (ఎస్ఎఆర్) ఈ ఉపగ్రహం లోపల ఉంది. భారత భూభాగాలను పర్యవేక్షించడానికి ఈ ఉపగ్రహం దోహదపడుతుంది. అన్ని వాతావరణ పరిస్థితులలోనూ ఇది పనిచేస్తూ రాత్రీ పగలూ అనే తేడా లేకుండా హై రిజల్యూషన్ చిత్రాలను తీస్తుంది. వ్యవసాయం, అటవీ అవసరాల పర్యవేక్షణ, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ,పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, జాతీయ భద్రత వంటి అనేక ప్రయోజనాలను నెరవేర్చడానికి ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో మనకు ఉపయోగపడే నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు పంపింది. కానీ ఇది మధ్యలోనే త్రిశంకు స్వర్గంలో ఉండిపోయింది. శాస్త్రవేత్తలు చెబుతున్న సమాచారం ప్రకారం, ఈ ఉపగ్రహానికి నిర్దేశిత జీవితకాలం ఉంటుంది. అంతరిక్ష కక్ష్య నుండి కిందికి దించడానికి తగిన ఇంధనం దానిలో రిజర్వు చేసి ఉంది. ఈ ఉపగ్రహ జీవితకాలాన్ని తగ్గించి కక్ష్యనుండి దించి రాబోయే రెండు సంవత్సరాలలో నశించిపోయేట్టు చేయాలి. దీనివల్ల కక్ష్యలో ఈ ఉపగ్రహం ఒక వృథా చెత్తలాగా ఉండిపోకుండా, సమస్యలు రాకుండా చేయగలుగుతాం.

# రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## బెట్టేతండా, జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బెట్టేతండా మూసీనదిపై నిర్మిస్తున్న, జాన్‌పహాడ్ గ్రామంలోని కృష్ణానదిపై నిర్మిస్తున్న జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బెట్టేతండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూ.33.83 కోట్లతో నిర్మిస్తున్నామని దీని కింద బెట్టేతండా, పాడే తండా, రాఘవపురం, సజ్జాపురంలోని బడుగు బలహీన వర్గాల రైతులకు చెందిన 2041 ఎకరాలకు సాగునీరు అందించటం జరుగుతుందని తెలిపారు. గిరిజనులకు చెందిన 1877 మంది, షెడ్యూల్ కులాలకు చెందిన 34మంది, బలహీన వర్గాల చెందిన 168మంది, ఇతరులు 97మంది, మొత్తం 2176 మంది రైతులకు చెందిన 2041 ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటికే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోసం భూసేకరణ పూర్తి అయిందని రైతులకు నష్టపరిహారం చెల్లించటం జరిగిందని చెప్పారు.ఆగస్టు నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.

**పనులు నెమ్మదించడంపై ఆగ్రహం**

జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రతిపాదికన వేగవంతంగా చేయాలన్నారు. పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని ఇప్పటికే మూడు సార్లు సందర్శించిన పనులలో పురోగతి లేదని కాంట్రాక్టర్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను రూ. 273 కోట్లతో నిర్మించటం జరుగుతుందని, దీని ద్వారా జానపాడు, గుండెబోయిన గూడెం, గుండ్లపాడు, అలింగాపురం, బొత్తలపాలెం, కోమటికుంట, మీగడం పాడు తండా, చెరువు తండా, పాలకీడు, సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం గ్రామాలలోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందించటం ఉందన్నారు.. జాన్‌పహాడ్ బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం అదనంగా కావాల్సిన 12 ఎకరాలు భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు త్వరగా నష్ట పరిహారం అందించాలని ఆర్డివోకు సూచించారు. ఎక్కువ మిషన్లు, కూలీలను ఏర్పాటు చేసుకొని నవంబర్ నాటికి పనులు పూర్తి చేసి రైతులకి సాగు నీరు అందించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలను భవిష్యత్ తరాలకి ఫలాలు అందేలా రాష్ట నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి చేసారని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి ప్రధాత ఈ ప్రాంతాలకి ఉండటం చాలా అదృష్టం అని తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్ లను నిర్మించి ఈ ప్రాంత రైతాంగం అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి అయినా తర్వాత రైతులకి సాగు నీరు అందించటమే ధ్యేయంగా అనేక ప్రాజెక్ట్ లను వేగవంతంగా పూర్తి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు, ఇరిగేషన్ సిఇ రమేష్ బాబు, ఎస్‌ఇ శివ ధర్మ తేజ, డిఇ నవికాంత్, ఎఇ సతీష్ కాంట్రాక్టర్ హన్మంత్ రామ్, నాగరాజు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు–పాలేరు లింక్ కెనాల్‌కు రూ.162.54కోట్లు విడుదల

## ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రికి మంత్రి పొంగులేటి ప్రత్యేక కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు పాలేరు లింక్ కెనాల్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్ల నిధులను విడుదల చేయడం పట్ల రెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీవో నెంబర్ 98 ని చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సముద్రంలోకి వృదాగా పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుందని, ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com